RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



16 జనవరి 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:193

## కృష్ణా నదీ జలాల నీటి కేటాయింపుల పై బలమైన వాదనలు వినిపించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కృష్ణా నదీ జలాల విషయంలో రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేలా ట్రైబ్యునల్-II (కేడబ్ల్యూడీటీ-II ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణకు అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు జరిపేలా వాదనలు ఉండాలన్నారు.

రాష్ట్ర నీటి పారుదల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు..



ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాలి. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించింది.

కేడబ్ల్యూడీటీ-IIతదుపరి విధివిధానాల (ఫర్దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్)పై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వదు.

ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బానకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలి.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలి.

పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలి.

సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలి.

ఈ సమీక్షలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు(నీటి పారుదల) ఆదిత్యనాథ్ దాస్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ - మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గంపై చర్చకు అవకాశం

### బిబి దిల్లీ నుంచే సీఎం సింగపూర్, దావోస్ పర్యటన



ఢిల్లీ, జనవరి 15 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సహా కాంగ్రెస్ కీలక నేతలు దిల్లీకి చేరారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో వీరంతా పాల్గొననున్నారు. సీఎం నేడు గురువారం దిల్లీ నుంచే సింగపూర్, దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకర్షించడం సహా స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యంపై పారిశ్రామికవేత్తలతో సమావేశంకానున్నారు. పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ బృందం ఆస్ట్రేలియా వెళ్లి స్పోర్ట్స్ యూనివర్శిటీపై అధ్యయనం చేయనుంది.

మంత్రి వర్గ విస్తరణ : కాంగ్రెస్ కీలక నేతలందరూ దిల్లీకి చేరుకున్నారు. ముఖ్యనేతలు రాజధానికి వెళ్లారు. ఇవాళ ఏఐసీసీ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. సీఎం, పీసీసీ చీఫ్ఫే పు మధ్యాహ్నం వరకు దిల్లీలోనే ఉంటారు. ఏఐసీసీ అగ్రనేతలను కలిసే అవకాశం ఉంది. మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చించే అవకాశం ఉన్నట్లు పార్టీ శ్రేణుల్లో ప్రచారం జరుగుతోంది. పలువురు కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంది.

సింగపూర్, దావోస్ పర్యటన : సీఎం రేవంత్ రెడ్డి నేడు గురువారం మధ్యాహ్నం దిల్లీ నుంచి సింగపూర్ బయలుదేరతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బృందం గురువారం రాత్రికి సింగపూర్ చేరుకోనుంది. ఈనెల 19 వరకు సింగపూర్‌లో పర్యటించనున్న సీఎం బృందం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యానికి పలు సంస్థలతో ఒప్పందాలతో పాటు రాష్ట్రంలో పెట్టుబడులపై పలు కంపెనీలతో చర్చించనుంది. సింగపూర్ నుంచి సీఎం బృందం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు వెళ్తుంది.దావోస్‌లో ఈనెల 20 నుంచి 22 వరకు ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పాల్గొనడంతో పాటు అక్కడికి వచ్చే దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలపై చర్చించి రాష్ట్రంలో పెట్టుబడులు ఆహ్వానించనున్నారు. దావోస్‌లో గత జనవరిలో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సు సందర్భంగా 40 వేల 232 కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడులకు దావోస్ వేదికగా 18 ప్రాజెక్టుల కోసం 14 ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరగ్గా వాటిలో పదిహేడు ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. పది ప్రాజెక్టులు పురోగతి ఉండగా మరో 7 ప్రారంభదశలో ఉన్నాయి. దావోస్ పర్యటనలో ఈసారి భారీగా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రేవంత్ రెడ్డి బృందం బయలుదేరుతోంది.

ఆస్ట్రేలియా పర్యటన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలోని బృందం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 23వరకూ బ్రిస్బేన్‌లో పర్యటించనుంది. రాష్ట్రంలో గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను తయారు చేసి ఒలింపిక్ విజేతలుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇటీవల 'యంగ్ ఇండియా తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్శిటీ' బిల్లుకు అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. వీలైనంత త్వరగా రాష్ట్రంలో డెడికేటెడ్ స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా బ్రిస్బేన్‌లోని క్వీన్స్‌ల్యాండ్ స్పోర్ట్స్ యూనివర్శిటీని మహేశ్‌గౌడ్ బృందం సందర్శించనుంది. 1911లో ప్రారంభమైన ఈ వర్శిటీ ఆస్ట్రేలియాలో ఎందరినో మేటి క్రీడాకారులుగా తీర్చిదిద్దింది. ఇక్కడ చేసిన అధ్యయం ఆధారంగా రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని తెలుస్తోంది.

## ఏఐసీసీ కార్యాలయం ప్రారంభం

## సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల చరిత్ర ఉందని ఆ పార్టీ ఏ స్వార్థం లేకుండా దేశం కోసం పని చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంత ఘన చరిత్ర ఉన్న ఈ పార్టీ దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం పాటు పడిందని ఆయన గుర్తు చేశారు. ఇన్నేళ్లు దేశాన్ని నడిపిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ అగ్రనేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ. నిన్న కాకుండా మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాయని గుర్తు చేశారు. అలాగే ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు కోసం ఇకపై ఈ కార్యాలయం వేదికగా ప్రణాళికలు రచించబోతున్నామని జోస్యం చెప్పారు.రాబోయే రోజుల్లో పేద ప్రజలందరికీ ఇక్కడి నుంచే దశ దిశ నిర్ధారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే మేటి దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు విధి విధానాలు రూపొందిస్తామన్నారు. దేశ ప్రజలకు ఇది పండగ రోజు అని ఆయన అభివర్ణించారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ ఈ రోజు అద్భుతమైన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుందని తెలిపారు. దేశ ప్రజల ప్రయోజనానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒక వేదిక కాబోతుందన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్మెంట్ కోరామన్నారు. అపాయింట్‌మెంట్ వచ్చిన వెంటనే వారిని కలిసి. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తామన్నారు.

## మూడవరోజు మహాకుంభమేళా ప్రయాగ్‌రాజ్‌కు ఒక వరంలా మారింది.



ప్రయాగ్‌రాజ్, జనవరి 15 మహాకుంభమేళా ప్రయాగ్‌రాజ్‌కు ఒక వరంలా మారింది. ఈ ఆధ్యాత్మిక క్రతువు కోసం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ప్రయాగ్‌రాజ్‌లో భారీగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. రోడ్లు, పార్కులు, మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు, ఆధునాతన సీసీటీవీ కెమెరాలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రయాగ్‌రాజను స్మార్ట్ సిటీగా యూపీ ప్రభుత్వం తీర్చిదిద్దింది. ఈసారి దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా వేసిన యూపీ సర్కారు కుంభమేళా నిర్వహణ కోసం ఏకంగా రూ.7వేల కోట్ల బడ్జెట్‌తో ఏర్పాట్లు చేసింది.

ప్రయాగ్?రాజ్? సమస్యలకు శాశ్వత పరిష్కారంఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా కోట్లాది మంది భక్తులను ఆకర్షించడమే కాదు, భారీస్థాయిలో మౌలిక సదుపాయల అభివృద్ధికి నాంది పలికింది. ఒకప్పుడు అరకొర సౌకర్యాలతో తీవ్ర ఇబ్బందులు పడిన ప్రయాగ్‌రాజ్ నివాసితులకు మహాకుంభమేళా నిర్వహణతో శాశ్వత పరిష్కారం దొరికింది. కుంభమేళా నిర్వహణ కోసం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నగరంలో భారీగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. ఇందుకోసం ఏకంగా 549 ప్రాజెక్ట్?లు చేపట్టింది.

రోడ్ల అభివృద్ధి

కుంభమేళా కోసం నగరంలో ప్రధానంగా రోడ్లను అభివృద్ధి చేశారు. ట్రాఫిక్‌ను నివారించడానికి కొత్త ఫ్లైఓవర్‌లను నిర్మించారు. రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించి రోడ్లను విస్తరించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి నగరంలో పెద్దసంఖ్యలో కూడలిలు ఏర్పాటు చేశారు. అంతేకాదు మేరఠ్, ప్రయాగ్‌రాజ్‌ను కలిపే 594 కిలోమీటర్ల పొడవైన గంగా ఎక్స్‌ప్రెస్ వేను ఆరు లైన్ల నుంచి 8 లైన్లకు విస్తరించారు. గతంలో మూడు రైల్వే స్టేషన్ల మాత్రమే ఉండేవి. ఇప్పుడు వాటిని ఎనిమిదికి పెంచారు.మంచి నీటి సౌకర్యాలు

ఈ కుంభమేళాలో నివాసితులకు, సందర్శకులకు పరిశుద్ధమైన నీరు, మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందించడంపై యూపీ సర్కారు ప్రధానంగా దృష్టి పెట్టింది. నగరమంతటా సురక్షితమైన తాగునీరు కోసం ఆధునాతన 'వాటర్ ఏటీఎం'లను ఏర్పాటు చేశారు. ఒక లక్షా యాభై వేలకు పైగా ఆధునిక తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. వీటికి అనుబంధంగా మొబైల్ పారిశుద్ధ్య యూనిట్లను అందుబాటులో ఉంచారు. ప్రస్తుతానికి 80 నుంచి 90 శాతం మురుగునీరు శుద్ధి సౌకర్యాలు ఏర్పాటు పూర్తి అయిందని, వీటి కారణంగా గంగానదిలోకి మురుగునీరు ప్రవహించడం ఆగిపోతుందని అంచనా వేస్తున్నారు.వసతి సౌకర్యాలు

కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం వసతి కల్పించడానికి తాత్కాలిక, శాశ్వత గృహాల నిర్మాణంలో ప్రభుత్వం గణనీయమైన పెట్టుబడులు పెట్టింది. 4 వేల హెక్టార్ల విస్తీర్ణంలో భారీ టెంట్ సిటీని నిర్మించారు. ఇందులో విద్యుత్, నీరు, మార్కెట్లు వంటి ముఖ్యమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఉన్న హోటళ్లు, ఆశ్రమాలు, అతిథి గృహాలను అప్‌గ్రేడ్ చేశారు. స్మార్ట్ సిటీ టెక్నాలజీని కూడా అభివృద్ధి చేశారు. నగరమంతటా ఎల్?ఈడీ లైట్లతో అలకరించారు. దాదాపు 2,700కు పైగా ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశారు. నగరంలో ఉద్యానవనాలు, గ్రీన్ బెల్ట్‌లు అభివృద్ధి చేయడం వల్ల గాలి నాణ్యత మెరుగుదలపై దృష్టి సారించారు.వైద్య సదుపాయాలు

కుంభమేళా కోసం సమగ్ర ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. మహాకుంభమేళా సమయంలో వైద్య అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి 11 తాత్కాలిక ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అధునాతన లైఫ్-సపోర్ట్ వ్యవస్థలతో కూడిన బలమైన అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచారు. ప్రయాగ్‌రాజ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి గణనీయమైన ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను తెచ్చిపెట్టింది. నిర్మాణం, పారిశుద్ధ్యం, రవాణా, అతిథ్య రంగాలలో వేలాది ఉద్యోగాలు లభించాయి.

ప్రజాబలం

16 జనవరి 2025 గురువారం

# వర్శిటీ కాషాయీకరణకు ఎత్తుగడ!

!నూతన సంవత్సరమైన 2025 విద్యా రంగంపైన మరో దాడితో ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ద్వారా కొత్త నిబంధనల ముసాయిదా విడుదల చేసింది ('యూనివర్సిటీలు, కాలేజీలలో టీచర్లు, అకడమిక్ సిబ్బంది నియామకం ప్రమోషన్ ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణకు కనీస అర్హతలు' పేరిట). దేశంలోని ఉన్నత విద్యా సంస్థలపై అదుపు పెంచుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమిది. యూజీసీ చెప్పే ప్రకారం దేశంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 481 రాష్ట్రాల యూనివర్సిటీలు వున్నాయి. ఈ నిబంధనల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల యూనివర్సిటీలకు కూడా నియామకాలు చేసేందుకు, వాటి నిర్వహణ ఎలా వుండాలో చెప్పేందుకు హక్కులను కబళించేస్తున్నది. రాజ్యాంగంలో ఒక ముఖ్యమైన సమాఖ్య సూత్రంపై ఇది ప్రత్యక్షంగా దాడి చేయడమే. దేశంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం ఎలా జరగాలో ఈ ముసాయిదా నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. వి.సి ల పరిశీలన, ఎంపిక కమిటీల ఏర్పాటు నిబంధనలను మార్చడం కోసం ఇవి ఉద్దేశించబడ్డాయి. ప్రస్తుతం ఈ కమిటీలలో ముగ్గురు సభ్యులు-యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా ఛాన్సలర్ ప్రతిపాదించిన సభ్యులు, యూనివర్సిటీ సిండికేట్-సెనేట్/ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతినిధి వుంటున్నారు.కొత్త ముసాయిదా చెబుతున్న మార్పులు కేంద్ర ప్రభుత్వానికి మొగ్గు చూపేవిగానూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పాత్ర లేకుండా చేసేవిగానూ వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ హక్కును లాగేసుకుని ఛాన్సలర్‌కు అంటే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధికి ఇస్తున్నాయి. ఇది నియామకాలను కేంద్రం చేతుల్లో పెట్టడమే గాక బీజేపీ, ఆరెస్సెస్, వీహెచ్‌పీలకు అనుకూలమైన వ్యక్తులను యూనివర్సిటీల వి.సిలుగా రుద్దేందుకు ఉద్దేశించాయి. కేరళలో గవర్నర్ పరిశీలన, ఎంపిక కమిటీ సిఫార్సులను తోసిరాజని ఆరెస్సెస్ అనుకూలమైన వ్యక్తిని వైస్ ఛాన్సలర్‌గా నియమించడం ఇప్పటికే మనం చూశాం. బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ) భారతీయ విద్యావ్యవస్థ కేంద్రీకృతం, వ్యాపారాత్మకం చేయడానికి బాట వేసింది. విద్యా వ్యవస్థలో ప్రాథమిక భాగస్వాములైన అధ్యాపకులు, విద్యార్థులు సరైన రీతిలోనే దాన్ని వ్యతిరేకించారు. ఎన్‌ఈపి విధాన నిర్దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈ కొత్త నిబంధనల ముసాయిదా ముందుకొచ్చింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అది యూనివర్సిటీలు ఉన్నత విద్యా సంస్థలపై ఉమ్మడి ఎజెండా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. రాష్ట్రాల చేతుల్లోని ముఖ్యమైన స్థానాలన్నిటినీ వశపర్చుకోవడంలో భాగంగా సరైన అర్హతలు లేకున్నా హిందూత్వ భావజాలంగల వ్యక్తులను నియమించడం ప్రారంభించింది. తాను అధికారంలో లేని రాష్ట్రాలలో ఇందుకోసం గవర్నర్లను ఉపయోగిస్తున్నది. తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లతో పాటు కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కూడా ఈ విధంగా గవర్నర్లు తమ పరిధిలోని యూనివర్సిటీల నిర్వహణలో నియంత్రణలో జోక్యంచేసుకోవడాన్ని ప్రతిఘటించింది. రాజ్యాంగం విద్యను ఉమ్మడి జాబితాలో పెట్టగా ఈ ముసాయిదా నిబంధనలు రాష్ట్రాల హక్కులను కాలరాసేవిగా వున్నాయి. గవర్నర్లు సాగిస్తున్న ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు చట్టబద్ధ మైన విలువ కల్పించేందుకే ఈ ముసాయిదా నిబంధనలు వచ్చాయి.పాక్షిక ప్రయోజనాల సాధన కోసం గవర్నర్ల స్థానాన్ని పచ్చిగా ఉపయోగించుకోవడం జరుగుతు న్నది. ప్రతిపక్షాలు పాలన చేస్తున్న చోట్ల ఆ ప్రభుత్వాల పాలన సజావుగా సాగకుండా వీరు ప్రతిబంధకాలవుతున్నారు. ఎందుకంటే వారు చాలావరకూ కేంద్రంలోని పాలక పార్టీ ఏజెంట్లే. ఇలాంటి పరిస్థితుల్లో గవర్నర్లకు యూనివర్సిటీ ఛాన్సలర్ల వంటి రాజ్యాంగ పదవులు అప్పగించినపుడు వారు ఆ పాలక పార్టీ ఎజెండాను అమలు చేయడానికే ఉపయోగిస్తారు.

కేంద్ర,రాష్ట్ర సంబంధాల సమీక్ష కోసం నియమించబడిన రెండు కమిషన్లు ఛాన్సలర్లుగా గవర్నర్ల పాత్రపై వ్యాఖ్యానించడం గమనించదగింది. గవర్నర్ ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రులతో సంప్రదింపులు జరపాలని చెప్పడం స్పష్టంగానే ప్రయోజనకరమని 1988లో నివేదిక సమర్పించిన సర్కారియా కమిషన్ పేర్కొంది. ప్రత్యేకించి ఛాన్సలర్లుగా వారి పాత్రను ప్రస్తావిస్తూ 'అలాంటి ముఖ్యమైన విషయాల్లో గవర్నర్ ఆ మంత్రిని సంప్రదించాలని సూచించడం మంచిదని' చెప్పింది. ఈ రెండు సిఫార్సులను కూడా అనుసరించింది లేదు.

ఇలాంటిదే మరొకటైన పూంఛీ కమిషన్ సర్కారియా కమిషన్ నివేదిక తర్వాత ఇరవై ఏళ్లకు తన నివేదికనిచ్చింది. అది తన సిఫార్సు లలో సర్కారియా కన్నా మరో అడుగు ముందుకు వేసి ఇలా పేర్కొంది. "గవర్నర్లను యూనివర్సిటీ ఛాన్సలర్లగా చేసి తద్వారా వారికి అధికారాలు కట్టబెట్టడం గతంలో కొంత ప్రాధాన్యత కలిగివుండింది గానీ మారిన కాలమాన పరిస్థితులను బట్టి అవి ఇప్పుడు వర్తించేవిగా లేవు. యూనివర్సిటీ విద్య నియంత్రణపై మంత్రి వర్గానికి సహజంగానే ఆసక్తి వుంటుంది. కనుక విధులు అధికారాలలో ఘర్షణకు దారితీసే ఈ విధానాన్ని కొనసాగించవలసిన అవసరమేమీ లేదు. ఏ చట్టం కిందనైనా గవర్నర్‌కు యథాలాపంగా విధులు అప్పగించకూడదని కమిషన్ భావిస్తున్నది. తన పాత్ర రాజ్యాంగ నిబంధనలకే పరిమితం కావాలి" అని పేర్కొంది. సహజంగానే ఇలాంటి సిఫార్సులు బీజేపీ ప్రభుత్వానికి మింగుడుపడేవి కావు. బీజేపీ సైద్ధాంతికంగా కూడా సమాఖ్య భావనకు వ్యతిరేకంగా కేంద్రీకరణ కోరుకుంటుంది. అందువల్లనే అది కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కమిషన్లు చేసిన సిఫార్సుల అమలు కోసం గవర్నర్ల అధికారాలు తగ్గించడం పట్ల ఆసక్తి చూపించదు. ఈ ముసాయిదాలో అత్యంత కర్కోటకమైన భాగం ఏమంటే ఈ నిబంధనలు అమలు చేయని రాష్ట్రాలు లేదా మరే ఇతర వ్యవస్థలపై శిక్షా చర్యలు నిర్దేశించడం. అలాంటి సంస్థలను యూజీసీ పథకాల్లో పాలు పంచుకోకుండా బహిష్కరించాని ఈ ముసాయిదా చెబుతున్నది. యూజీసీ చట్టం కింద నిర్వహించే ఉన్నత విద్యా సంస్థల జాబితా నుంచి అలాంటి వాటిని తొలగించాలంటున్నది. క్లుప్తంగా చెప్పాలంటే తన ఆదేశాలకు లోబడి వుండాలని యూనివర్సిటీలను యూజీసీ నిర్దేశిస్తున్న నిర్బంధ చర్యే ఇది. ప్రధానంగా వివిధ యూనివర్సిటీలకు నిధులు పంపిణీ చేసేందుకు మాత్రమే యూజీసీ ఉద్దేశించింది తప్ప వాటిపై పెత్తనం చేసేందుకు కాదు. ఆ ముసాయిదాలో ఇంకా ముఖ్యమైన సిఫార్సులున్నాయి. అవి కూడా ఉన్నత విద్య ఆరోగ్యానికి హాని కలిగించేవే. ఈ నిబంధనల ద్వారా యూజీసీ నాన్ అకడమిక్ వ్యక్తులను కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించడాన్ని చట్టబద్ధం చేసుకోవాలను కుంటున్నది. గతంలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు వి.సి లుగా నియమితులైన సందర్భాలు మనకు తెలుసు. ఇప్పుడీ నిబంధనలు పరిశ్రమలకు సంబంధించిన వారిని కూడా వి.సి లుగా నియమించేందుకు అనుమతినిస్తున్నాయి. ఇది యూనివర్సిటీల అకడమిక్ స్వభావాన్ని దెబ్బతీసి వాటిని పరిశ్రమలకు, ప్రత్యేకించి ప్రయివేటు రంగానికి తోకలుగా మార్చేందుకు జరు పుతున్న దాడి ఇది. అంతేగాక దేశంలో స్థాపించబడిన ప్రయివేటు యూనివర్సిటీలకు అకడమిక్ వ్యక్తులనే వి.సి లుగా నియమించాలనే చింత లేకుండా స్వేచ్ఛ కల్పించే చర్య. ఇది ప్రయివేటు యూనివర్సిటీల విద్యా ప్రమాణాలను నాణ్యతపై మరింత రాజీకి దారితీస్తుంది. వివిధ యూనివర్సిటీలలో అధ్యాపక సిబ్బంది కూడా ఇప్పటికే ఈ నిబంధనలపై వ్యతిరేకత ప్రకటించారు. ఎందుకంటే వాటి వల్ల నియామకాల్లో నాణ్యత దెబ్బతినిపోతుంది. విద్యా సంబంధమైన ప్రమాణాలు సడలిపోవడం, యూనివర్సిటీల నాణ్యత దెబ్బ తినడమేగాక పని భారం పెంపు, తాత్కాలిక నియామకాల ప్రభావం పట్ల కూడా వారు విమర్శ చేశారు. ప్రజల సూచనల కోసం యూజీసీ విడుదల చేసిన ఈ నిబంధనల ముసాయిదా 30 రోజుల పాటు అందుబాటులో వుంటుంది. మన విద్యా వ్యవస్థ పట్ల, దేశ భవిష్యత్తు పట్ల ఆసక్తిగల వారందరూ ఈ నిబంధనలకు తమ వ్యతిరేకతను నమోదు చేయాలి. ఈ నిబంధనల ఉపసంహారం కోసం విద్యార్థులు, అధ్యాపక వర్గాలు అన్ని ప్రజాస్వామిక శక్తులతో కలసి సమైక్యంగా పనిచేయాలి.

# రాచకొండ పోలీసుల అదుపులో గన్స్ గ్యాంగ్




**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**రాచకొండ గన్స్ విక్రయిస్తున్న ముఠాను రాచకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులనుంచి రెండు తుపాకులతో పాటు 10 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. గ్యాంగ్ బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ కు చెందినదిగాగుర్తించారు. హైదరాబాద్ లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలోని కీలక సూత్రధారి కోసం గాలిస్తున్నారు. హైదరాబాద్ లో గన్స్ కోసం ఎవరైనా ఈ ముఠాని సంప్రదించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఎవరికైనా గన్స్ విక్రయించారాఅని ఆరా తీస్తున్నారని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు.

# రైతుల నుండి భూములు తీసుకున్నారు ఉద్యోగాలు ఇవ్వలేదు



కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామం వద్ద రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ని నిర్మించారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల, ఇటిక్యాల, చింతలాయపల్లె, కనకాద్రిపల్లె, కొలిమిగుండ్ల, పెట్టికోట, నాయనపల్లె గ్రామాలలోని రైతుల నుండి భూములు కొనుగోలు చేశారు. రైతులు మాత్రం పరిశ్రమలు వస్తే తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందేమోనని తమ భూములను రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారికి తక్కువ ధరకే అమ్ముకున్నట్లు రైతులు వాపోయారు. రాంకో ఫ్యాక్టరీ యాజమాన్యం వారు తమ పిల్లలకు ఫ్యాక్టరీలో ఉద్యోగాలు ఇస్తారేమోనని ఆశతో వారిని నమ్మి తరతరాలు నుండి ఉన్న భూములను అమ్ముకున్నారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో మాత్రం భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఇప్పటివరకు ఉద్యోగాలు ఇవ్వలేదని బాధిత రైతులు తెలిపారు. గత ప్రభుత్వంలో కూడా స్థానికులకు 75% ఉద్యోగాలు ఇవ్వాలని ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగంగా చెప్పిన ఫ్యాక్టరీ యాజమాన్యం వారు ఆయన మాటలు కూడా లెక్క చేయలేదు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం పెద్దలు కూడా భూములు కోల్పోయిన రైతులకు మరియు స్థానికులకు పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించాలని చెబుతున్న ఫ్యాక్టరీ వారు మాత్రం నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడంలేదని బాధితులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగులు రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారిని కోరుతున్నారు. ఎక్కడో సుదూర ప్రాంతం నుండి కడప జిల్లా చిత్తూరు ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం సమంజసం కాదని స్థానిక నిరుద్యోగులు ఫ్యాక్టరీ యాజమాన్యం వారిని హెచ్చరించారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ లో నాన్ లోకల్ వాళ్లను తొలగించి స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగులు కోరుచున్నారు. రైతుల భూములు పోయినాయి నిరుద్యోగులకు ఉద్యోగాలు మాత్రం ఇవ్వలేదని వారు రాంకో సిమెంట్ పరిశ్రమ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించలేని పక్షంలో నిరుద్యోగులు న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



బద్వేలు మండలం గుండంరాజుపల్లె సమీపంలో రోడ్డు ప్రమాదం..బైక్ నుండి అదుపుతప్పి కింద పడ్డ ఇద్దరు వ్యక్తులు.. సుజిత్ సందీప్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.
బద్వేలు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పల్లెల్లో ప్రభుత్వ వైద్యం పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు

## రాష్ట్రస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఒకే వైద్యం విద్యా, వైద్యం, ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం




**వనపర్తి ప్రజాబలం ప్రతినిధి** వనపర్తి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ప్రభుత్వ పరంగా అందించే వైద్యం మెరుగ్గా, అందించేందుకు తగిన చర్యలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పద్మభూషణ్ డాక్టర్ ప్రసాద్ రావు సారధ్యంలో జన విజ్ఞాన వేదిక సంస్థ సోమవారం వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వైద్య అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రసాద్ రావు ని పూలమాలలు శాలువా జ్ఞాపకలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలో వైద్య సేవలను బలోపేతం కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేశామని జిల్లా కేంద్రానికి 502 బెడ్ల నూతన ఆసుపత్రి మంజూరు అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక చేపట్టే కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి, జన విజ్ఞాన వేదిక సమన్వయకర్త నరేందర్, నారాయణ, జితేందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోండిలా అర్హతలు ఇవే

హైదరాబాద్ రాష్ట్రంలోని లక్షలాది ప్రజలు ఎప్పటి నుంచో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు వారందరికీ ప్రభుత్వ శుభవార్త చెప్పింది. ఈ నెల 26 అంటే, గణతంత్ర దినోత్సవం రోజు నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు జారీ కానున్నాయి.

అయితే, తెలంగాణలో ఇటీవలె కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గ దర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఇక్కడ కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలిద్దాం.

ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు. లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు

దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు.

మీసేవా సర్వీస్ ఫారమ్‌లపై క్లిక్ చేస్తే అక్కడ వివిధ విభాగాల ఫారంలు కనిపిస్తాయి. అప్పుడు పౌర సరఫరాల శాఖ ఎంపికపై క్లిక్ చేయాలి

మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది.

ఆహార భద్రత కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు

దరఖాస్తుదారు పేరు, వయస్సు, లింగం, తండ్రి, పేరు, చిరునామా వివరాలతో సహా మొబైల్ నంబర్, అవసరమైన అన్ని సమాచారాన్ని దరఖాస్తు ఫారమ్‌లో పూరించాలి. అర్హత వివరాలు, జిల్లా, ప్రాంతం, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబం ఆదాయం మొదలైన వివరాలు నమోదు చేయాలి.

మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు.

ఆహార భద్రతా కార్డ్ కోసం దరఖాస్తు ఆప్షన్ కనిపిస్తుంది దానిపై క్లిక్ చేయాలి. దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత ప్రింట్ అవుట్ తీసుకోవాలి

రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసు కోవాలనుకుంటే ముందుగా దరఖాస్తు ఫారమ్ నింపాలని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. దరఖాస్తు ఫారం మీసేవా కేంద్రంలో లేదా మీసేవా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అంటున్నారు.

అన్ని పత్రాలను జతచేసి, దరఖాస్తు ఫారమ్‌ను నిర్ణీత రుసుముతో మీసేవా కేంద్రంలో సమర్పించాలి. అక్నాలెడ్జ్ స్లిప్ తీసుకోవడం మర్చిపోవద్దు. దరఖాస్తు చేయడానికి..నివాస రుజువు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం ఉంటుందని అధికారులు ప్రాథమికంగా చెప్పారు దీంట్లో ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసే అవకాశం కూడా ఉంది.

# కార్మికుల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వ కృషి : ఎమ్మెల్యే

వనపర్తికార్మికుల సంక్షేమం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఏఐటీయూసీ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఏఐటియుసి కార్మిక చట్టాల కోసం ఎన్నో పోరాటాలు చేస్తోందన్నారు. కర్షకులు, కార్మికులు సంపద సృష్టిస్తారని, వారిని ఆదుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేశామని జనవరి 26 నుంచి రైతు భరోసా నిధులు వారి ఖాతాలో జమ చేస్తామన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు(కూలీలు) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ. 12000 ఇచ్చే కార్యక్రమం జనవరి 26 నుంచే ఇవ్వనున్నామన్నారు. కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏఐటీయూసీ నేతలకు స్వీట్లు పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి శ్రీహరి, ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి మోష, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు భరత్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, 2వ ఏఎన్ఎంల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మి, భాస్కర్,సి.ఎన్ శెట్టి, లక్ష్మీనారాయణ, శివ, బాలరాజు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వనపర్తి ఏరియా ఆసుపత్రి జిల్లా అధ్యక్షుడు శ్రీను, నరసింహ, మెడికల్ కాలేజ్ అధ్యక్షుడు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త త్రిపురనేని

'కవిరాజుగా ప్రసిద్ధి చెందిన 'త్రిపుర నేని రామస్వామి (జనవరి 15, 1887 – జనవరి 16, 1943) న్యాయవాది, ప్రముఖ హేతువాద రచయిత, మనసా, వాచా, కర్మణా సంఘ సంస్కర్త. ప్రసిద్ధ కవి రాజుగా పిలువబడే ఆయన హేతువాదం, మానవతా వాదం తెలుగు కవిత్వం, సాహిత్యాల్లో లోకి మొదటి సారిగా ప్రవేశపెట్టిన కవిగా భావిస్తారు. త్రిపురనేని రామస్వామి 1887 జనవరి 15 న కృష్ణా జిల్లా, అంగ లూరు గ్రామంలో ఒక రైతు కుటుం బంలో జన్మించారు. నాటికే భారత దేశంలో ప్రచారంలో ఉన్న సామాజిక – మత సంస్కరణ ఉద్యమాలలో పాల్గొన్నారు. రాజా రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, గోవింద రనడే, దయానంద సరస్వతి మొదలైన వారి ఆదర్శాలను ప్రజల లోనికి తీసుకు రావడానికి ఉద్యమించిన వారిలో రామస్వామి ఒకరు. రామస్వామి రైతు కుటుంబములో పుట్టినా చిన్నప్పటినుడి సాహితీ జిజ్ఞాసతో పెరిగారు. 23వ యేట మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణుడైనా రు. అదే సంవత్సరము ఆయన పల్నాటి యుద్ధము ఆధారముగా "కారెంపూడి కదనం", మహాభారత యుద్ధము ఆధారముగా "కురుక్షేత్ర సంగ్రామం" రెండు నాటికలు రచిం చారు. 1911లో ఇంటర్మీడియట్ చదవడానికి బందరు లోని నోబుల్ కాలేజీలో చేరాక, అక్కడ అవధా నము చేసి తన సాహితీ నైపుణ్యా మును, అద్భుతమైన జ్ఞాపకశక్తిని ప్రదర్శించారు. 1898లో పున్నమ్మను పెళ్ళి చేసు కున్నారు. 1910లో వారికి కలిగిన కుమారుడే ప్రఖ్యాత రచయిత, త్రిపురనేని గోపీచంద్.1914లో న్యాయ శాస్త్రం చదివేందుకు డబ్లిన్ వెళ్ళి, ఆంగ్ల సాహిత్యము, ఆధునిక ఐరోపా సంస్కృతి కూడా చదివారు. డబ్లిన్ లో చదువుతున్న రోజుల్లోనే అనీ బీసెంట్ ప్రారంభించిన హోం రూల్ ఉద్యమంకు మద్దతు ఇవ్వ వలసినదిగా భారతీయులకు విజ్ఞాపన చేస్తూ కృష్ణా పత్రికలో అనేక రచనలు చేశారు. రామ స్వామి స్వాంతంత్ర్యోద్యము రోజు లలో ప్రజలకు స్ఫూర్తినిచ్చి ఉత్తేజ పరచే అనేక దేశభక్తి గీతాలు రచిం చారు. 1917లో భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత కొన్ని సంవత్సరాలు మచిలీ పట్నంలో న్యాయవాద వృత్తి నిర్వహించారు. కానీ ఆయన ముఖ్య వ్యాసంగము సంఘ సంస్కరణే. స్మృతులు, పురాణాలు, వ్యవస్థీకృత మతము వలన వ్యాపించిన కుల వ్యవస్థ మీద, సామాజిక అన్యాయాల మీద ఆయన పూర్తి స్థాయి ఉద్యమము ప్రారంభించారు. 1922లో గుంటూ రు జిల్లా, తెనాలిలో స్థిరపడ్డారు. 1925లో తెనాలి పురపాలక సంఘ చైర్మనుగా ఎన్నికయ్యాడు. తెనాలి మున్సిపాలిటీ చైర్మెన్ గా ఉన్న పుడు, గంగానమ్మ కొలుపులలో నిర్వహించే జంతు బలిని నిషేధిం చారు. ఫలితంగా ఆయనను చైర్మను పదవి నుండి తీర్మానం ద్వారా తొలగించగా, వెంటనే జరిగిన ఎన్నికల్లో మళ్ళీ ఎన్నికై, తిరిగి చైర్మను అయ్యారు. జంతు బలులు మాత్రం సాగలేదు. 1938 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు. సూతాశ్రమం అనిపేరు పెట్టుకున్న ఆయన ఇల్లు రాజకీయ, సాహిత్య చర్చలతో కళకళలాడుతూ ఉండేది. సంస్కృత భాషలో ఉన్న పెళ్ళి మంత్రాలను తెలుగులోకి అనువ దించి, అచ్చులో సరళమైన వివాహ విధి అను పద్ధతిని తయారు చేసా రు. ఆయన స్వయంగా అనేక పెళ్ళిళ్లకు పౌరోహిత్యము వహించి జరిపించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1943 జనవరి 16 న త్రిపురనేని రామ స్వామి మరణించారు. 1987 వ సంత్సరంలో భారతదేశ ప్రభుత్వము వారు ఆయన స్మారక చిహ్నముగా ఆయన పేరు మీద తపాళా బిళ్ళను జారీ చేయడం జరిగింది. ప్రజలను మేలుకొలిపే హేతువాద భావాలను వ్యక్తపరచడానికి సాహితీ రచనలను సాధనంగా త్రిపురనేని ఎంచుకున్నారు. రామ స్వామి తన ఆలోచనలను సాహి త్యం ద్వారా వ్యక్త పరచడమే కాక ఆచరణలో పెట్టడానికి కూడా ప్రయత్నించారు. "వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడొ తెల్పుడీ పూసి పోదుము మెడను వైతుము పూల దండలు భక్తితో"... గేయం త్రిపురనేని రచనే... ఒకరుడు 'వేదమే' భగవ దుక్తమటంచు నుపన్యసించు నింకొకరుడు 'బైబిలే' భగవదుక్త మటంచును వక్కణించు, వేరొంకరుడు మా ' ఖొరాన్ ' భగవదుక్త మటంచును వాదులాడు, నీ తికమక లేల పెట్టెదవు? తెల్లగరాదె నిజంబు నీశ్వరా...మా మతం గొప్పదంటే కాదు మా మతం గొప్పదని వాదులాడే మతోన్మాదులను ఈసడిస్తూ రాశారు. సూత పురాణము, శంబుక వధ, సూతాశ్రమ గీతాలు, ధూర్త మానవ శతకము, ఖూనీ, భగవద్గీత, రాణా ప్రతాప్, కొండవీటి పతనము, కుప్పు స్వామి శతకం, గోపాల రాయ శతకం, పల్నాటి పౌరుషం, వివాహ విధి తదితరాలు త్రిపుర నేని ముఖ్య రచనలు. ఆయన సాహిత్య కృషిని గుర్తించి, ఆంధ్ర మహాసభ ఆయనకు కవి రాజు అనే బిరుదునిచ్చి గౌరవిం చింది. 1940లో గుడివాడ ప్రజా నీకము గజారోహణ సన్మానము చేసారు.

# ఆపత్కాలంలో ఆపద్ధర్మ ప్రధాని నందా

గుల్జారీలాల్ నందా పేరు ఈ తరం వారికి చాలా మంది తెలియక పోవచ్చు. అయన భారత దేశానికి రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధాన మంత్రిగా భాధ్యతలను చేపట్టారు.

పదవిలో ఉన్న ప్రధాని ఆకస్మికంగా మరణిస్తే, లోకసభ సభ్యులు మరో నేతను ఎన్నుకుని ఆ పదవిలో సదరు నేత చేరే వరకు తాత్కాలికంగా ప్రధాని పదవిని రాజ్యాంగం ప్రకారం నిర్వహించే పదాధికారిని ఆపద్ధర్మ ప్రధాన మంత్రి అంటారు. అలా నందా మొదటి సారి 1964 లో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మరణం తరువాత13 రోజులు (27 మే 1964 %-% 9 జూన్ 1964)బీ రెండవసారి 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మరణం తరువాత (11 జనవరి 1966 %-% 24 జనవరి 1966) 13 రోజులు ఈ పదవిని చేపట్టారు. గుర్జారీలాల్ నందా (జూలై 4, 1898 – జనవరి 15, 1998) నిబద్ధత కలిగిన జాతీయ రాజకీయ నాయకుడు, ఆర్థికవేత్త. కార్మిక సమస్యలపై ప్రత్యేకంగా కృషిచేసిన వ్యక్తి. రెండు పర్యాయములు భారతదేశ తాత్కాలిక ప్రధాన మంత్రిగా నెల రోజుల లోపే పదవిలో ఉన్నారు. రెండు సందర్భాలలోనూ లోకసభలో మెజారిటీ సభ్యులు కలిగి ఉన్న భారత జాతీయ కాంగ్రెస్, లోకసభ నాయకుడిని అంటే ప్రధాన మంత్రిగా కొత్త నేత ఎన్నిన్నుకునే వరకు ఈ రెండు సందర్భాలలో దేశ మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ చేత ప్రమాణ స్వీకారం చేయించ బడి, పరిపాలన బాధ్యతలు చేపట్టారు. 1997లో అతనికి భారత రత్న పురస్కారం స్వీకరించారు. గుల్జారీలాల్ నందా 1898 జూలై 4న బ్రిటిష్ ఇండియాలో అవిభాజ్య పంజాబ్ ప్రాంతములోని సియాల్‌కోట్ (ప్రస్తుతము పంజాబ్ (పాకిస్తాన్)లో ఉన్నది) పంజాబీ హిందూ కుటుంబంలో జన్మించారు. లాహెూర్, అమృత్‌సర్, ఆగ్రా, అలహాబాద్ లలో విద్యాభ్యాసం చేసారు. ఆయన1920–1921 వరకు ఈయన అలహాబాద్ విశ్వవిద్యాలయములో కార్మిక సమస్యలపై పరిశోధన చేశారు. 1921 లో బొంబాయిలోని నేషనల్ కాలేజీలో ఆచార్య పదవిని పొందారు. అదే సంవత్సరము బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమములో పాల్గొన్నారు. 1922లో అహమ్మదాబాద్ టెక్స్‌టైల్ కార్మిక సంఘము కార్యదర్శిగా చేరి 1946 వరకు అందులోనే కొనసాగారు.

1932లో సత్యాగ్రహము చేసి జైలు కెళ్లారు. మరలా 1942 నుండి 1944 వరకు జైలులో గడిపారు. రిజిస్టరు కాబడిన "అలహాబాదు విశ్వ విద్యాలయ పూర్వ విద్యార్థుల అసోసియేషన్" విడుదలచేసిన 42 సభ్యుల జాబితాలో "గర్వపడ వలసిన పూర్వ విద్యార్థి" గా గౌరవింప బడ్డారు. 1937లో బ్రిటిష్ ప్రభుత్వంలో బొంబాయి శాసనసభకు ఎన్నికైనారు. తరువాత 1937 నుండి 1939 వరకు బొంబాయి ప్రభుత్వంలో పార్లమెంటు సెక్రటరీగా (కార్మిక, ఎక్సైజ్ శాఖలు) సేవలనందించారు. 1946 నుండి 1950 వరకు బొంబాయి ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు అతను రాష్ట్ర శాసనసభలో కార్మిక వివాదాల బిల్లును ప్రవేశపెట్టడంలో విజయవంతంగా నాయకత్వం వహించారు. కస్తూర్బా మెమోరియల్ ట్రస్టులో ఒక ట్రస్టీగా తన సేవలను అందించారు.

హిందూస్థాన్ మజదూర్ సేవక్ సంఘ్ కు సెక్రటరీగా, బొంబాయి హౌసింగ్ బోర్డుకు చైర్మన్‌గా పని చేశారు. జాతీయ ప్లానింగ్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. "ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్" ను నిర్వహించడంలో ముఖ్యపాత్ర వహించి, తరువాత ఆ సంస్థకు అధ్యక్షునిగా భాధ్యతలు చేపట్టారు. 1947లో నందా జెనీవా, స్విట్జర్లాండ్ దేశాలలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సభలకు ప్రభుత్వ ప్రతినిధిగా హాజరయ్యారు. ఆ సమావేశంలో "ఫ్రీడం ఆఫ్ అసోసియేషన్ కమిటి"లో పనిచేస్తూ, స్వీడన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, బెల్జియం, యు.కె దేశాలను సందర్శించి ఆ దేశాలలో గల కార్మికులు, వారి గృహ పరిస్థితులను అధ్యయనం చేసారు. మార్చి 1950లో భారత ప్లానింగ్ కమీషన్ లో వైస్ చైర్మన్ గా చేరారు. 1951 సెప్టెంబరులో అతను భారత ప్రభుత్వంలో ప్లానింగ్ మంత్రిగా నియమింప బడ్డారు. ఆయనకు వ్యవసాయం, విద్యుత్ శాఖలను కూడా అదనంగా కేటాయించారు.

1952 సార్వత్రిక ఎన్నికలలో బొంబాయి నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి ప్లానింగ్, వ్యవసాయం, విద్యుత్ శాఖలకు మంత్రిగా నియమితుడయ్యారు. 1955లో సింగపూర్‌లో జరిగిన ప్లాన్ కన్సల్టేటివ్ కమిటీకి భారతీయ ప్రతినిధులకు నాయకత్వం వహించారు.
నందా 1957 ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నిక అయి కార్మిక, ఉపాధి, ప్లానింగ్ శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసారు. 1959 లోజెనీవా జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశాలలో పాల్గొన్నారు. తరువాత ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మంగా భాధ్యతలు చేపట్టారు. 1959లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, యుగోస్లేవియా, ఆస్ట్రియా దేశాలకు పర్యటించారు. నందా 1962 ఎన్నికలలో లోక్‌సభకు గుజరాత్ లోని శంబర్ కాంత నియోజకవర్గం నుండి తిరిగి ఎన్నికయ్యారు. సామ్యవాద నిర్మాణం కోసం కాంగ్రెస్ ఫోరం ప్రారంభించారు. 1962–1963 కాలంలో కార్మిక, ఉపాధి శాఖలకు కేంద్రమంత్రిగాను, 1963 – 1966 కాలంలో హెూం మంత్రిగానూ పదవులను చేపట్టారు. 1967,1971 లోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని కైతల్ నియోజవవర్గం నుండి ఎన్నికైనారు. 1970–1971 కాలంలో రైల్వేశాఖకు కేంద్రమంత్రిగా సేవలనందించారు. గుల్జారిలాల్ నందా రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో చైనాతో, పాకిస్తాన్‌తో యుద్ధం జరిగిన కీలకమైన సమయంలో సమయోచితంగా పదవి నిర్వహించారు. నందా 1998 జనవరి 15న తన 99వ యేట మరణించారు.

# కథా రచయితలకు మార్గదర్శకాలు చాసో కథలు

తెలుగు కథకు దిశానిర్దేశం చేసిన కొద్ది మంది ప్రముఖులలో చాసో ఒకరు. తెలుగు సాహిత్యంలో 'కథకులకి కథకుడు' అని పేరు ఆయన పేరెన్నిక గన్నారు. చాసో పూర్తి పేరు చాగంటి సోమయాజులు. ''ఏలూరెళ్ళాలి "వాయులీనం" ''కుంకుడాకు" ''కుక్కుటేశ్వరము" చాసో పేరు చెప్పగానే మొదటగా గుర్తొచ్చే కథలు. ఈ నాలుగు కథలు ప్రధానంగా పేర్కొన్న బడినా, 1943–79 మధ్య కాలంలో చాసో రాసిన కథల నుంచి ఎంపిక చేసిన నలభై కథలతో విశాలాంధ్ర సంకలనం 'చాసో కథలు పేరున వెలువరించింది. మళ్ళీ మళ్ళీ చదువుకునే కథలు ఇవి. కొత్తగా కథలు రాయాలనుకునే వారికి చాసో కథలు మార్గదర్శకాలు. ఒక కథకు మరో కథకు ఏ మాత్రం పోలిక పరంగా సంబంధం లేక పోవడమనే అంశం ఆయనను గొప్ప కథకుడిని చేసింది. చాగంటి సోమయాజులు ( 1915, జనవరి 15 – 1994 జనవరి 1) ప్రముఖ తెలుగు రచయిత. ఆయన మొట్ట మొదటి రచన "చిన్నాజీ" 1942లో భారతి పత్రికలో ప్రచురితమైంది. ఆ తరువాత ఎన్నో కథలు, కవితలు రాశారు. ఆయన రాసిన కథల్లో పీడిత ప్రజల బాధలు, సమస్యలు, సమ కాలీన వ్యవస్థ అయన రచనలో ప్రధానంగా ఉన్నాయి. ఆయన రాసిన చాలా కథలు హిందీ, రష్యన్, కన్నడ, మరాఠి, మలయాళం, ఉర్దూ భాషలలోకి అనువదించ బడ్డాయి. 1968లో చాసో కథలుగా పుస్తక రూపంలో చాసో కథా సంకలనం వెలువడింది.1915 జనవరి 15 న శ్రీకాకుళంలో జన్మించిన చాగంటి సోమయాజులు తల్లితండ్రులు కానుకొలను లక్ష్మీనారాయణ శర్మ, తులసమ్మ. తర్వాత పెదతల్లి తులసమ్మకు దత్త పుత్రునిగా విజయ నగరం వెళ్ళారు. చాసో అయిదో ఫారం వరకు శ్రీకాకుళంలో చదివారు. విజయ నగరం ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేసి మహారాజా కళాశాల విజయ నగరంలోపై చదువులు చదివారు.కళాశాల విద్యార్థిగానే ఆయన కవితా రచనకు శ్రీకారం చుట్టారు. తోరుదత్, సరోజినీ నాయుడుల కవిత్వం, లియో టాల్‌స్టాయ్, మాక్సిం గోర్కీల కళాత్మక వ్యక్తీకరణ, ప్రగతిశీల మార్క్సిస్టు దృక్పథం చాసోను ప్రభావితం చేశాయి. సృజనాత్మక ప్రక్రియలైన కథ, కవిత్వం, రెండింటినీ దాదాపు ఒకే సమయంలో వ్రాస్తూ వచ్చినా, తర్వాతి కాలంలో ఆయన కథా రచనకే ప్రాధాన్య మిచ్చారు. అచ్చయిన చాసో తొలి కవిత 'ధర్మక్షేత్రము' (భారతి : 1941 జూన్), కాగా తొలి కథ చిన్నాజీ (భారతి: 1942). చాసో కథల రెండో కూర్పు విశాలాంధ్ర ప్రచురణాలయం 1983లో ముద్రించింది. ఇందులో మొత్తం 40 కథలున్నాయి. అభ్యుదయ రచయితల సంఘం స్థాపించిన వారిలో చాసో ఒకరు. ఆయన నిత్యజీవితంలో చాలా ఆదర్శాల కోసం పనిచేసారు. అభ్యుదయ సాహిత్యోద్యమ వేదిక, అభ్యుదయ రచయితల సంఘం మొదటి మహాసభలు తెనాలిలో 1943లో జరిపారు. కన్నుమూసే వరకూ ఆయన 'అరసం'లోనే ఉంటూ కార్యకర్తగా నాయకునిగా తెలుగునాట అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి విశేష సేవలందించారు. చాసో 1994 జనవరి 1న మరణించారు. మరణానంతరం తన భౌతిక కాయాన్ని మెడికల్ కాలేజీకి పరిశోధనల నిమిత్తం ఇమ్మని కోరటం ఆయన అభ్యుదయ జీవన దృక్పథానికి నిదర్శనం. చాసో కథల్లో ఉన్న మనుషులకి అంటే ప్రధాన పాత్రలకి ఆవేశాలుండవుబీ కామం, ప్రేమ, ఈర్ష్య, క్రోధం, ఇలాంటి ఉద్రేకాలుండవు. వాళ్ళు ఏ కోరికకీ లొంగిపోరు ఒక్క బతకాలనే కోరిక తప్ప. మనిషి సుఖంగా బతకాలంటే ఏం చెయ్యాలో చాసో పాత్రలు అన్యాపదేశంగా వివరిస్తాయి. సుఖం దానంతట అది రాదు. సుఖం నువ్వు చేసుకునేది. అది అదృష్టం వల్లో, మరో సదుపాయం వల్లో వచ్చే వొస్తువు కాదు. ఆలోచనల వల్ల, లౌక్యం వల్ల, చాకచక్యం వల్ల మాత్రమే సౌఖ్యం సాధ్యం. నీతి, స్నేహం, న్యాయం, ధర్మం ఇవి నిజాలు కావు. కాని ఇవి ఉన్నాయని తెలివితక్కువ వాళ్ళు నమ్ముతారు. అవి నిజంగా ఉన్నాయని నువ్వు నమ్మేవో నువ్వూ లోకంలో నానా కష్టాలూ పడే వాళ్ళలో చేరిపోతావు. ఇలా చాసో కథలలో పాత్రల ద్వారా చెపుతారు. తెలుగు కథా విమర్శకులలో చాసోని మెచ్చుకున్న వాళ్ళు చాలామంది ఉన్నారు. వేళ్ళ మీద లెక్కపెట్ట దగిన పదిమంది తెలుగు కథానికా రచయితలలో చాసో పేరుంటుందని రోణంకి అప్పలస్వామి కితాబిచ్చారు. తెలుగు మరిచి పోయినప్పుడే చాగంటి సోమయాజులుని మరిచి పోవడమని ఆరుద్ర పేర్కొన్నారు.

# డిప్యూటీ సీఎంగా లోకేష్....

తిరుపతి, జనవరి 15,సంక్రాంతి సంబరాల్లో ఏపీ ప్రజలు ఉండగా, కూటమిలో కొత్త నినాదం వినిపిస్తోంది. ప్రస్తుతం ఏపీ కేబినెట్ లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న నినాదం ఊపందుకుంది. ఈ డిమాండ్ చేసింది కూడా ఎవరో కాదు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో గల మహాసేన రాజేష్. ఇది తానొక్కడి నిర్ణయం కాదని, టీడీపీ క్యాడర్ అంతా కోరుకుంటున్నట్లు మహాసేన రాజేష్ చెప్పడం విశేషం.తెలుగుదేశం పార్టీలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో కొనసాగుతున్నారు మహాసేన రాజేష్. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరిన మహాసేన రాజేష్, పలుమార్లు వివాదాస్పద కామెంట్లు చేసి సైతం వార్తల్లో నిలిచారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నేరుగా మాజీ సీఎం జగన్ కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసి సంచలనం సృష్టించారు. అటువంటి మహాసేన రాజేష్ తెలుగుదేశం పార్టీలో ప్రస్తుతం కీలక పదవిలో ఉన్నారని చెప్పవచ్చు. తాజాగా మహాసేన రాజేష్ చేసిన కామెంట్స్ ఏపీలో హాట్ టాపిక్ గా నిలిచాయి. అది కూడా తాను చెప్పిన విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పునరాలోచించాలని కూడా కోరారుమహాసేన రాజేష్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్ర నిర్వహించిన మంత్రి నారా లోకేష్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఉన్నత చదువులు చదివిన రాజకీయ నాయకుడిగా పేరుగాంచిన నారా లోకేష్ కు ప్రభుత్వంలో సరైన ప్రాధాన్యత లేదని మహాసేన రాజేష్ అభిప్రాయపడ్డారు. ఏపీ కేబినెట్ లో చోటు ఉన్నప్పటికీ డిప్యూటీ సీఎం అయ్యే అన్ని అర్హతలు నారా లోకేష్ కు ఉన్నాయన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న నారా లోకేష్ పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని, అందుకే 134 ఎమ్మెల్యే సీట్లు వచ్చాయంటూ రాజేష్ పేర్కొన్నారు.ఏదైనా సమావేశాలు జరిగిన సమయంలో నారా లోకేష్ ప్రాధాన్యత లేకుండా సభావేదికపై దూరంగా కూర్చోవడం తమను ఎంతో బాధిస్తుందని, డిప్యూటీ సీఎం హోదా ఇచ్చిన ఎడల తమ కోరిక నెరవేరినట్లుగా భావిస్తామంటూ కుండబద్దలు కొట్టారు మహాసేన రాజేష్. ఎవరో ఏదో అనుకుంటారని, ఏవో రాజకీయ సమీకరణాలు అంటూ నారా లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వకపోవడం తగదని, ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు గుర్తించాలని రాజేష్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గల టీడీపీ క్యాడర్ మొత్తం లోకేష్ డిప్యూటీ సీఎం కావాలని ఆకాంక్షతో ఉన్నట్లు, తమ కోరిక నెరవేర్చాలని రాజేష్ డిమాండ్ చేశారు. ఇక ఈ డిమాండ్ కు కూటమి ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ఏపీలో వాట్సప్ గవర్నెన్స్

విజయవాడ, జనవరి 15, విజన్ ఉన్నవారికి దూరదృష్టి ఎక్కువ. భావితరాల గురించి ఆలోచన చేస్తారు. సమస్యలకు పరిష్కారం కనుగొంటారు. పనులు త్వరగా జరిగేలా చేస్తారు. వ్యయ ప్రయాసలు లేకుండా చూస్తారు. ఉపాధి కల్పనపై దృష్టి పెడతారు.విజన్ ఉంటే.. ఎంత కష్టమైన పని అయినా సులభం అవుతుంది. భావి సమస్యలను పరిష్కరిస్తుంది. ఆటంకాలను తొలగిస్తుంది. అవసరాలను తీరుస్తుంది. వ్యయ ప్రయాసలు లేకుండా చేస్తుంది. రాజకీయాల్లో మంచి విజన్ ఉన్న నేతగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు గుర్తింపు ఉంది. టెక్నాలజీని విరివిగా వినియోగించడంలో ఆయన దిట్ట. తెలంగాణ రాజధాని అభివృద్ధికి ఆయన విజనేకారణం. ఇప్పుడు ఏపీ సీఎంగా మరో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకురాబోతున్నారు.ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించబోతున్న వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం ఉండదు. ఇంట్లో నుంచే సేవలను పొందవచ్చు. డేట్ ఆఫ్ బర్త్, కులం, నివాసం, ఆదాయం వంటి 150 సర్వీస్‌లు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు తొలగించేందుకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నారు. సమయం వృథా కాకుండా ఉండడమే కాకుండా డబ్బులు ఆదా అవుతాయని అధికారులు పేర్కొంటున్నారుదేశంలో 64 లక్షల పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ప్రజలకు ఇస్తుంది. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ అనే లక్ష్యాలతో ప్రభుత్వం నూతన సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతోంది. పేదరికం, ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటోంది. చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పెన్షన్లు రెట్టింపు చేశారు. దీంతో పేదల ఆదాయం పెరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 199 అన్న క్యాంటీన్లద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇక పైపులైన్ ద్వారా వంటగాయస్ సరఫరాకు చర్యలు చేపడుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న రూ,6,700 కోట్లు విడుదల చేశారు. ఈ ఏడాది పల్లెలకు పండుగ కళ వచ్చిందని సీఎం తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు పండుగలు కూడా ప్రశాంతంగా జరుపుకోలేకపోయారని తెలిపారు. ప్రతీపల్లె, ప్రతీ ఇల్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకే స్వర్ణాంధ్ర విజన్ ?2047 కు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ప్రజల తలసరి ఆదాయం, ఆరోగ్యం పెరగాలని ఆకాంక్షించారు. ఇక సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఈజీ మనీ కోసం పరకామణిలో చోరీ

తిరుమల, జనవరి 15, కలియుగ దైవం శ్రీవేకంటేశ్వరస్వామి కొలువుదీరిన క్షేత్రం తిరుమల. ప్రపంచంలో ఎక్కువ మంది భక్తులు దర్శించుకునే ? త్రం కూడా తిరుమలే. ఇక ఆ ఏడుకొండలవాడు ప్రపంచంలోరె రెండో అత్యంత సంసన్నుడు. నిత్యం కోట్ల రూపాయల ఆదాయం స్వామివారికి వస్తుంది.

ఇక ఆయన దర్శనం కోసం లక్షల మంది నిత్యం వస్తుంటారు. కోరిన కోరికలు తీర్చే కొండంత దేవుడిగా కొలిచే తిరుమల వేంకటేశ్వరస్వామికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశీ భక్తులు కూడా తిరుమలకు వస్తుంటారు.

అయితే తిరుమల ఆరు నెలలుగా తరచూ వార్తల్లో నిలుస్తోంది. రెండు నెలల క్రితం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం సంచలనంగా మారింది. తర్వాత వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. ఈ ఘటన మరువక ముందే.. తిరుమల ఆలయం పరకామణిలో చోరీ జరిగింది. తిరుమలలో స్వామివారి కానుకలు నిల్వ ఉంచే పరకామణిలో ఉద్యోగే కన్నం వేశాడు. బంగాంర చోరీ చేసిన గంటలోపే విజిలెన్స్ అధికారులు గుర్తించి నిందితుడిని పట్టుకున్నారు. పెంచలయ్య అనే బ్యాంకు కాంట్రాక్టు ఉద్యోగి పరకామణి మండపంలోని 100 గ్రాముల బంగారం బిస్కెట్ దొంగిలించి వ్యర్థాలు బయటకు తీసుకెళ్లే ట్రాలీలో ఉంచాడు. బయటకు వచ్చిన ట్రాలీలను టీటీడీ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ట్రాలీ కిందకు వంచినప్పుడు బంగారం బిస్కెట్ బయటపడింది. సీసీ కెమరాలను విజిలెన్స్ అధికారులు పంరిశీలించారు. ఈ బంగారం బిస్కెట్‌ను పెంచలయ్య చోరీ చేసిట్లు నిర్ధారించారు. బంగారం బిస్కెట్ చోరీ కేసు కీలక మలుపు తిరిగింది. దొంగనం చేసి దొరికిపోయిన పెంచలయ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. ఆయన చెప్పిన విషయాలు విని పోలీసులే విస్తుపోయారు. తిరుపతికి చెందిన వీరిశెట్టి పుంచలయ్య అగ్రిగోస్ కంపెనీ ద్వారా కాంట్రాక్టు ఉద్యోగిగా రెండేళ్లుగా శ్రీవారి పరకామణిలో పనిచేస్తున్నాడు. ఈజీగా డబ్బులు సంపాదించాలని పరకామణిలో గోల్డ్ స్టోరేజ్ గదిలో ఉంచే బంగారు వస్తువులు అపహరించడం మొదలు పెట్టాడు. పెంచలయ్య వ్యవహారంపై అనుమానం రావడంతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది అతనిపై నిఘా పెట్టారు. జనవరి 11న మధ్యాహ్నం గెల్డ్ స్టోరేజీ గదిలో ఉన్న 100 గ్రాముల బిస్కెట్ దొంగిలించి ట్రాలీకి ఉన్న పైపులో దాచాడు. తనిఖీ సమయంలో భద్రతా సిబ్బంది గుర్తించారు.

దీంతో పెంచలయ్య పారిపోయాడు. విచారణలో పెంచలయ్య నుంచి పోలీసులు 555 గ్రాముల బంగారు బిక్కెట్లు, 100 గ్రాముల ఆభరణాలు, 157 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

వాటి విలువ రూ.46 లక్షలు ఉంటుందని అంచనా. రెండేళ్లలోనే ఈ చోరీలకు పాల్పడినట్లు నిర్ధారించారు. ఈజీగా ఎక్కువ డబ్బు సంపాదించాలని ఇలా చేశారని విచారణలో పెంచలయ్య అంగీకరించాడు.

# మూడు ఇండస్ట్రియల్ సిటీలు

తిరుపతి, జనవరి 15, కేంద్రంలోనూ ఎన్డీఏ సర్కారు ఉండటంతో.. కీలక ప్రాజెక్టులు దక్కుతున్నాయి. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మూడు ఇండస్ట్రియల్ సిటీలు ఏర్పాటు కానున్నాయి. దేశవ్యాప్తంగా 20 ఇండస్ట్రియల్ సిటీలను కేంద్రం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మూడు ఏపీలోనే ఏర్పాటు కానుండటం విశేషం. తిరుపతి జిల్లాలో కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ ( క్రిస్ సిటీ) ఏర్పాటుకానుంది. చెన్నై – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో క్రిస్ సిటీ ఏర్పాటు కానుంది. అలాగే కర్నూలు జిల్లాలో ఓర్వకల్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటవుతోంది. హైదరాబాద్ – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. మరొకటి కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు కానుంది. విశాఖపట్నం – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణం జరగనుంది. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రం గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగానే రూ.2,786 కోట్ల వ్యయంతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ, రూ.2,137 కోట్లతో కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ ఏర్పాటు చేస్తున్నారు. కర్నూలు విమానాశ్రయానికి 12 కిలోమీటర్ల దూరంలో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో నాన్ మెటాలిక్ మినరల్స్, ఆటోమొబైల్స్, సెమీ కండక్టర్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫార్మాస్యూటికల్స్ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. అలాగే కడప జిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ 2596 ఎకరాలలో అభివృద్ధి చేయనున్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ ద్వారా 54,500 మందికి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ 45 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరోవైపు తిరుపతి జిల్లా క్రిస్ సిటీకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే శంకుస్థాపన చేశారు. కృష్ణపట్నం పోర్టు, చెన్నై–బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌ల ఆధారంగా క్రిస్ సిటీ ఏర్పాటవుతోంది. 10 వేల ఎకరాల్లో మూడు దశల్లో క్రిస్ సిటీ నిర్మాణం జరగనుంది. క్రిస్ సిటీ ద్వారా రూ.37,500 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 4.67 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి దశ పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. తొలిదశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2139.43 కోట్లు. క్రిస్ సిటీ ప్రాజెక్టును 2027 ఫిబ్రవరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# రాయలసీమలో ఫ్యాన్ గాలీ...

కర్నూలు, జనవరి 15,రాయలసీమలో మళ్లీ ఫ్యాన్ గాలి వీస్తుంది. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో క్రమంగా వైసీపీ బలపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు అనేక నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉంది. కూటమి సర్కార్ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు సీమ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదన్న భావన ఆ ప్రాంత ప్రజల్లో బలపడుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దీనికి తోడు కూటమి నేతల మధ్య అనైక్యత కూడా వైసీపీ బలం పుంజుకోవడానికి కారణంగా చెబుతున్నారు. అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే వైసీపీకి, కూటమి ప్రభుత్వానికి పెద్దగా తేడా ఏమీ లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. అయితే వెల్ ఫేర్ స్కీమ్ అమలులో మాత్రం కూటమి సర్కార్ వెనుకంజలోనే ఉంది. . గత ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో 14 సీట్లు ఉండగా కూటమి పార్టీలకు పన్నెండు స్థానాలు, వైసీపీకి కేవలం రెండు స్థానాలు మాత్రమే లభించాయి. అలాగే అనంతపురం జిల్లాలోని పద్నాలుగు నియోజకవర్గాలకు గాను పద్నాలుగు స్థానాల్లోనూ కూటమి పార్టీలు విజయం సాధించాయి. వైసీపీకి జీరో స్థానాలు దక్కాయి. కడప నియోజకవర్గంలో ఉన్న పది స్థానాల్లో కూటమికి ఏడు, వైసీపీకి మూడు స్థానాలు దక్కాయి. చిత్తూరు జిల్లాలో పద్నాలుగు స్థానాలకు పన్నెండు నియోజకవర్గాల్లో కూటమి, రెండు స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది.

అయితే ఇప్పుడు కూటమి పార్టీల నేతల మధ్య ఈ జిల్లాల్లో ఎక్కడా సమన్వయం లేదు. ఒకరిపై ఒకరు పైచేయి సాధించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రాయలసీమలోని యాభై రెండు నియోజకవర్గాల్లో ఏడు స్థానాలను మాత్రమే వైసీపీ దక్కించుకుంది. మిగిలనవన్నీ కూటమి గెలుచుకుంది.

అనంతపురం, కర్నూలు జిల్లాలో కూటమి నేతల మధ్య విభేదాలు బాహాటంగానే కనపడుతుండటంతో క్యాడర్ లో అయోమయం నెలకొంది. మరొక వైపు మంత్రి వర్గంలో పదవులు లభించలేదని సీనియర్ నేతలు సయితం పెద్దగా పట్టించుకోవడం లేదు. అనేక నియోజకవర్గాల్లో కూటమి నేతలు నియోజకవర్గంపై పట్టు సాదించుకునేందుకు ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆదోని, మంత్రాలయం, నందికొట్కూరు, నంద్యాల, అనంతపురం, పుట్టపర్తి, కల్యాణదుర్గం, ప్రొద్దుటూరు వంటి నియోజకవర్గాల్లో కూటమి పార్టీ నేతలు ఒకరికొకరు దూషించుకుని, తమ గ్రూపును కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో కూటమి పార్టీలు బలహీనమయ్యాయన్న టాక్ బలంగా వినపడుతుంది. మరొకవైపు తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న ఘటనలు కూడా సీమపై ప్రభావం చూపుతున్నాయి. ఒకరంటే ఒకరికి పొసగడం లేదు.

అధినాయకత్వం కూడా కూటమి నేతల మధ్య రాజీ కుదర్చలేని పరిస్థితుల్లో ఉంది. ఇసుక పాలసీ, మద్యం పాలసీని ఎవరికి వారు సొమ్ము చేసుకునే ప్రయత్నంలో భాగంగా తమ అనుచరులకు కట్టబెట్టాలన్న ప్రయత్నంలో విభేదాలు తలెత్తుతున్నాయని తెలిసింది. ఈ నేపథ్యంలోనే కూటమి నేతలు ఇచ్చిన అవకాశాలే వైసీపీ తన విజయావకాశాలుగా మలచుకునే ఛాన్స్ కనపడుతుంది. మరొక వైపు ఈ నెల మూడో వారం నుంచి జగన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనచేస్తుండటం కూడా వైసీపీకి రాయలసీమలో కొంత సానుకూల వాతావరణం ఏర్పడే అవకాశముందన్నది విశ్లేషకుల అంచనా. మరి కూటమి నేతలు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను తెలుసుకుని సరిదిద్దుకోగలిగితే కొంత తేరుకునే అవకాశాలు లేకపోలేదు.

# వైసీపీ టార్గెట్ పవన్...

విజయవాడ, జనవరి 15,: తిరుపతిలో వైకుంఠ దర్శనం టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపుతోంది. అయితే ఘటన జరిగిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్ తో పాటు పలువురు రాజకీయ నేతలు, మంత్రులు ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించడంతో పాటు ఆస్పత్రులకు వెళ్లి బాధితుల్ని పరామర్శించారు. మిగతా వారి సంగతి ఎలా ఉన్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేర్వేరుగా తిరుపతిలో పర్యటించడం చర్చనీయాంశమైంది. ఇక వైసీపీ నేతలు ఈ ఘటనకు సంబంధించి పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. తిరుమల చరిత్రలోనే తీవ్ర విషాదం చోటు చేసుకుంది.. రద్దీ సమయాల్లో తొక్కిసలాటలు జరగడం సాధారణమే అయినప్పటికీ.. తొలిసారిగా, ఆ దశ దాటి భక్తుల మరణాలూ సంభవించాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్న నేపథ్యంలో.. తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్లే మృత్యు వేదికలయ్యాయి. సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు.. తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏకంగా 90 టోకెన్ జారీ కౌంటర్లను ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి ఇలా గేట్లు తెరవగానే అలా భక్తులు ఒక్కసారిగా దూసుకురావడంతో? పలుచోట్ల తొక్కిసలాట జరిగింది.. బైరాగిపట్టెడ కేంద్రం వద్ద పరిస్థితి మరింత విషమించింది. రద్దీలో ఇరుక్కుపోయిన భక్తులు ఊపిరాడక అల్లాడిపోయారు. మహిళలు మరింత విలవిలలాడారు. ఈ విషాదంలో ఆరుగురు మరణించగా.. వారిలో ఐదుగురు మహిళలే. తొక్కిసలాటలో పెద్దసంఖ్యలో భక్తులు గాయపడ్డారు. వారికి తిరుపతిలోని స్విమ్స్, రుయా ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ సందర్భంగా తొక్కిసలాటల్లో గాయపడటం వంటి ఘటనలు జరిగినప్పటికీ.. మరణాలు సంభవించడం ఇదే మొదటిసారి అంటున్నారుఈ ఘటనపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.

డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పని చేశారని .. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్ రెడ్డిని సస్పెండ్ చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీవీఎస్ వో శ్రీధర్ ను తక్షణమే బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగేఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం. టీటీడీ ద్వారా మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మరణించిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగమిస్తామని.. తీవ్ర గాయాలైన తిమ్మక్క, ఈశ్వరమ్మలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన ప్రతి ఒక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. బాధలో ఉన్నప్పటికి స్వామి వారి దర్శనం చేసుకోవాలనుకున్న భక్తులు 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నష్ట పరిహారం, బాధ్యులపై చర్యలతో పాటు .. ప్రభుత్వం మీద పడిన నిందను తుడిచే ప్రయత్నం చేసినట్లు కనిపించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రభుత్వం ఈ ఘటనపై ఎంత ఆవేదన చెందుతుందో అన్నట్లు భావోద్వేగంతో మాట్లాడారు. జరిగిన విషాదంపై వేదనతో పాటు.. అధికారుల నిర్లక్ష్యం.. అలక్ష్యంతో పాటు.. ప్రణాళిక లోపాల్ని ఎత్తి చూపారుఅదే సమయంలో డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రభుత్వం తరఫున భక్తులందరికీ క్షమాపణలు చెప్పారు. తప్పు జరిగింది.. బాధ్యత తీసుకుంటామన్నారు. క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వరస్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరినీ క్షమించమని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోందన్నారుఈ ఘటన జరగకుండా ఉండాల్సిందని, . పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. వీఐపీలపై కాదు.. సామాన్యులపైనా తితిదే దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల వద్దకు టీటీడీ సభ్యులు వెళ్లి క్షమాపణలు చెప్పాలని ఆదేశించారు. తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఈవో, ఏఈవో బాధ్యత తీసుకోవాలన్నారు. అధికారులు చేసిన తప్పులకు తాము తిట్లు తింటున్నామని.. తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలన్న దానిపై ప్రణాళిక లేదని పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయని. భవిష్యత్తులో దుర్ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని.. పోలీసుల్లో కొందరు కావాలని చేశారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయని. ఈ అనుమానాలన్నింటిపై విచారణ జరగాల్సి ఉందన్నారు. తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం 8–9 గంటలు ఎదురు చూసే పరిస్థితి మారాలని సాధ్యమైతే ఒకట్రెండు గంటల్లో దర్శనం జరిగేలా చూడాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారుసనాతన ధర్మాన్ని పాటిస్తూ.. దానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన పవన్ కళ్యాణ్ ఈ ఘటనపై స్పందించిన తీరు .. ఆ ధర్మానికి ఆయనెంత విలువిస్తారో మరో సారి స్పష్టం చేసింది. సీఎం, డిప్యూటీ సీఎంలు ఘటనకు సంబంధించి వెంటనే స్పందించినా విపక్షాలు మాత్రం విమర్శలు ఎక్కుపెడుతూనే ఉన్నాయి.

హుటాహుటిన కొండ మీదకు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ దీనికి చంద్రబాబే కారణమని విమర్శించారు. వాస్తవానికి తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్లు ఇవ్వటం గతంలో లేని సంప్రదాయం. వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులకు పెంచారు.

ఎందుకు పెంచారో తెలియదని, మొదట్నించి ఉన్న సంప్రదాయాన్ని మార్చటం మంచిది కాదని.. ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పద్ధతులు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారి పాలక మండళ్లు ఈ నిర్ణయాలు తీసుకున్నాయి. ఇప్పుడు ఇప్పుడు తన మందీమార్బలంతో కొండ మీదకొచ్చిన జగన్ యథావిధిగా తనదైన శైలిలో స్పందించి వెళ్లి పోయారు. ఇక మిగిలిన వైసీపీ నేతలు చంద్రబాబుతో పాటు పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేయడం మొదలుపెట్టారిప్పుడు.

# విశాఖ ఎయిర్‌పోర్టులో నూతన సేవలు.

విశాఖపట్టణం, జనవరి 15 అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా తీర్చిదిద్దుతున్న ఏపీ ప్రభుత్వం.. విశాఖపట్నం అభివృద్ధిపైనా దృష్టి సారించింది. విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా మారిందో.. అదే తరహాలో ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను మారుస్తామని చంద్రబాబు ఇటీవలే మరోసారి స్పష్టం చేశారు. ఆ దిశగానే విశాఖపట్నంలో గూగుల్, లులూ వంటి అంతర్జాతీయ సంస్థలను పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఒప్పించింది. తాజాగా విశాఖపట్నం పారిశ్రామిక అభివృద్ధిలో కీలక అడుగు పడింది. విశాఖపట్నం నుంచి దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ఫార్మా ఉత్పత్తుల రవాణాకు త్వరలోనే మార్గం సుగమం కానుంది2019–20 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం విమానాశ్రయం నుంచి సుమారుగా 470 టన్నుల అంతర్జాతీయ కార్గో రవాణా జరిగినట్లు లెక్కలు చెప్తున్నాయి. అయితే ఆ తర్వాతి కాలంలో విశాఖపట్నం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ కార్గో సేవలు నిలిచిపోయాయి. వీటికి కూడా పలు కారణాలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ నిబంధనల ఉల్లంఘన కారణంతో విశాఖపట్నం ఎయిర్‌పోర్టు నుంచి అంతర్జాతీయ కార్గో సేవలు నిలిచిపోయాయి. దీంతో ఏదైనా సరుకును ఎగుమతి చేయాలంటే ఇక్కడి పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సరుకును ఎగుమతి చేయాలంటే చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటిచోట్లకు రోడ్డు మార్గంలో తీసుకెళ్తున్నారు. అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేస్తు?న్నారు. అయితే ఈ సమస్యలకు చెక్ పెట్టే దిశగా కీలక అడుగు పడింది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే విశాఖపట్నం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ కార్గో సేవలు మొదలుపెట్టనున్నారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది, రెండేళ్లపాటుకార్గో నిర్వహణ చేపట్టేందుకు ముందుకొచ్చింది. సరుకు తనిఖీల దగ్గర నుంచి లోడింగ్, అన్ లోడింగ్ వరూ అన్నింటి ఖర్చులను ఏపీటీపీసీ భరిస్తుంది. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ నుంచి అనుమతులు తీసుకుని.. మూడు వారాల్లో సేవలు ప్రారంభించనున్నారు. దీంతో పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్ర మాజీ మంత్రి, అత్యుత్తమ పార్లమెంటేరియన్ ఎస్ జైపాల్ రెడ్డి

## –నేడు ఆయన జయంతి



సూదిని జైపాల్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మాడుగులలో 1942, జనవరి 16న జన్మించారు. 18 నెలల వయసులో పోలియో కారణంగా వైకల్యానికి గురయ్యారు. జైపాల్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎమ్.ఎ. పట్టా పొందాడు.


ఈయన కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 1969, 1984 మధ్య నాలుగు సార్లు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యాడు. ముందుగా కాంగ్రెసు పార్టీ సభ్యునిగా ఉన్నా, అత్యవసర పరిస్థితి నివ్యతిరేకిస్తూ 1977లో జనతా పార్టీలో చేరాడు. ఆ పార్టీలో 1985 నుండి 1988 వరకు జనరల్ సెక్రటరీగా వ్యవహరించాడు. ఇతను భారత పార్లమెంటుకు మొదటిసారిగా 1984లో మహబూబ్‌నగర్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు. తరువాత భారత పార్లమెంటుకు మిర్యాలగూడ లోకసభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెసు అభ్యర్థిగా 1999, 2004లలో రెండు సార్లు ఎన్నికయ్యాడు. రాజ్యసభ సభ్యునిగా 1990, 1996 లలో రెండు సార్లు ఎన్నుకోబడ్డాడు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా 1991–1992 లో ఉన్నాడు. రెండు సార్లు సమాచార, ప్రసార శాఖా మంత్రిగా పనిచేశాడు. జైపాల్ రెడ్డి చట్ట సభలలో చేసిన డిబేట్లు అత్యంత కీలకమైనవిగా ఉంటాయి. ఇతను అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా 1998లో ఎన్నుకోబడ్డాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ప్రభావితం చేసి సోనియాగాంధీ ని ఒప్పించి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసేలా కృషి చేశారు.

జైపాల్ రెడ్డి హైదరాబాదు గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీలో చికిత్స పొందుతూ 2019, జూలై 28 తెల్లవారుజామున గం. 1.28 ని.లకు మరణించారు.

# కోడి మాంసానికి భలే..భలే

ఏలూరు, జనవరి 15,కోళ్లు కత్తులు దూస్తున్నాయి. కోట్లు చేతులు మారుతున్నాయి. సంక్రాంతి పండుగ వేళ పందెం కోడి.. తొడకొట్టి బరిలోకి దిగింది. ప్రత్యర్థితో హోరా హోరీగా పోరాడింది. మినీ స్టేడియాల రీతిలో ఏర్పాట్లు.. వేల మంది వీక్షకులు.. అరుపులు, కేకలు, పందెం రాయుళ్ల జోరు.. వ్యాఖ్యాతల హోరు.. గోదారి జిల్లాలలో సందడి ఇది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పగలూ, రేయి అనే తేడా లేకుండా కోడిపందేలు భారీగా జరుగుతున్నాయి. వేల నుంచి లక్షల వరకూ కోడి పందేలు నిర్వహిస్తున్నారు. ఇక పందేల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. డబ్బులు చేతిలోనే ఉండాల్సిన పనిలేదు. ఇక్కడ కూడా డిజిటల్ ఇండియా వచ్చేసింది. యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తే వెంటనే నగదు ఇచ్చేలా ప్రైవేట్ బ్యాంకులు స్టాళ్లు కూడా ఏర్పాటు చేశాయంటే మీరు అర్థం చేసుకోవచ్చు.కోడి పందేలలో గెలిచి డబ్బులు గెలుచుకోవటం ఒకటైతే.. పందెం గెలిచిన కోడి యజమానికి ఇస్తున్న బహుమతులు మరొకటి. ఇలా పందెం గెలిచిన కోడి యజమానులకు ప్రత్యేక బహుమతులు అందిస్తున్నారు. కరపలో ఏకంగా మహీంద్రా థార్ కారు బహుమతిగా ప్రకటించారు. 60 కోడి పందేలలో ఎవరెక్కువ గెలిస్తే వారికి థార్ కారు బహుమతిగా ఇవ్వనున్నారు. హోండా యాక్టివాలు, రాయల్ ఎన్ ఫీల్డ్ బైకులు ఇలా అబ్బో లిస్టు పెద్దగానే ఉంది లెండి. అయితే కోడి పందేలు గెలిచినవారు, పందెం కోళ్ల యజమానుల సంగతి పక్కనబెడితే.. పందెంలో ఓడిపోయిన కోళ్లకు కూడా భారీగా డిమాండ్ ఉంది.కోడిపందేల్లో చనిపోయిన కోడిపుంజు మాంసాన్ని కోస మాంసం అని పిలుస్తుంటారు. కృష్ణా, గోదావరి జిల్లాలలో ఈ కోస మాంసానికి ఇప్పుడు భారీగా డిమాండ్ ఉంది సంక్రాంతి పండుగ మూడురోజులలో ఒక్కసారైనా ఈ కోస మాంసం రుచి చూడాలనేది ఇక్కడి ప్రజల నమ్మకం. అందుకే కోస మాంసం కోసం భారీ డిమాండ్ ఉంది. కొంతమంది దూరంగా ఉన్న తమ బంధుమిత్రులకు, రాజకీయ నేతలకు కూడా ఈ కోస మాంసం పంపిస్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందనేదీ అర్థం చేసుకోవచ్చు. ఈ కోస మాంసాన్ని రూ.2000 నుంచి రూ.3000 పెట్టి మరీ కొంటున్నారు. కనుమ పండుగ రావటంతో ఈ రేటు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో కొంతమంది ఇంట్లో పెంచిన కోడిపుంజులకు గాట్ల పెట్టి అమ్ముతున్నట్లు తెలిసింది. పెరటి కోడిపుంజులను తక్కువ రేటుకు కొనుగోలు చేసి.. బ్లేడ్లతో గాట్లు పెట్టి కాల్చి.. కోస మాంసంగా అమ్ముతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి

# కలియుగ భీముడు మన కోడి రామ్మూర్తి నాయుడు -నేడు ఆయన వర్ధంతి




గుండె మీద ఒకటిన్నర టన్ను బరువును మోపితే చిరునవ్వుతో మోసేవారు. ఉక్కు సంకెళ్లతో ఒంటిని బంధిస్తే ఊపిరితిత్తుల నిండా గాలి బిగించి రెండు క్షణాల్లో తెంపేసేవారు. ఏనుగు ఛాతీ మీదకు ఎక్కితే ఐదు నిమిషాల పాటు ఆ బరువును మోయగలిగేవారు. ఆయన పేరు కోడి రామ్మూర్తి నాయుడు. సిక్కోలు తొలితరం నిజమైన కథానాయకుడు. వెండితెరపై వెలిగిపోయిన బాహుబలికి బాబు లాంటి వారు. వందేళ్ల కిందట ఆయన చేసిన విన్యాసాలను ఈ తరం దాదాపు మర్చి పోయింది. సిక్కోలు కీర్తి బావుటాను దేశవిదేశాల్లో సగర్వంగా ఆయన ఎగరేసిన గాథలను పిల్లలకు చెప్పే కథల్లో కలపడం మర్చిపోయింది. విజయనగరాధీశులు గర్వంగా చెప్పుకునే పంచరత్నాల్లో ఒకరైన సిక్కోలు ముద్దుబిడ్డ కోడి రామ్మూర్తి వర్ధంతి నేడు. ఈ సందర్భంగా ఆ మహానుభావుడి స్మరణలో..

బహుముఖ ప్రజ్ఞాశాలి...

రామ్మూర్తి నాయుడు వ్యాయామ విద్యను బోధిస్తూనే వాయు స్తంభన, జల స్తంభన విద్యను ప్రదర్శించేవారు. ఇలా వ్యాయామ, దేహ దారుఢ్యం, యోగ విద్యలను అలవోకగా చేసేవారు. ఇన్ని విద్యలు తెలిసిన రామ్మూర్తి అలానే ఉంటే ఆయన చరిత్ర ఇన్ని మలుపులు తిరిగి ఉండేది కాదు. ఆయన తర్వాత కాలంలో విజయనగరంలో ఒక సర్కస్ కంపెనీ స్థాపించారు. ఇది ఆయన పేరును అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లింది.

20 ఏళ్ల వయస్సులోనే..

రామ్మూర్తి తన 20 ఏళ్ల వయసులోనే గుండెల మీద ఒకటిన్నర టన్ను బరువును మోసి చూపించేవారు. సర్కస్‌లో విన్యాసాలు మరింత కఠినమైనవి. ఆయనను ఉక్కు గొలు సులతో బంధించేవారు. ఊపిరితిత్తుల నిండా గాలి పూరించి, ఆ గొలుసులను తెంచేవారు. రెండు కార్లకు గొలుసులు కట్టి, వాటిని తన భుజాలకు తగిలించుకునేవారు. కార్లను వేగంగా నడిపించేవారు. అయినప్పటికీ అవి కదిలేవి కావు. ఏనుగును ఛాతీ మీద ఎక్కించి దాదాపు ఐదు నిమిషాలు నిలిపేవారు. అందుకే ఆయన సర్కస్‌కు విశేషమైన ఆదరణ ఉండేది. ఆసియాలోని జపాన్, చైనా, బర్మా దేశాల్లో కూడా రామ్మూర్తి నాయుడు ప్రదర్శనలు ఇచ్చి భారతదేశ కీర్తిని చాటిచెప్పారు. బర్మాలో ఆయనపై హత్యాయత్నం జరగడంతో విదేశీ ప్రదర్శనలను నిలిపివేసి స్వదేశంలోనే స్థిరపడ్డారు.

బ్రహ్మచారి...

కండల వీరుడు కోడి రామ్మూర్తినాయుడు నిత్య బ్రహ్మచారి. స్వచ్ఛమైన శాకాహారి అయిన ఈయన ఆంజనేయస్వామి భక్తుడు. చిన్నతనంలో వీరఘట్టం సమీపంలోని రాజచెరువు వద్ద వ్యాయామం చేస్తున్న సమయంలో ఓ సాధువు ఆయనను చూసి, రామ్మూర్తిని పిలిచి మంత్రోపదేశం చేశాడట. అప్పటి నుంచి రామ్మూర్తికి దైవచింతన కలిగిందట.

అనేక అవార్డులు...

?అప్పట పూనాలో లోకమాన్య తిలక్ కోరిక మేరకు ప్రదర్శనలిచ్చారు. దీంతో తిలక్ రామ్మూర్తికి మల్లమార్తాండ, మల్లరాజ తిలక్ బిరుదులిచ్చారు. విదేశాల్లోనూ ప్రదర్శనలు ఇవ్వాలని ప్రోత్సహించారు.

?హైదరాబాద్‌లో ఆంధ్రభాషా నిలయం పెద్దలు ఘనసత్కారం చేసి జగదేకవీర బిరుదునిచ్చారు.

?అప్పటి వైస్రాయి లార్డ్ మింటో రామ్మూర్తి ప్రదర్శనలు చూ డాలని వచ్చి తనే కారును నడుపుతూ ఆ కారును రామ్మూర్తి ఆపేయడం చూసి ముగ్ధుడైపోయాడు.

?అలహాబాదులో అఖిల భారత కాంగ్రెస్ సభ జరిగింది. రామ్మూర్తి సర్కస్ అక్కడ ప్రదర్శనలిచ్చింది. జాతీయ నాయకులెందరో చూసి అభినందించారు. పండిత మదనమోహన మాలవ్యా ఎంతగానో మెచ్చుకున్నారు.

?లండన్‌లో రాజదంపతులు జార్జిరాజు, రాణి మేరి రామ్మూర్తి ప్రదర్శనలకు అభిమానులైపోయారు. వారే తమ రాజభవనానికి ఆహ్వానించి 'ఇండియన్ హెర్క్యులస్' బిరుదునిచ్చారు.

? స్పెయిన్‌లోని బుల్ ఫైట్‌లో రామ్మూర్తి పంతులు పాల్గొన్న తీరును వేలాది మంది ప్రేక్షకులు మెచ్చుకున్నారు.

?జపాన్, చైనా, బర్మాలలో రామ్మూర్తి ప్రదర్శనలు ఎంతో వైభవంగా సాగాయి.

ఇలా బయటపడింది..

ఓ పుస్తక కథనం ప్రకారం కోడి రామ్మూర్తిలో ప్రతి భాపాటవాలు బయటపడడానికి ఓ సంఘటన దోహదపడింది. అప్పట్లో ఆయన విజయనగరంలో ఉండేటప్పుడు.. అదే నగరానికి చెందిన పేర్ల రామ్మూర్తి శెట్టి ఇంటి ముందట కాలువలో ఓ ఎద్దు పడిపోయింది. ఆ జమిందారు 20 మంది బలవంతులను రప్పించి ఎద్దును బయటకు లాగడానికి ప్రయత్నించినా సాధ్యం కాలేదు. సరిగ్గా అదే సమయానికి అటుగా వస్తున్న రామ్మూర్తిని చూసి జమిందారు హాస్యంగా 'అదిగో మన శాండోగారు వస్తున్నారు. మీరంతా తప్పుకోండి. తను ఒక్కరే ఆ ఎద్దును బయటపడేయగలడు' అని అన్నారు. దీంతో రామ్మూర్తి ఆ ఎద్దు పరిస్థితిని గమనించి దాని వద్దకు వెళ్లి మెడను, వెనుక కాళ్లను, తోకను గట్టిగా పట్టుకుని ఒకే ఉదుటన బయ ట పడేశారు. దీంతో రామ్మూర్తిలోని అసలు బలం అందరికీ ఆ ఘటనతోనే తెలియవచ్చింది.

అల్లరి పిల్లాడి నుంచి చిచ్చర పిడుగులా...

ఇండియన్ హెర్క్యులస్. కళియుగ భీముడు. మ ల్ల మార్తాండ.. ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో బిరుదులు గడించి ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తి ప్రతిష్టలను చాటిచెప్పిన బా హుబలి కోడి రామ్మూర్తి నాయుడు. వీరఘట్టం ఈయన స్వస్థలం అని చెప్పుకోవడం జిల్లా వా సులకు ఎప్పటికీ గర్వకారణం. వీరఘట్టంలోని తెలగవీధికి చెందిన కోడి వెంకన్ననాయుడు, అప్పలకొండ దంపతులకు 1883 నవంబర్ 3న రామ్మూర్తి నాయుడు జన్మించారు. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన రామ్మూర్తి నాయుడు తండ్రి సంరక్షణలో గారాబంగా పెరిగారు. బా ల్యంలో బడికి వెళ్లకుండా వీరఘట్టానికి సమీపంలో ఉన్న రాజ చెరువు వద్దకు రోజూ వెళ్లి వ్యాయామం చేస్తుండేవారు. దీంతో తండ్రి వెంకన్న బాల్యంలోనే కొడుకుని చదువు కోసం వీరఘట్టం నుంచి విజయనగరంలో ఉన్న అతని త మ్ముడు నారాయణస్వామి(రామ్మూర్తి పిన తండ్రి) ఇంటికి పంపించారు. అక్కడ కూడా రామ్మూర్తికి చదువు అబ్బలేదు. విద్య కంటే వ్యాయామంపైనే ఎక్కు వ ఆసక్తి చూపుతూ పలు మల్లయుద్ధం పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచాడు. ఇక రామ్మూర్తికి చదువు వంటపట్టదని గ్రహించిన పిన తండ్రి అతడిని మద్రాసు పంపించి వ్యా యామ కళాశాలలో చేరి?పంచారు. తర్వాత అక్కడే పీడీగా పనిచేశారు.

ఆఖరులో...

ఒకసారి బర్మాలో హత్యాయత్నం జరిగాక ఆయన ప్రదర్శనలకు అడ్డు పడింది. ఎంత డబ్బు గడించారో అంత కంటే గొప్పగా దా నాలు కూడా చేశారాయన. ఆఖరి రోజుల్లో ఆయన కాలిపై రాచపుండు వచ్చి కాలే తీసేయాల్సి వచ్చింది. శస్త్ర చికిత్స జరిగినప్పుడు ఎలాటి మత్తుమందును (క్లోరోఫామ్) తీసుకోలేదని ఓ పుస్తకంలో పేర్కొని ఉంది. ప్రాణాయామం చేసి నిబ్బరంగా ఉండిపోయారట. చివరిరోజులు బలంఘర్, పాటా?నలో కలహండి (ఒడిశా) పరగణా ప్రభువు పోషణలో ఉంటూ 1942 జనవరి 16న కన్ను మూశారు

# ముస్లిం కమ్యూనిటీ నుండి క్రీడా వీరులు స్ఫూర్తిగా నిలుస్తున్న రోల్ మోడల్స్ నిఖత్ జరీన్, మహమ్మద్ షమీ

విభిన్న సంస్కృతులు, మతాలు జాతుల కలయికతో కూడిన భారతదేశం వంటి విభిన్న దేశంలో తాము అనుకున్న లక్ష్యాలను సాధించడానికి సామాజిక అడ్డంకులను అధిగమించిన వ్యక్తుల కథలు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. యువతకు, ముఖ్యంగా ముస్లింల వంటి అట్టడుగు వర్గాలకు చెందిన వారికి, ఈ కథలు ఆశ, ప్రేరణ దిశానిర్దేశం చేస్తాయి. కొన్ని అంశాలు విభజనను, ద్వేషాన్ని పెంచుతున్న ఉద్వేగ ప్రసంగాలకు లొంగకుండా తమ రంగాలలో రాణించడమే కాకుండా దేశం గర్వించేలా చేసిన కొందరు కొంన్ని వర్గానికి చెందిన క్రీడాకారుల విజయాలను ముఖ్యంగా ముస్లింల విజయాలను పరిశీలించాలి. నిఖత్ జరీన్ సాధించిన విజయాలు ధృడ సంకల్పానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ. ఆడపిల్లలు క్రీడల్లో పాల్గొనకుండా తరచుగా నిరుత్సాహపరిచే సంప్రదాయవాద సమాజం నుండి వచ్చిన నిఖత్ అడ్డంకులను అధిగమించి బాక్సింగ్‌లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచారు. పురుషాధిపత్య క్రీడలో ఆమె సాధించిన విజయం మహిళకు ముఖ్యంగా ఒక శక్తివంతమైన సందేశాన్ని పంపుతుంది. విజయానికి లింగ భేదం అడ్డంకి కాదని నిరూపించిన నిఖత్ ప్రయాణం అంత సులభంగా నడవలేదు. ఆమె రింగ్‌లో తన ప్రత్యర్థులతోనే కాకుండా బాక్సింగ్‌లో పాల్గొనడాన్ని నిరుత్సాహపరిచిన సామాజిక నిబంధనలతో కూడా ఎంతో పోరాడవలసి వచ్చింది. అసమానతలు ఉన్నప్పటికీ, ఆమె పట్టుదలగా ఉండి, దృఢ సంకల్పం, ఆత్మగౌరవంతో, ఎలాంటి ఎటువంటి అడ్డంకినైనా అధిగమించగలమని నిరూపించారు. ఆమె విజయం కేవలం వ్యక్తిగతమైనది కాదు. ఇది ముస్లిం బాలికలకు సాధికారతకు చిహ్నం, ఏ కల కూడా పెద్దది కాదని వారికి గుర్తుచేస్తుంది. ముస్లిం యువకులకు, ముఖ్యంగా బాలికలకు, బాహ్య ఒత్తిళ్లకు లొంగకుండా తమ అభిరుచులను నిర్భయంగా కొనసాగించేందుకు నిఖత్ కథ ఒక స్పష్టమైన పిలుపు. ద్వేషం పెంచేవారు విభజనలు సృష్టించడానికి ప్రయత్నించే ప్రపంచంలో, నిఖత్ వంటి రోల్ మోడల్‌లు ఐక్యత, కృషి, అంకితభావాన్ని చూపుతారు.

భారత క్రీడారంగంలో ప్రకాశించే మరో పేరు మహ్మద్ షమీ

భారతదేశం తరపున ఉన్న ఫాస్ట్ బౌలర్లలో షమీ ఒకరు. కష్టపడి పనిచేయడం, వినయం, పటిష్ట కృషితో షమీ అగ్రస్థానానికి చేరుకున్నారు. నిరాడంబరమైన నేపథ్యం నుండి వచ్చిన షమీ అనేక సవాళ్లను ఎదుర్కొన్నాడు. కానీ అతని ప్రతిభ, పట్టుదల కారణంగా అతను భారత క్రికెట్‌లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ప్రతిభ, క్రమశిక్షణ, అంకిత భావానికి షమీ విజయం నిదర్శనం. మతపరమైన లక్ష్యాలతో సహా వ్యక్తిగత మరియు వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, షమీ తన ఆటపై దృష్టి సారించాడు, ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రేమికుల నుండి గౌరవం మరియు ప్రశంసలను పొందాడు. ముస్లిం యువకులకు, ఆటంకాలు ఎదురైనా కష్టపడి పనిచేయడం ద్వారా విజయం సాధిస్తుందని షమీ ప్రయాణం స్పష్టం చేస్తుంది. విభజన కథనాలు, విద్వేష ప్రసంగాల ద్వారా ప్రభావితమయ్యే బదులు, యువకులు షమీ అడుగుజాడలను అనుసరించవచ్చు. వారి ప్రతిభను వారి గుర్తింపు కంటే బిగ్గరగా మాట్లాడే భవిష్యత్తును నిర్మించడానికి వారి శక్తిని అందించవచ్చు. నేటి సామాజిక-రాజకీయ వాతావరణంలో, యువత తమ చిరాకులను మరియు అభద్రతాభావాలను ఉపయోగించుకునే ప్రతికూల ప్రభావాలకు గురికావడం సులభం. ద్వేషపూరిత ప్రసంగాల ద్వారా కొందరు తరచుగా మైనారిటీ వర్గాలలోని బలహీనులను లక్ష్యంగా చేసుకుంటారు. ఇది విభజన మరియు అట్టడుగునకు దారితీస్తుంది, యువకులను వారి సామర్థ్యం నుండి మరింత దూరం చేస్తుంది. ముస్లిం యువత ఈ ప్రతికూలతకు లొంగిపోకుండా నిఖత్ జరీన్, మహమ్మద్ షమీ వంటి వ్యక్తుల ఉదాహరణలను చూడాలి. జరీన్, షమీ వంటి అథ్లెట్ల విజయానికి కీలకమైన అంశం ఏమిటంటే, క్రీడలు ఏకీకృత శక్తిగా ఉండగలవు. ఇది విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన వ్యక్తులను ఒకచోట చేర్చుతుంది. కృషి, పట్టుదల, క్రమశిక్షణ యొక్క సాధారణ విలువలను స్పష్టం చేస్తుంది. ఈ క్రీడా వీరుల మార్గాన్ని అనుసరించడం ద్వారా, యువ ముస్లింలు ద్వేషం మరియు విభజన యొక్క కథనాలను అధిగమించవచ్చు. యువ ప్రతిభావంతులు అభివృద్ధి చెందడానికి వేదికలను అందించడం సమాజానికి చాలా ముఖ్యం. క్రీడలు, విద్య లేదా ఇతర రంగాల ద్వారా అయినా, వృద్ధికి అవకాశాలను సృష్టించి, పెంపొందించుకోవాలి. సరైన దృష్టి మరియు దృఢ సంకల్పంతో ఎవరైనా సవాళ్లను అధిగమించి గొప్పతనాన్ని సాధించవచ్చని జరీన్, షమీ వంటి రోల్ మోడల్స్ నిరూపించారు. ఈ క్రీడాకారులు ఐక్యత, శ్రేష్ఠత మరియు ఆశకు ప్రతీకలుగా నిలుస్తారు. గొప్పతనానికి మతం లేదా జాతి తెలియదని మరియు ద్వేషాన్ని ఎదుర్కోవడానికి ఉత్తమ మార్గం వారి స్వంత భవిష్యత్తును నిర్మించుకోవడంపై దృష్టి పెట్టడం అని వారు మనకు గుర్తు చేస్తున్నారు. యువ ముస్లింలకు, ఈ గణాంకాలు సాధ్యమయ్యే వాటికి దారితీస్తాయి. వారి మార్గాన్ని అనుసరించడం వ్యక్తిగత విజయానికి మాత్రమే కాకుండా, జాతీకి ఇవి గర్వకారణంగా ఉండేందుకు దారి తీస్తుంది.

## అఖండ భారత్ అడుగులు....

ప్రపంచంలో కొత్త ట్రెండ్ మొదలయ్యింది. గత శతాబ్ధంలో పూర్వపు అవిభక్త రాజ్యాల పాలన కాదని ఎన్నో దేశాలు స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి. అయితే, ఇప్పుడు రష్యా, చైనా? చివరికి అమెరికా సామ్రాజ్యవాదం దిశగా అడుగులేస్తున్నాయి. రష్యా ఉక్రెయిన్‌ను సొంతం చేసుకోవాలని చూస్తున్నా? చైనా తైవాన్‌ను ఆక్రమించాలనుకున్నా? అటు, కొరియాల గొడవైనా? ఇటు, మిడిల్ ఈస్ట్ యుద్ధమైనా? స్పష్టంగా సామ్రాజ్యాలను విస్తరించుకోవాలనే ఉద్దేశం గట్టిగానే ఉంది. చివరికి అమెరికా సైతం? కెనడా, మెక్సికో, పనామా, గ్రీన్ ల్యాండ్‌లను కలుపుకోడానికి ఆసక్తిగా ఉంది. ఇటీవల, దీనిపై అమెరికాకు కాబోయే ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక, ఇప్పుడు భారత్ కూడా ఇదే దిశగా అడుగులేస్తుందా అనే సందేహం కలుగుతుంద భారత వాతావరణ శాఖ 150 ఏళ్లను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'అవిభక్త భారతదేశం' సెమినార్‌లో పాల్గొనాలని పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో పాటు ఇతర పొరుగు దేశాలను భారతదేశం ఆహ్వానించింది. విభేదాలను పక్కనపెట్టి, భారత ఉపఖండం ఉమ్మడి చరిత్రను ఐక్యంగా జరుపుకోవడానికి ప్రభుత్వం చేపట్టిన తొలి ప్రయత్నం ఇది. ఇందులో భాగంగా? పొరుగున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, మాల్దీవులు, శ్రీలంక, నేపాల్‌లకు ఆహ్వానాలు పంపారు. ఉపఖండంతో పాటు, మధ్యప్రాచ్యం, మధ్య-నైరుతి ఆసియా దేశాలకు కూడా ఆహ్వానాలు పంపించారు. అయితే, పాకిస్తాన్ ఇప్పటికే తాము పాల్గొంటామని ధృవీకరించింది. ఇక, బంగ్లాదేశ్ నుండి ధృవీకరణ కోసం భారత్ వేచి ఉంది. బంగ్లాదేశ్ ఓకే అంటే మాత్రం? ఈ సమావేశం ఒక చారిత్రాత్మక క్షణంగా మిగిలిపోతుంది. భారత వాతావరణ సంస్థ స్థాపన సమయంలో అవిభక్త భారతదేశంలో భాగమైన అన్ని దేశాల అధికారులు ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరుతున్నట్లు ఆహ్వానంలో పేర్కొన్నారు. ఇక, ఈ ప్రత్యేక సందర్భాన్ని గుర్తుచేసుకోడానికి భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.150 రూపాయల స్మారక నాణెం కూడా విడుదల చేయాలని నిర్ణయించారు.ఒకసారి, భారత వాతావరణ శాఖ చరిత్ర చూస్తే? ఈ శాఖ, జనవరి 15, 1875న స్థాపించబడింది. అయితే, దీని కంటే చాలా కాలం ముందుగానే వాతావరణ అబ్జర్వేటరీలు ఏర్పాటయ్యాయి. మొదటి వాతావరణ అబ్జర్వేటరీలను బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపించగా? కలకత్తా అబ్జర్వేటరీ 1785లో, మద్రాస్ అబ్జర్వేటరీ 1796లో, బాంబే అబ్జర్వేటరీ 1826లో ప్రారంభమైంది. ఇక, 19వ శతాబ్దం ప్రారంభంలో అనేక అబ్జర్వేటరీలను స్థాపించారు. ఇప్పుడు, ఇవి భారత ఉపఖండం అంతటా విస్తరించాయి. 1864లో వచ్చిన తుఫాను కలకత్తాను నాశనం చేసిన తర్వాత? 1866, 1871లో రెండు ఘోరమైన రుతుపవనాల వైఫల్యాల వల్ల బెంగాల్ అంతటా కరువు ఏర్పడింది. దాని తర్వాత 1875లో భారత వాతావరణ శాఖ ఉనికిలోకి వచ్చింది(బ్రిటిష్ పాలనలో అడ్మినిస్ట్రేటివ్ రికార్డుల నిర్వహణ, డేటా విశ్లేషణ అవసరమని నిర్ణయించిన తర్వాత భారత వాతావరణ శాఖ ఏర్పాటయ్యింది. కాబట్టి, వాతావరణ పరిశీలనల సేకరణ, విశ్లేషణ ఒకే భవనంలో ప్రారంభమయ్యాయి. భారత వాతావరణ శాఖ అనే సంస్థగా దీన్ని పేర్కొన్నారు. ఇక, 1875లో ప్రారంభమైనప్పటి నుండి, ఐఎండి ప్రధాన కార్యాలయం కలకత్తాలోనే ఉంది. 1905లో దీనిని సిమ్లాకు, తర్వాత 1928లో పూణేకు? చివరికి 1944లో న్యూఢిల్లీకి తరలించారు. అప్పటి నుండి అది అక్కడే ఉంది. అయితే, సంవత్సరాలుగా ఐఎండి ఒక సాధారణ స్థాయి నుండి ఆసియాకు ప్రముఖ వాతావరణ సూచన సంస్థగా మారింది. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, ఐఎండి వాతావరణ శాస్త్రాలు, కమ్యూనికేషన్, శాస్త్రీయ ఆవిష్కరణలలో గణనీయమైన పురోగతిని సాధించింది. భారత అంతరిక్ష సంస్థ ఇస్రో స్థాపించబడినప్పుడు, దానితో సహకరించిన మొదటి వాటిలో వాతావరణ శాఖ ఒకటి. 24 గంటల వాతావరణ పర్యవేక్షణ మరియు తుఫాను హెచ్చరికల కోసం తన సొంత భూస్థిర ఉపగ్రహం ఎటోయిను ప్రయోగించిన మొదటి అభివృద్ధి చెందుతున్న దేశంగా భారతదేశం నిలిచింది. కాబట్టే భారత వాతావరణ శాఖ 150వ వార్షికోత్సవాన్ని అఖండ భారత్ ఆశకు వేదిక చేసినట్లు కనిపిస్తోంది. ఇటీవల? ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో కూడా అఖండ భారత్ అంశం చర్చకు దారి తీసింది. కొత్త పార్లమెంట్ భవనంలోని ఓ గోడపై ఉన్న మ్యాప్ శతాబ్దాలకు ముందు ఉన్న భారతదేశాన్ని సూచించే విధంగా రూపొందించారు. అందులో ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న తక్షశిల, మరికొన్ని రాజ్యాలు కూడా ఉన్నాయి. ఈ మ్యాప్‌ని ట్విట్టర్‌లో షేర్ చేసిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి.. 'సంకల్పం సుస్పష్టం.. అఖండ భారత్' అంటూ ట్వీట్ చేశారు. ప్రాచీన యుగాలలో భారతీయ ప్రభావాన్ని చిత్రించాలనే ఉద్దేశంతో? వాయువ్య ప్రాంతంలోని ప్రస్తుత అఫ్గనిస్థాన్ నుంచి ఆగ్నేయ ఆసియా వరకు విస్తరించిని అఖండ భారత్ చిత్రాన్ని చెక్కారు.

## జక్కంపూడి అయ్యప్పస్వామి మకర జ్యోతి దర్శనం

అమరావతి ఆంధ్రా శబరిమల గా పేరు గాంచిన జక్కంపూడి అయప్ప ఆలయంలో విశేష పూజలు జరిగాయి. మకర జ్యోతి దర్శనం కోసం భక్తులు వందల సంఖ్యలో తరలి వచ్చారు. దేశంలో ఒక్క కేరళ లో శబరిమలై మాత్రమే జ్యోతి దర్శనము జరుగుతుంది. కానీ ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కృష్ణా జిల్లా జక్కంపూడి లో వెలసిన అయ్యప్పస్వామి మకర జ్యోతి దర్శనం ను దర్శంచడానికి భక్తులు వచ్చారు. వివిధ రకాల పుష్పాల తో అయ్యప్ప కు అభిషేకం నిర్వహించారు. ఆలయానికి అభిముఖంగా ఉన్న కొండ పై నుంచి జ్యోతి దర్శనం జరిగింది. మకర జ్యోతి దర్శనం సమయంలో భక్తుల అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. శబరిమల ఆలయ నమూనా, కొలతలతో జక్కంపూడి అయ్యప్ప ఆలయం నిర్మాణం జరిగింది. మకర జ్యోతి దర్శనం కూడా శబరిమలలో తరహాలో ఇక్కడా కొండ పై నుంచి జ్యోతి దర్శనం ఇక్కడ ప్రత్యేకత

## సంక్రాంతి ముసుగులో కేసినోల హల్ చల్ భీమవరంలో కేసినో నిర్వహణ చర్చనీయాంశమయింది.

భీమవరంలో విచ్చలవిడిగా కేసినోలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాల ముసుగులో భారీ స్థాయిలో జూదం. అసోం, మేఘాలయ తదితర ఈశాన్య రాష్ట్రాల యువతీ, యువకులను తీసుకు వచ్చి కేసినోలను నిర్వహిచారు. పాలక పక్ష పార్టీ నేతలే వీటిని నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపణ.

# బీబీనగర్ ఎయిమ్స్ లో హెచ్ఎంపీవీ వైరల్ డయాగ్నస్టిక్ రీసెర్చ్ లాబోరేటరీ

హైదరాబాద్, **ప్రజాబలం ప్రతినిధి**జనవరి 15, : కొవిడ్ తర్వాత చైనాలో పుట్టుకొచ్చిన హెచ్ఎంపీవీ కేసులు.. అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. పొరుగునే ఉన్న భారత్ ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. కొవిడ్ సమయంలోని అనుభవాలతో ముందస్తు జాగ్రత్తగా వైద్యారోగ్య శాఖ అనేక ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా.. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అనుమానిత హెచ్ఎంపీవీ కేసుల్ని పరిశీలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది ఇందులో భాగంగా తెలంగాణలోనూ హెచ్ఎంపీవీ పరీక్షలు జరిపేందుకు అవకాశం కల్పించిన కేంద్రం.. యాదాద్రి భువనగిరిలోని బీబీనగర్ ఎయిమ్స్ లో ఈ మేరకు ఏర్పాట్లు చేసింది.రాష్ట్రంలో హెచ్ఎంపీవీ అనుమానిత కేసులను గుర్తిస్తే బీబీనగర్ ఏయిమ్స్ ఆస్పత్రిలోని వైరల్ డయాగ్నస్టిక్ రీసెర్చ్ లాబోరేటరీలో పరీక్షించనున్నారు. కోవిడ్ తో పోలిస్తే హెచ్ఎంపీవీ వైరస్ కేసులు ప్రస్తుతానికి భారత్ లో తక్కువగానే నమోదవుతున్నాయి. అందులోనూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కేసుల సంఖ్య మరీ తక్కువగా ఉంది. దీంతో.. ఊపిరి పీల్చుకుంటున్న రాష్ట్ర వైద్యాధికారులు.. ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ప్రయోగశాల ఏర్పాటు కోసం కేంద్రాన్ని అభ్యర్థించారు. కాగా.. ఈ ప్రయోగశాలలో ఇప్పటి వరకు పది నమూనాలను పరీక్షించగా అన్ని నెగిటివ్ వచ్చినట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి ఇటీవల దేశవ్యాప్తంగా అక్కడక్కడా నమోదవుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో కేసులు లేకపోవడం ఉపశమనం కలిగించే అంశమని అంటున్నారుహెచ్ఎంపీవీ పరీక్షల కోసం భారత వైద్య పరిశోధన మండలి ? ఐసిఎంఆర్ దేశవ్యాప్తంగా 41 వైరాలజీ ప్రయోగశాలలో నమూనాలను పరీక్షించేందుకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అందులో.. తెలంగాణ రాష్ట్రంలో హెచ్ఎంపీవీ అనుమానిత కేసులను బీబీనగర్ ఎయిమ్స్ కు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర వైద్యారోగ్య సూచించింది. వీఆర్డీఎల్ మోడల్ అధికారిగా డాక్టర్ రాహుల్ నారంగ నియమితులయ్యారు.జలుబు, దగ్గు, తుమ్ములు, గొంతు నొప్పి ఉన్న వారందరికీ హెచ్ఎంపీవీ వైద్య పరీక్షలు చేయటం వీలయ్యే పని కాదని అధికారులు అంటున్నారు. అందుకోసమే ఇన్ఫ్లూయంజా, ఆర్ఎస్వీ(రెస్పిరేటరీ సింక్రిటియల్ వైరస్), సార్స్ కోవ్-2 పరీక్షల్లో నెగెటివ్ వస్తేనే హెచ్ఎంపీవీ పరీక్ష నిర్వహించనున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అనుమానాలు ఉన్న నమూనాలను ఎయిమ్స్ తీసుకువచ్చి ఇక్కడ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో పాజిటివ్ వస్తే ఉన్నతాధికారులకు నివేదించి, బాధ్యతలకు వైద్య సహాయం అందించనున్నారు. ఈ మేరకు బీబీనగర్ ఎయిమ్స్ లో పరీక్షా కిట్లు, ఇతర సామాగ్రిని సిద్ధంగా ఉంచినట్లు అధికారులు

# హర్యానా అధ్యక్షుడిపై ఆరోపణలు

ఛండీఘఢ్, జనవరి 15, హర్యానా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ లాల్ బడోలీపై ఓ మహిళ సంచలన ఆరోపణ చేసింది. ప్రముఖ గాయకుడు రాకీ మిట్టల్‌తో కలిసి తనపై అఘాయిత్యానికి పాల్పడ్డారని పేర్కొంది. ఈమేరకు హిమాచల్ ప్రదేశ్‌లోని కసౌలీ పోలీస్ స్టేషన్‌లో వారిద్దరిపై అత్యాచారం కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్ ప్రకారం, అత్యాచార ఘటన జూలై 7, 2023న జరగగా, ఎఫ్ఐఆర్ డిసెంబర్ 13, 2024న నమోదైంది.కసౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో, జూలై 3, 2023న ఇద్దరు స్నేహితులతో కలిసి హిమాచల్‌ను సందర్శించడానికి వచ్చినట్లు మహిళ ఫిర్యాదులో పేర్కొంది. ఆమె బస చేసిన హోటల్‌లో మోహన్ లాల్ బడోలీ, రాకీ మిట్టల్ కూడా ఉన్నారు. సాయంత్రం 7 గంటలకు బయటకు వెళు తుండగా, మోహన్ లాల్ బడోలీ తనను తాను గొప్ప రాజకీయ నాయకుడిగా, రాకీ మిట్టల్ గొప్ప గాయకుడిగా పేర్కొన్నారు. అనంతరం మహిళలిద్దరినీ తన గదిలోకి తీసుకెళ్లి మద్యం తాగించారని మహిళ ఆరోపించింది.బడోలి, మిట్టల్ కూడా తన అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలు తీశారని ఆ మహిళ ఆరోపించింది. అలాగే బయటకు వెళ్లేటప్పుడు నోరు విప్పితే చంపేస్తామని, ఈ ఫొటోలు, వీడియోలు వైరల్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని సదరు మహిళ పేర్కొంది. అనంతరం మద్యం తాగించి అఘాయిత్యానికి పాల్పడ్డట్లు తెలిపింది. మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హిమాచల్ పోలీసులు మోహన్ లాల్ బడోలి, రాకీ మిట్టల్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ విషయంలో మోహన్ లాల్ బడోలీ, రాకీ మిట్టల్ స్పందించలేదు. కాగా, ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని, విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.మోహన్ లాల్ బడోలి హర్యానా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గతంలో సోనిపట్ జిల్లా రాయ్ స్థానం నుండి బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోహన్ లాల్ బడోలీకి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. అతని నాయకత్వంలో, ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, బీజేపీ మూడవసారి హర్యానాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత మోహన్ లాల్ బడోలీ కూడా చాలా ప్రశంసలు పొందారు. రాష్ట్ర అధ్యక్షుడిగా మోహన్ లాల్ బడోలీ పదవీకాలం మరోసారి పొడిగిస్తారని భావించారు. కానీ అత్యాచారం వంటి తీవ్రమైన ఆరోపణలతో, అతని ఇమేజ్ ఇప్పుడు పెద్ద దెబ్బ తగిలింది. ఇక, రాకీ మిట్టల్ గాయకుడు, నటుడు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు, రాకీ మిట్టల్ కాంగ్రెస్ గూటికి చేరారు. ఆ తర్వాత హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో రాకీ మిట్టల్ కాంగ్రెస్ నేతల తరఫున ప్రచారం చేశారు.

# కుంభమేళలో పోటెత్తిన భక్తజనం

అలహాబాద్, జనవరి 15,ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా నాల్గవ రోజుకు చేరుకుంది. ఈ మహాకుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు మూడో రోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది.ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా-యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు. మకర సంక్రాంతి రోజున అంటే జనవరి 14నాడు 3.5 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంఖ్య నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ప్రపంచంలోని 234 దేశాల్లో కేవలం 45 దేశాల్లో మాత్రమే 3.4 కోట్లకు పైగా జనాభా ఉంది.అంటే 189 దేశాల జనాభా కంటే పెద్ద జనసమూహం ఒకేసారి సామూహిక స్నానానికి సంగం నగరికి చేరుకుంది. ఇది దేవుని పట్ల ప్రజలకు ఉన్న నిజమైన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మకర సంక్రాంతి రోజున, భక్తులు గంగలో స్నానమాచరించిన వెంటనే, కుంభం నుండి అమృతం చిందినట్లు త్రివేణి సంగమం చుక్కలు చిమ్మడం ప్రారంభించాయి. వివిధ అఘోరాలకు చెందిన సాధువులు మంగళవారం మహాకుంభంలో మొదటి 'అమృత స్నాన్' తీసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంగమం వద్ద జనం భారీగా తరలివచ్చారు.మహా కుంభ్‌లోని చాలా అఘోరాలకు బూడిద ధరించిన నాగ సాధువులు నాయకత్వం వహించారు. వారు తమ క్రమశిక్షణ, సాంప్రదాయ ఆయుధాలపై పట్టుతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. నైపుణ్యంతో ఈటెలు, కత్తులు పట్టుకోవడం నుండి ఉద్వేగభరితంగా డ్రమ్ములు వాయించడం వరకు, వారి ప్రదర్శనలు పురాతన సంప్రదాయాల ఉత్సాహభరితమైన వేడుక అని అధికారిక ప్రకటన తెలిపింది.మహాకుంభ్‌లో పురుష నాగ సాధువులే కాకుండా, పెద్ద సంఖ్యలో మహిళా నాగ సన్యాసులు కూడా అమృత స్నానం అచరించారు. మహా కుంభం మొదటి ప్రధాన స్నానం సోమవారం 'పౌష్ పూర్ణిమ' సందర్భంగా జరిగింది. అయితే అఘోరాలు, హిందూ మతాల సభ్యులు మకర సంక్రాంతి రోజున వారి మొదటి స్నానం చేశారు.శ్రీ పంచాయతీ అఘోరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఘోరా మొదట 'అమృత స్నాన్' తీసుకున్నారు. మహాకుంభ్‌లో వేలాది మంది అఘోరాలు పాల్గొంటున్నారు. అమృత స్నాన్ సందర్భంగా హెలికాప్టర్ నుంచి భక్తులపై గులాబీ రేకుల వర్షం కురిపించారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి పూర్ణ కుంభం నిర్వహిస్తారు. అయితే 12 పూర్ణ కుంభాల తర్వాత 144 సంవత్సరాలకు ఒకసారి మహాకుంభం జరుగుతుందని మహానిర్వాణి అఖారాకు చెందిన మహామండలేశ్వర చేతన్‌గిరి మహారాజ్ అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం భక్తులకు అరుదైన వరం. 68 మంది మహామండలేశ్వరులు, మహానిర్వాణి అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు అమృత స్నానంలో పాల్గొన్నారు.35 మంది మహామండలేశ్వరులు, నిరంజని అఘోరాకు చెందిన వేలాది మంది నాగ సాధువులు అమృత స్నాన్‌లో పాల్గొన్నారు. ఇది కాకుండా, జునా అఘోరా, ఆవాహన్ అఘోరా, పంచాగ్ని అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు కూడా అమృత్‌లో స్నానం చేశారు. ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద గిరి నేతృత్వంలోని కిన్నార్ అఘోరా సభ్యులు కూడా జునా అఘోరాతో పాటు పవిత్ర స్నానమాచరించారు. పెద్ద రథంలో ఘాట్ వద్దకు చేరుకున్న నాగ సాధువుల బృందం అనుసరించింది.నాగ సాధువులు ఈటెలు, త్రిశూలాలను ధరించి, వారి శరీరాలపై బూడిద పూసుకుని, కొన్ని గుర్రాలతో ఊరేగింపుగా రాజ స్నానానికి బయలుదేరారు. జుట్టులో పువ్వులు, మెడలో దండ, చేతిలో త్రిశూలంతో మహాకుంభానికి ఆధ్యాత్మిక వైభవాన్ని జోడించింది

# నాచారం పారిశ్రామిక వాడలో అగ్ని ప్రమాదం

## మేడ్చల్ నాచారం పారిశ్రామిక వాడలో అగ్ని ప్రమాదం

**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి**నాచారం పీఎస్ పరిధి మల్లాపూర్ డివిజన్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.. త్రిషాల ల్యామినిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించింది.. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపుచేశారు.. ఈ అగ్ని ప్రమాద సమయంలో కార్మికులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో స్తానికులు భయభ్రాంతులకు గురైయారు. అగ్నిమాపక సిబ్బంది సకాలనికి చేరుకోవడంతో మంటలు చల్లారాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు,పరిశ్రమలో ఆస్తి నష్టం పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్ఆరు.

# 150 శాతం పెరిగిన విమానయానం

అలహాబాద్, జనవరి15, ప్రయాగ్‌రాజ్ ఇప్పుడు ప్రత్యక్ష.. వన్-హాప్ విమానాల ద్వారా 20కి పైగా గమ్యస్థానాలకు కనెక్ట్ చేశారు. గత కుంభ్ సమయంలో కేవలం ఒక (ఢిల్లీ)తో పోలిస్తే, ఈ సంవత్సరం మేళాకు యాత్రికులు, ఇతర పర్యాటకులను చేర్చడంలో విమానయానం కీలక పాత్ర పోషిస్తోందని ఈక్సిగో గ్రూప్ సీఈవో అలోకే బాజ్‌పాయ్ చెప్పారు.. ఇక్సిగోలో విమాన బుకింగ్‌లలో నగరం సంవత్సరానికి 162 శాతం పెరుగుదల నమోదు చేయడంలో ఆశ్చర్యం లేదన్నారు.

వారణాసి, లక్నో వంటి సమీప విమానాశ్రయాలు బుకింగ్‌లలో వరుసగా 127. 42 శాతం వృద్ధిని సాధించాయి.ఈ మహాకుంభ్ ప్రారంభ ? ముగింపు వారాల్లో ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందని మేక్ మై ట్రిప్ సహ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈవో రాజేష్ మాగో తెలిపారు. ప్రయాగ్‌రాజ్ కోసం శోధనలు సంవత్సరానికి 23 రెట్లు పెరిగినట్లు తెలిపారు.కోవిడ్ పూర్వ స్థాయిల కంటే తక్కువగా ఉన్న సమయంలో మహా కుంభ్ విదేశీ పర్యాటకుల రాకపోకలను పెంచుతుందని భావిస్తున్నారు.ఈ కుంభ్‌లో విదేశీ పర్యాటకుల సంఖ్య మునుపటి వాటి కంటే చాలా ఎక్కువగా ఉందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహ్రా పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ టూరిజం శాఖ చేపట్టిన భారీ ప్రచార కార్యక్రమం సత్ఫలితానిస్తుందన్నారు.విమానాలతో పాటు రైళ్లు కూడా మహా కుంభానికి వెళ్లే పర్యాటకులతో రద్దీగా ఉన్నాయి."ప్రయాగ్‌రాజ్ కోసం రైలు బుకింగ్‌లు సంవత్సరానికి 187 శాతం పెరిగాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, బుకింగ్‌లలో 57 శాతం సోలో ట్రావెలర్లు, 39 శాతం మహిళలు ఉన్నారు. గ్రూప్ బుకింగ్‌లు 43 శాతం ఉన్నాయి," అని ఇక్సిగో ట్రైన్స్,సీఈవో దినేష్ కుమార్ కోథా తెలిపారు.ప్రధాన మెట్రో నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్, చుట్టుపక్కల విమానాశ్రయాలకు వన్-వే విమాన ఛార్జీలు 30 రోజుల ముందుగా బుక్ చేసుకుంటే సగటున రూ. 7,000-10,000 మధ్య ఉంటుంది. అయితే, భోపాల్-ప్రయాగ్‌రాజ్ వంటి కొన్ని రూట్‌లలో అత్యధిక డిమాండ్.. పరిమిత విమాన లభ్యత కారణంగా ఛార్జీలు రూ. 17,000 వన్-వేకి పెరిగాయి.పవిత్ర స్నానం తేదీల కంటే ముందు ప్రయాణానికి ఛార్జీలు కూడా ఎక్కువగా ఉన్నాయి . ఉదాహరణకు, ఈక్సిగో ప్రకారం, ముంబై వంటి కీలకమైన మెట్రోల నుండి జనవరి 27న నాన్-స్టాప్ విమానాలకు వన్-వే రూ. 27,000. ప్లాట్‌ఫారమ్ మహా కుంభ్ కోసం మైక్రోసైట్‌ను కూడా ప్రారంభించింది.. ఇందులో ప్రయాణం, వసతి ఎంపికలు, భద్రతా చిట్కాలు, ఆచారాలు, కార్యకలాపాలు.. తదితర వివరాలు ఉన్నాయి.జైపూర్, బెంగళూరు, నాగ్‌పూర్, కొచ్చి, ముంబై వంటి నగరాల నుండి ప్రయాగ్‌రాజ్‌కి విమాన ఛార్జీలు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 3 రెట్లు పెరిగాయని క్లియర్‌ట్రిప్ చీఫ్ బిజినెస్ అండ్ గ్రోత్ ఆఫీసర్ అనుజ్ రాఠీ తెలిపారు.ఢిల్లీ-ప్రయాగ్‌రాజ్, ముంబై-వారణాసి కీలకమైన ఫీడర్ రూట్‌లలో ట్రాఫిక్ పెరుగుతోందని కాక్స్ ఌ కింగ్స్ ప్రెసిడెంట్ రామలింగం ఎస్ అన్నారు. అహ్మదాబాద్, పూణే వంటి టైర్ 2 నగరాల నుండి ఉత్తరప్రదేశ్‌లోని గమ్యస్థానాలకు అనుసంధానించే విమానాలు కూడా అధిక డిమాండ్ తో ధరలు పెరిగాయి. విమాన ఛార్జీలు మహా కుంభ తేదీలలో 70 శాతం పెరిగాయి.ఈ మహా కుంభ్ లో 2,000 టెంట్‌లతో కూడిన మినీ సిటీకి బలమైన డిమాండ్ కనిపిస్తోందని, భక్తులు పవిత్ర స్థలంలో దగ్గరగా లీనమయ్యే అనుభూతిని కోరుకుంటున్నారని మాగో చెప్పారు.గుడారాల విషయానికొస్తే, లగ్జరీ నుండి డార్మిటరీ వరకు విస్తృత ఎంపిక ఉంది. ప్రైవేట్ సంస్థలు, కార్పొరేట్లచే నిర్వహించబడే గుడారాలు, ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్) వంటి మతపరమైన సంస్థలు కూడా నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమానికి ముందే.. రోజుకు 1.5 నుండి 2 కోట్ల మంది సందర్శకులు వస్తారని అంచనా వేయడంతో, అనేక రకాల వసతి ఎంపికలను అందుబాటులోకి తెచ్చినట్లు పిట్టీ తెలిపారు. ఒక టెంట్‌కి రాత్రికి 12,500 నుంచి 50,000 రూపాయల వరకు ఖర్చవుతుందని కులకర్ణి సూచించారు.అల్టిమేట్ ట్రావెలింగ్ క్యాంప్ విలాసవంతమైన గుడారాల వంటి ప్రీమియం డిగ్‌లు, ఒక రాత్రికి రూ. 1 లక్ష ధరతో, రాచరికపు స్నానపు రోజులతో సహా కీలక తేదీల కోసం ఇప్పటికే పూర్తిగా బుక్ అయ్యాయి.. ఐఆర్సీటీసీ మహాకుంభ్ గ్రామ్, యూపిఎస్టీడీసీ టెంట్ కాలనీ వంటి ఇతర ఎంపికలు బేసిక్ నుండి డీలక్స్ వరకు వివిధ రకాల గదులను అందిస్తున్నాయి.. వీటి ధరలు రాత్రికి రూ. 1,500 నుండి రూ. 35,000 వరకు ఉంటాయని పిట్టీ చెప్పారు.

ఈ ప్రాంతంలోని లగ్జరీ హోటళ్లు రాత్రికి రూ. 11,000 నుండి రూ. 30,000 వరకు వసూలు చేస్తున్నాయి.. కొన్ని ప్రీమియం సంస్థలు రూ. 40,000 వరకు ఉన్నాయి.ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ప్రయాగ్‌రాజ్ హోటల్ బుకింగ్‌లలో 10 రెట్లు పెరిగింది.. ఇక జనవరి ? ఫిబ్రవరిలో జరిగే మహా కుంభ తేదీల సమయంలో హోటళ్లు ఇప్పటికే 85 శాతానికి పైగా బుక్ అయ్యాయి.. జనవరి 13న ప్రారంభమైన మహా కుంభం ఫిబ్రవరి 26 వరకు కొనసాగుతుంది. ప్రీమియం ? మిడ్-రేంజ్ హోటళ్లు నెలల ముందే పూర్తిగా బుక్ అయ్యాయి.

మిగిలిన వసతి గృహాలు కుంభం కాని నెలలతో పోలిస్తే 50-60 శాతం ధరలను పెంచుతున్నాయి. సమీప నగరాలు, వారణాసి, లక్నోలకు డిమాండ్ పెరుగుతోంది. అక్కడ, హోటళ్ల బుకింగ్‌లు 40-50 శాతం పెరిగాయి..45 రోజుల్లో సుమారు 40 కోట్ల మంది భక్తులు ప్రయాగ్రాజ్కు వస్తారని ప్రభుత్వ అంచనా వేసింది..ఈ నేపథ్యంలో పర్యాటక రంగం వృద్ధి మరింత పెరగనుంది.

# కౌశిక్ రెడ్డిని అలా వదిలేశారేంటీ...



కరీంనగర్,**ప్రజాబలం ప్రతినిధి** జనవరి 15,బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితులు తెస్తున్నారు. హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గం నుంచి తొలి సారి ఎన్నికయిన పాడి కౌశిక్ రెడ్డి ఆది నుంచి తలనొప్పులు తెచ్చిపెడుతున్నారు. వివాదాస్పద కామెంట్స్ చేయడమే కాకుండా దూకుడుగా వ్యవహరిస్తుండటం పార్టీకి ఒకరకంగా మైనస్ అనే చెప్పాలి. పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చారు. ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. మొన్నటి ఎన్నికల ప్రచారంలోనే పాడి కౌశిక్ రెడ్డి సంచలనం సృష్టించారు. తనను గెలిపించకుంటే కుటుంబ సభ్యులతో కలసి ఆత్మహత్యలు చేసుకుంటామని నియోజకవర్గ ప్రజలను ఎన్నికల సమయంలో బెదిరించారనే చెప్పాలి చివరకు ఎట్టకేలకు గెలిచినా బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడంతో ఆయన ఉత్త ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. అయితే గెలిచిన తర్వాత పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారినా పాడి కౌశిక్ రెడ్డి మాత్రం కారు పార్టీలోనే ప్రయాణిస్తున్నారు. అందరు ఎమ్మెల్యేల తీరు ఒకలా ఉంటే.. పాడి కౌశిక్ రెడ్డి తీరు మరొలా ఉంది. ఆయన ఎక్కడకు వెళ్లినా సమస్యే అవుతుంది. అసెంబ్లీ సమావేశాల్లోనూ పార్టీ తరుపున రెచ్చిపోవడం, స్పీకర్ తో చివాట్లు తినడం మామూలయిపోయింది. ఇక పార్టీ మారిన ఎమ్మెల్యేలపై పాడి కౌశిక్ రెడ్డి చేసే వ్యాఖ్యలు వారిని వ్యక్తిగతంగా ఇబ్బంది పెడుతున్నాయి. దీంతో వివాదం తీవ్రమై చివరకు కాంట్రవర్సీకి దారితీస్తుందనే చెప్పాలి. అనేక సార్లు వివాదాలకు కారణమైన పాడి కౌశిక్ రెడ్డిని మాత్రం కారు పార్టీ కంట్రోల్ చేయలేకపోతుందంటున్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కసారి గెలిస్తేనే ఇంత ఫైర్ చూపిస్తుంటే.. ఇక మరోసారి గెలిస్తే ఎలా ఉంటుందోనని ప్రజాప్రతినిధులు సయితం ముక్కున వేలేసుకుంటున్నారు.

సొంత పార్టీ నేతలు కూడా పాడి కౌశిక్ రెడ్డి యాటిట్యూడ్ ను తప్పుపడుతున్నారు. కేవలం కేసీఆర్, కేటీఆర్ ల వద్ద మన్ననలను పొందేందుకే అలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. తాజాగా కరీంనగర్ లోనూ హుజూరాబాద్ ఎమ్మెల్యే సంజయ్ పై ఆయన దూకుడుతో వ్యవహరించిన తీరుపై రాజకీయ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఇప్పటికైనా కౌశిక్ రెడ్డిని కంట్రోల్ పెట్టకుంటే పార్టీకి నష్టమే తప్ప లాభమంటూ ఏమీ ఉండదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# ఖాళీగా భాగ్యనగరం...

హైదరాబాద్, **ప్రజాబలం ప్రతినిధి**జనవరి 15 హైదరాబాద్ వీధులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. విద్య, ఉద్యోగ, వ్యాపారం కోసం భాగ్యనగరంలో నివాసం ఉంటున్నవారు సంక్రాంతి సందర్భాగా సొంతూళ్లకు వెళ్లారు. నిత్యం రద్దీగా ఉండే భాగ్యనగరం రోడ్లన్నీ ఖాళీగా మారాయి. సిటీ అంతా నిర్మానుష్యంగా మారింది. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు రద్దీగా మారాయి.హైదరాబాద్ వాసులు సొంతూళ్లు బాట పట్టారు. దీంతో నగరం నిర్మా నుష్యంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే హైటెక్‌సిటీ, మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. సాధారణ రోజుల్లో హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు తెలియనవి కాదు. సంక్రాంతి పండుగ, వరుస సెలవుల నేపథ్యంలో ప్రజలంతా తమ సొంతూళ్ల బాట పట్టారు. ఫలితంగా రద్దీగా ఉండే నగరం బోసిపోయింది.ఒక మోస్తరుగా జనసంచారం కనిపించినా ఆదివారం కావడంతో మిగిలిన వారు కూడా పల్లె బాట పట్టారు. నగరంలో నిత్యం కనిపించే ట్రాఫిక్ కష్టాలు.. ప్రస్తుతం విజయవాడకు వెళ్లే దారిలో టోల్ ప్లాజాల వద్ద కనిపిస్తున్నాయి. హైదరాబాద్- విజయవాడ 65వ జాతీయ రహదారిపై సంక్రాంతి వాహనాల రద్దీ కొనసాగుతోంది. పంతంగి, కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. రవాణా అధికారుల అంచనా ప్రకారం.. ఒక్కరోజే 5 లక్షల మంది హైదరాబాద్ నుంచి విజయవాడకు బయలుదేరారు.బస్సులు, ప్రైవేటు బస్సులు, రైళ్లు, విమానాల ద్వారా దాదాపు 2లక్షల మంది, మరో 2లక్షల మంది తమ సొంత వాహనాలు, క్యాబ్‌ల్లో వెళ్లారు. విపరీతమైన రద్దీ నేపథ్యంలో చిల్లకల్లు, కీసర టోల్‌ప్లాజాల వద్ద భారీ సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. వరుస సెలవులు రావడంతో ఉద్యోగులు, పిల్లలు అందరూ పండుగ సంబురాలను సొంతూరులో జరుపుకోవడానికి పల్లె బాట పట్టారుతీరిన బస్సులు, కిక్కిరిసిన ప్రయాణికులతో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. ఎంజీబీఎస్, జూబ్లీ బస్‌స్టేషన్లలో అడుగుతీసి అడుగుపెట్టలేని పరిస్థితి కనిపించింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు కూడా ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఇక ప్రైవేటు వాహనాలు, సొంత వాహనాల్లో పల్లెలకు పోయే ప్రయాణికులతో నగర శివార్లలోని రోడ్లన్నీ రద్దీగా మారాయి.ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బి, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల నుంచి టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాలు నెమ్మదించాయి. ట్రాఫిక్ సాఫీగా సాగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. చౌటుప్పల్, సూర్యాపేట పట్టణంలో ఎన్‌హెచ్-65పై ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది.ఏడాదితో పోల్చితే ఏపీ వైపు వెళ్లే వాహనాల సంఖ్య 30 శాతం పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పండుగ సందర్భంగా సికింద్రాబాద్ పరిసరాల నుంచి చర్లపల్లి టెర్మినల్‌కు వెళ్లి వచ్చేందుకు ఆర్టీసీ 146 సీటీ బస్సులను నడుపుతోంది.

# వేడెక్కిన ఉత్తర తెలంగాణ రాజకీయాలు

**అదిలాబాద్‌ప్రజాబలం ప్రతినిధి** జనవరి 15,ఉత్తర తెలంగాణలో త్వరలో పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది.

అభ్యర్థుల ఖరారుపై కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది. ఉత్తర తెలంగాణలో విజయంపై బీజేపీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయ హీటెక్కుతుంది. బీజేపీ అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంది. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలా? వద్దా అని మల్లగుల్లాలు పడుతుంది.

కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పదవీకాలం మార్చితో ముగుస్తుంది. అయితే మార్చిలోగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ బీఆర్ఎస్ కు సవాల్ విసిరింది.

బీజేపీ అభ్యర్థుల ప్రకటనతో కమలనాథులతో పాటు కాంగ్రెస్ బీఆర్ఎస్ లో కదలిక మొదలై ఎన్నికల రాజకీయంపై ఆసక్తికరమైన చర్చ సాగుతుంది. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ ల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. గత కొంతకాలంగా సుదీర్ఘ కసరత్తు చేస్తూ వచ్చిన బీజేపీ నాయకత్వం ఎట్టకేలకు అభ్యర్థిత్వాలను ప్రకటించింది. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంగారెడ్డి జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నేత అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యాసంస్థ అధినేత మల్క కొమురయ్య అభ్యర్థిత్వం ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. పండుగ ముందే అభ్యర్థులను ఖరారు చేసి పార్టీ శ్రేణుల్లో జోష్ ను నింపే ప్రయత్నం చేసింది. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో రెండు స్థానాలకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది. ఇక్కడ అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల్లో బీజేపీకి గట్టి పట్టు ఉండటం.. పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటం తమకు కలిసివస్తుందని బీజేపీ భావిస్తున్నది.

ఈ క్రమంలోనూ వ్యూహాత్మకంగా అభ్యర్థులను ఎంపిక చేసింది. రెడ్డి సామాజికవర్గం నుంచి ఒకరికి... బీసీ సామాజికవర్గం నుంచి మరొకరికి అవకాశం కల్పించడం ద్వారా సమతూకం పాటించేలా బీజేపీ నిర్ణయం తీసుకున్నదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

2019 నుంచి రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ పట్టును పెంచుకుంటూ వస్తుంది. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ లోక్ సభ నియోజకవర్గాల్లో ప్రస్తుతం బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తుంది. బీజేపీ ఎమ్మెల్యే స్థానాలు కూడా అధికంగా ఈ ప్రాంతంలో ఉండటం తమకు అనుకూలమని బీజేపీ అంచనా వేస్తూ అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి వ్యవహరించి ప్రకటన చేసిందని తెలుస్తోంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి మెదక్ జిల్లా సీనియర్ నేత సి. అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మెదక్ జిల్లా రామచంద్రపురం ప్రాంతానికి చెందిన అంజిరెడ్డి వ్యాపారవేత్త, ఉమ్మడి మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షునిగా పని చేశారు. అంజిరెడ్డి సతీమణి శ్రీమతి గోదావరి ప్రస్తుతం బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. అంజిరెడ్డి గత దశాబ్దాలుగా ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. పేదలకు విద్యావకాశాలను పెంపొందించడంతో పాటు గ్రామాల్లో తాగునీటిని అందించడానికి తన ట్రస్ట్ ద్వారా అంజిరెడ్డి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సుపరిచితులైన అంజిరెడ్డి అభ్యర్థిత్వం ఖరారు తమకు కలిసి వస్తుందనే ఆలోచనతోనే బీజేపీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని తెలుస్తోంది.

మంచిర్యాల జిల్లా నేత రఘునాథరావు, కరీంనగర్ జిల్లా సీనియర్ నేత పొల్సాని సుగుణాకర్ రావు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసే విషయంలో పార్టీ నాయకత్వం అన్ని కోణాల్లో ఆలోచన చేసి నిర్ణయం తీసుకున్నదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిత్వం ఖరారులో బీజేపీ నాయకత్వం అనూహ్య నిర్ణయం తీసుకున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెద్దపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, వ్యాపారవేత్త మల్క కొమురయ్యను ఎంపిక చేయడం వెనుక బీసీ సామాజిక వర్గమే కారణమని చెబుతున్నారు. మల్క కొమరయ్య స్వస్థలం పెద్దపల్లి, విద్యారంగ అభివృద్ధి కోసం తనవంతు కృషిగా పాఠశాలలను స్థాపించారు. నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో గణనీయమైన కృషి చేశారని పార్టీ భావిస్తోంది. పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్ లో విద్యాసంస్థలను స్థాపించారు. ప్రస్తుతం పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ హైదరాబాద్ చైర్మన్ గా ఉన్నారు. అకడమిక్ అడ్మినిస్ట్రేటర్, అధ్యాపకుడిగా గుర్తింపు ఉన్నది.

తనకున్న అపారమైన అనుభవంతో తెలంగాణలో విద్యా నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉన్నారు. గత ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి టికెట్టు ఆశించగా ఈటెల రాజేందర్ కు కేటాయించడంతో ఆయన విజయం కోసం తనవంతుగా కృషి చేశారు. పార్టీ పెద్దల వద్ద కూడా పరిచయాలు ఉండటం.. విద్యావేత్తగా ముద్రపడి ఉన్న నేపథ్యంలో బలమైన బీసీ సామాజికవర్గానికి చెందిన వారు కూడా. అధిష్టానవర్గం కొమురయ్య అభ్యర్థిత్వానికి సానుకూలంగా స్పందించిందని తెలుస్తోంది. బీజేపీ అభ్యర్థులను ఎంపిక చేయడంతో టిక్కెట్ ఆశించి భంగపడ్డ కమలనాధులు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. టికెట్ తమకే వస్తుందని కరీంనగర్ చెందిన బీజేపీ సీనియర్ నేత పోల్సాని సుగుణాకర్ రావు, మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రఘునాథ్ ప్రచారం కూడా సాగించారు. తీరా టైమ్ కు టికెట్ రాకపోవడంతో సుకుణాకర్ రావు పార్టీ పెద్దల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 45 ఏళ్లుగా బీజేపీ పార్టీలో కొనసాగుతున్న తనకు బహుమానం ఇదేనా అని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. బిజేపి లో ఉండడంతో ప్రాణహాని ఉన్నప్పటికీ భయపడకుండా వెనుకడు వేయకుండా కార్యకర్తలకు తోడుగా ముందుకెళ్ళానని, పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమానైనా విజయవంతంగా చేపట్టానని తెలిపారు. ఇతర పార్టీల నుంచి అవకాశాలు వచ్చిన సైద్ధాంతిక నిబద్ధతతో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇలాంటి సమయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. తనలాంటి వారిని విస్మరించి, పార్టీ బలోపేతమైన తర్వాత చేరిన వారికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడం బాధాకరమని సుగుణాకర్ రావు నిర్వేదం వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లోను ఇదే వైఖరి అవలంబించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పుడు అదే సంస్కృతిని మళ్లీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సైతం అవలంబించడం దురదృష్టకరమని వాపోయారు. ఈ విధమైన సంస్కృతి పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని సూచించారు. ఈ విషయంలో అధిష్టానం పునర్ ఆలోచించి తనకు టికెట్ కేటాయించాలని సుగుణాకర్ రావు విజ్ఞప్తి చేశారు. తిరిగి తనకు టికెట్ కేటాయిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి వస్తానని సుగుణాకర్ రావు స్పష్టం చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ముందే ప్రకటించాయి. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు కమలం పార్టీ ముందుగా అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్, బీఆర్ఎస్ కు సవాల్ విసిరింది. కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసే కసరత్తు చేస్తోంది. పట్టభద్రుల అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందరావు, ప్రసన్న హరికృష్ణ టికెట్ ఆశిస్తుండగా సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మరోమారు తమ అభ్యర్థిగా ఖరారు చేసి పార్టీ అధిష్ఠాన వర్గానికి నివేదించింది. అయితే కాంగ్రెస్ అధిష్టానం నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోవడంతో జీవన్ రెడ్డి పోటీలో ఉంటారా లేదా అన్నది అనుమానమేనని ప్రచారం జరుగుతోందిపరిణామాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మరింత ఒత్తిడిలో పడింది. బీఆర్ఎస్ నుంచి మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, డాక్టర్ బీఎన్.రావు, ట్రస్మా నాయకుడు యాదగిరి శేఖర్ రావు టికెట్ ఆశిస్తు ప్రచారం సాగిస్తున్నారు. బిఆర్ఎస్ అధిష్టానం మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎటువంటి ఆలోచన చేస్తున్నదో ఇటు పార్టీ నేతలకుగాని.. అటు కార్యకర్తలకు గాని అంతుబట్టడం లేదు. అసలు పోటీలో ఉంటామో లేదో కూడా తెలియకపోవడం పార్టీ వర్గాలను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. పార్టీ ముఖ్య నేత కేటీఆర్ కేసుల్లో ఇరుక్కోవడం.. కేసీఆర్ బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించి ప్రచార బాధ్యతలు తీసుకునే అవకాశం ఉందా అనే దానిపై కూడా ఆ పార్టీలో ఇప్పుడు చర్చ జరుగుతోంది. కేవలం పోటీకి బీఆర్ఎస్ విముఖత ప్రదర్శిస్తే పార్టీ మనుగడ ప్రమాదంలో పడే అవకాశం లేకపోలేదనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతున్నది. పార్టీ క్యాడర్ కూడా ఇటు కాంగ్రెస్.. అటు బీజేపీ వైపు చీలిపోయే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనిపై బీఆర్ఎస్ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

## కరీంనగర్ లో కాలువకు గండి..

కరీంనగర్, జనవరి 15,కరీంనగర్ జిల్లాలో నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతం అయింది. ఈనెల ఒకటి నుంచి సాగునీటిని విడుదల చేస్తున్న అధికారులు కాలువలపై పర్యవేక్షణ లేకుండా పోయింది. మిడ్ మానేర్ నుంచి రైట్ సైడ్ కెనాల్ కు 250 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆ నీరు తోటపల్లి రిజర్వాయర్ నుంచి మానకొండూర్ హుస్నాబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందుతుంది. తిమ్మాపూర్ మండలం పీచుపల్లి నుంచి మానకొండూరు మండలం చెంజర్ల వరకు ఉన్న ఉపకాలువకు నీటిని విడుదల చేశారు. మెట్టప్రాంతమైన చివరి ఆయకట్టు చెంజర్లకు సాగునీరు అందాలంటే కాస్త ఎక్కువ నీరు వదిలారు. దీంతో మన్నెంపల్లి వద్ద తెల్లవారుజామున వరద ఉధృతికి గండి పడింది. వెంటనే గ్రామస్థులు అధికారులకు సమాచారం అందించగా కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు.కాలువకు గండి పడంతో వరద నీరు మన్నెంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ముంచెత్తింది. పలు ఇళ్లలోకి వరద నీరు చేరింది. పండగ పూట పిండివంటలు చేసుకునేందుకు సిద్ధమైన ఎస్సీ కాలనీ వాసులు కాలువ నీరు ఇళ్లలోకి చేరడంతో సామాగ్రి తడిసి ముద్దయింది. పంట పొలాలు నీటమునగాయి. కాలువ గండితో పంట నష్టంతో పాటు ఇంట్లో సామాను తడిసి పండుగ పుట ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఎస్సీ కాలనీ వాసులతోపాటు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.మన్నెంపల్లి వద్ద కాలువకు గండి పడడం ఇది నాలుగోసారి. గతంలో గండి పడ్డప్పుడు గ్రామస్తుల ఆందోళనకు దిగి ఇక ముందు గండి పడకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా మట్టి పోసి వదిలేశారు. కాలువ పక్కన గుట్ట ఉండడంతో వరద నీరు పోయేందుకు అక్కడ డిపి ఏర్పాటు చేశారు. కాలువ లో వరద ఉధృతి ఎక్కువగా ఉండడం...మట్టితో పోసిన కట్ట కావడంతో గండి పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి కాంక్రీట్ తో కట్టను నిర్మించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం సీసీ తో కట్ట నిర్మించిన తర్వాతే కాలువకు నీటిని విడుదల చేయాలని మాజీ సర్పంచ్ అంజయ్య తో పాటు గ్రామస్తులు కోరుతున్నారుకాలువ గండిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా తీశారు. గ్రామస్తులకు ఫోన్ చేసి కాలువ గండితో ప్రజలు పడ్డ ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకుని సహాయక చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ గండి పడ్డ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. కాలువ గండితో వరద నీరు పోటెత్తి ఇళ్ళలోకి నీళ్ళు చేరిన బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సహాయక చర్యలు ముమ్మరం చేసి నష్టపోయిన వారికి తగిన పరిహారం చెల్లించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కి ఫోన్ చేసి కాలువ గండితో గ్రామస్తులు రైతుల ఇబ్బందులు పడకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి సంజయ్ కోరారు. కాలువకు నీటిని నిలిపి వేసిన ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తు పనుల్లో నిమగ్నమయ్యారు.

## దుర్గం చెరువు 4 నెలల్లో శాశ్వత పరిష్కారం

హైదరాబాద్, జనవరి 15, దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ విషయంలో వివాదాలకు ఆస్కారం లేకుండా 4 నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. హైడ్రా కార్యాలయంలో దుర్గం చెరువు పరిసరవాసులతో ఆయన సమావేశమయ్యారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ విషయంలో వివాదాలకు ఆస్కారం లేకుండా చూస్తామన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణలో సంబంధిత ప్రభుత్వ శాఖలతో పాటు.. ఐఐటీ, బిట్స్‌పిలానీ, జేఎన్‌టీయూ వంటి విద్యా సంస్థల ఇంజినీర్లను కూడా భాగస్వామ్యం చేస్తామని తెలిపారు.

నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ ఆర్ ఎస్సీ), సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, హెచ్ ఎండీఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి సమస్యకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.ఎన్ఆర్ఎస్సీ శాటిలైట్ ఇమేజీలను, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసిన తర్వాత తుది నివేదికను రూపొందిస్తామని రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి గతంలో హెచ్ ఎం డీఏ ఇచ్చిన ప్రిలిమనరీ నోటిఫికేషన్‌పై పరిసరప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను రంగనాథ్ పరిశీలించారు. ఆ తర్వాత నివాసితుల వాదనలను రికార్డు చేశారుఈ కార్యక్రమంలో మొత్తం 6 కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి వద్ద ఉన్న సమాచారాన్ని లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మెన్ గా ఉన్న రంగనాథ్ కు అందజేశారు. ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి అభ్యంతరాలను అందజేశారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించి 25 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరారు. 25 ఏళ్ల కాలంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఏనాడూ తమ వాదనలు ఇలా బహిరంగంగా వినలేదని చెప్పుకొచ్చారు. తమను హైడ్రా ప్రధాన కార్యాలయానికి పిలిపించి ఎఫ్‌టీఎల్ అంశంలో తమ అభ్యంతరాలను విని పరిష్కార మార్గాలు కనుక్కొంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.కాలంలో ఎఫ్‌టీఎల్ పైన ఒక్కో విభాగం ఒక్కో లెక్క చెబుతోంది. మిగతా చోట్ల చెరువులు మాయం అయితే.. ఇక్కడ ఈ చెరువు ఎఫ్‌టీఎల్ పెరుగుతూ వస్తోంది.

వాస్తవానికి 65.12 ఎకరాలు కాగా.. ఇప్పుడు ఒక్కో శాఖ ఒక్కో లెక్క చెబుతోంది. సామాజిక మాధ్యమాలు, కొన్ని మీడియా సంస్థలు తమను కబ్జాదారులుగా చూపెడుతున్నార?" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఖాళీగా ఉన్న స్థలాల్లో ఇల్లు కట్టుకోలేకపోతున్నామని? అలాగే అవసరాలకు తమ ఇంటిని అమ్మలేకపోతున్నామని పలువురు ఫిర్యాదు చేశారు."2000 సంవత్సరంలో భారీ వర్షాలకు చెరువు నిండి.. చుట్టు పరిసర ప్రాంతాల్లో వరద నీరు నిలిచింది. దానిని పరిగణలోకి తీసుకునే ఎఫ్‌టీఎల్ అంటున్నార?.

అప్పటి నుంచి వివాదం నెలకొంది. ఎఫ్‌టీఎల్ నిర్ధారించినప్పుడు తమ వాదనలను పరిగణలోకి తీసుకోవాలి" అని కాలనీ వాసులు కోరారు.అందరి వాదనలను పరిగణనలోకి తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. శాస్త్రీయ పద్ధతులు పాటించి ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ధారిస్తామన్నారు. లేక్ మేమోయిూస్, గ్రామ రికార్డులు సర్వే నంబర్ల ఆధారంగా ఎవరూ ప్రశ్నించడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## వ్యూహాలు... ప్రతి వ్యూహాలు

హైదరాబాద్, జనవరి 15, తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఆధిపత్య పోరు ఆగడం లేదు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడినా.. ఆ పార్టీ వ్యూహాల ముందు.. అధికార కాంగ్రెస్ ప్లాన్స్ ఫెయిల్ అవుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును జైలుకు పంపాలన్న రేవంత్‌రెడ్డి ఎత్తులు ఫలించకపోగా, చోటామోటా నాయకులను కూడా జైల్లో పెట్టలేకపోతున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఎత్తులు.. ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాల ముందు చిత్తవుతున్నాయి. తెలంగాణను పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటి నుంచి ఆరోపిస్తూనే ఉన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. సీఎంగా ఉన్నారు. కానీ, గత పాలకులు చేసిన ఒక్క అవినీతిని కూడా నిరూపించలేకపోతున్నారు. కాళేశ్వరం, విద్యుత్‌కొనుగోళ్ల ఒప్పందాలపై వేసిన కమిషన్ల విచారణ కొనసా?.గుతోంది. ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొలిక్కి రాలేదు. ఫార్ములా ఈ కార్ రేసులో అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధులు కేటాయించడం వ్యవహారంలో కేసు నమోదు.. ధరణిలో అక్రమాలు, గొర్రెల పంపిణీ పథకం, మిషన్ భగీరథలో అక్రమాలు ఇలా చాలా అంశాలు ఉన్నాయి. కానీ, ఇప్పటి వరకు ఒక్క అవినీతిని కూడా రేవంత్ సర్కార్ నిరూపించలేకపోయిందిఇదిలా ఉంటే.. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. బీఆర్ఎస్ నేతలు తామే అధికారంలో ఉన్నట్లు ప్రభుత్వంపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరే సీఎం రేవంత్‌రెడ్డితోపాటు, ఆయన క్యాబినెట్‌లోని 10 మందిని ముప్పు తిప్పలు పెడుతున్నారు. బీఆర్ఎస్ విమర్శలు, ఆరోపణలను మంత్రులు, ఎమ్మెల్యేలు తిప్పికొట్టడంలో విఫలమవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నేతల దూకుడు కొనసాగుతోంది. కేటీఆర్, హరీశ్‌రావులకు తోడు.. ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ తోడవడంతో అధికార పార్టీపై విమర్శల దాడి కొనసాగుతోంది. ఇక సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు కనీసం సీఎంగా చూడడం లేదు. నోటికి ఎంత వస్తే అంత మాట అనేస్తున్నారు. అయినా ఏమి చేయలేని పరస్థితిలో అధికార పార్టీ నేతలు ఉన్నారు. అప్పుడప్పుడు కేసులు పెడుతున్నా.. అరెస్టులు చేస్తున్నా.. అవన్నీ మొక్కుబడిగానే మారుతున్నాయి. బీఆర్ఎస్ నేతలను కంట్రోల్ చేయలేకపోతున్నాయి. లగచర్ల కేసులో పట్నం మహేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన 20 రోజులకే బెయిల్ వచ్చింది. ఇక పాడి కౌశిక్‌రెడ్డిపై ఇప్పటికే పలు కేసులు పెట్టారు. అరెస్టు చేసిన ఒకటి రెండు రోజులకు మించి జైల్లో పెట్టలేకపోతున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై అధికారిక కార్యక్రమంలో కొట్టేంత పని చేసినా.. అధికార పార్టీ ఏమీ చేయలేని పరిస్థితిలో ఉంది. మూడు కేసులు పెట్టి అరెస్టు చేసినా.. వెంటనే బెయిల్ వచ్చేసింది. కౌశిక్‌రెడ్డిని ఈసారి ఎలాగైనా జైల్లో పెట్టాలని రేవంత్ సర్కార్ ప్లాన్ చేసింది. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుల ఎందుటే పాడి కౌశిక్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యేను కొట్టినంత పనిచేశాడు. అయినా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. మంత్రులు ముగ్గురితో కేసులు పెట్టించినా.. సెలవు రోజు చూసి అరెస్టు చేసినా.. కనీసం ఒక్క రోజు కూడా జైల్లో ఉంచలేకపోయారు. దీంతో అధికార పార్టీలో సమన్వయలోపం.. అధికారులు అధికారులు, పోలీసులు అధికార పార్టీకి సహకరించడం లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎట్టకేలకు తీరిన పసుపుబోర్డు కల

నిజామాబాద్, జనవరి 15, నిజామాబాద్ పసుపు రైతులు చిరకాల ఆకాంక్ష నెరవేరింది. వారి పోరాటానికి ఫలితం దక్కింది. తతాము పండించే పంటకు మద్దతు ధర దక్కాలంటే.. పసుపు బోర్డు కావాలని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బోర్డు ప్రకటించిన కేంద్రం సంక్రాంతి రోజు రైతుల కల నెరవేర్చింది.నిజామాబాద్ అంటే తెలుగు రాష్ట్రాల రైతులకు గుర్తుకు వచ్చేది పచ్చ బంగారం(పసుపు పంట). మద్దతు ధర కోసం నిజాబాబాద్ పసుపు రైతులు దశాబ్దాలుగా పోరాటం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుచేస్తే తమ కష్టాలు తీరుతాయని ఉద్యమించారు. ఈ అంశం ఎన్నికల హామీగా కూడా మారిపోయింది. తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల కవితను ఒకసారి ఎంపీగా గెలిపించింది పసుపు రైతులే. తర్వాత ఓడిపోవడానికి కారణం కూడా పసుపు రైతులే. తనను గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తానని బాండ్ రాసి ఇచ్చిన ధర్మపురి అరవింద్ ఆలస్యంగా అయినా సాధించారు. దీంతో మరోసారి అదే రైతులు ఎంపీగా గెలిపించారు. దీంతో గెలిచినా ఆరు నెలలల్లోనే పసుపు బోర్డును ఏర్పాటు చేయించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని 2025, జనవరి 14న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించారు. ఆయన వెంట ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా ఉన్నారు. మోదీ ఆశీర్వాదంతో నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటైందని తెలిపారు. ఇక పసుపు బోర్డు తొలి జైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు కేంద్రం జనవరి 13న ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారు. గంగారెడ్డి నిజామాబాద్ జిల్లా అంకాపూర్ రైతు. బోర్డు ఏర్పాటు చేసిన జిల్లా రైతుకే కేంద్రం తొలి చైర్మన్‌గా అవకాశం కల్పించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిగ్రీ వరకు చదువుకున్న గంగారెడ్డి తొలుత ఆర్ఎస్ఎస్‌లో పనిచేశారు. 1991 నుంచి 1993 వరకు అంకాపూర్ గ్రామకమిటీ అధ్యక్షుడిగా, 1993 నుంచి 1997 వరకు బీజేపీ ఆర్మూర్ మండల అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడిగా, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. బీజేపీ నిజాబాబాద్ జిల్లా కార్యదర్శిగా, రెండుసార్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2020 నుంచి బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు.ఇదిలా ఉంటే పసుపు బోర్డును 2023 అక్టోబర్ 1న మహబూబ్‌నగర్ బహిరంగ సభలో ప్రధాని మోదీప్రకటించారు. అక్టోబర్ 4న కేంద్ర వాణిజ్య శాఖ గెజిట్ జారీ చేసింది. అయితే ప్రధాన బోర్డు కార్యాలయం ఎక్కడ ఏర్పాటు చేసేది పేర్కొనలేదు. తాజాగా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. రైతుల కల నెరవేర్చింది. ఈ బోర్డు కోసం 2019 లోక్‌సభ ఎన్నికల్లో 176 మంది రైతులు నామినేషన్లు వేసి దేశం దృష్టిని ఆకర్షించారు. దీంతో ఆ ఎన్నికల్లో ఈసీ ఒక్కో పోలింగ్ బూత్‌లో 12 ఈవీఎంలు ఉపయోగించింది. ఇక ప్రధాని మోదీ పోటీచేసిన వారణాసిలో కూడా 30 మంది పసుపు రైతులు నామినేషన్ వేశారు.

# సినిమా



## మహిళా కమిషన్ నోటీసులు




దర్శకుడు త్రినాథరావు పేరు నిన్న రాత్రి నుంచి సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. తన కొత్త చిత్రం 'మజాకా' టీజర్ లాంచ్ కార్యక్రమంలో ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలే అందుక్కారణం. ఈ చిత్రంలో కీలక పాత్ర చేసిన 'మన్మథుడు' ఫేమ్ అన్షు ఫిజిక్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అన్షు ఒకప్పటితో పోలిస్తే సన్నబడిందని చెబుతూ.. ఇలా ఉంటే తెలుగులో కుదరదని, బరువు పెరగాలని పేర్కొంటూ సైజులు పెరగాలి అనే కామెంట్ చేయడంతో ఆయన తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ రోజు ఉదయానికి వ్యవహారం చాలా పెద్దదైపోయింది. త్రినాథరావు బాగా అన్ పాపులర్ అయిపోయారు. వ్యవహారం మహిళా కమిషన్ వరకు వెళ్లిపోయింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మహిళా కమిషన్.. త్రినాథరావుకు నోటీసులు ఇచ్చింది.వ్యవహారం తీవ్రతను అర్థం చేసుకున్న త్రినాథరావు ఆలస్యం చేయకుండా క్షమాపణలు చెప్పేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో రిలీజ్ చేశారు. అన్షుతో పాటు నా వ్యాఖ్యల వల్ల బాధ పడ్డ మహిళలు అందరికీ క్షమాపణలు తెలియజేస్తున్నా. నా ఉద్దేశం ఎవరినీ బాధ పెట్టడం కాదు. తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. మీరంతా పెద్ద మనసు చేసుకుని నన్ను క్షమిస్తారని కోరుకుంటున్నా" అని త్రినాథరావు పేర్కొన్నారు. మరి ఇంతటితో వ్యవహారం సద్దుమణుగుతుందా.. ఇంకేమైనా జరుగుతుందా అన్నది చూడాలి. వరుసగా విజయాలతో ఊపుమీదున్న త్రినాథరావు ఈ వివాదాన్ని కోరి తెచ్చుకున్నారు. 'మజాకా' సినిమా ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. సందీప్ కిషన్ హీరోగా నటించిన ఈ మూవీలో అన్షు, రీతూ వర్మ, రావు రమేష్ ముఖ్య పాత్రలు పోషించారు.

## జైలర్ 2 మొదలెట్టకుండానే సంచలనం

ఏదైనా పెద్ద సినిమా షూటింగ్ మధ్యలోనో లేదా పూర్తయ్యాకనో టీజర్ లేదా గ్లింప్స్ వదలడం సహజం. కానీ అసలు సెట్స్ పైకి వెళ్లకుండానే నాలుగు నిమిషాల వీడియోని రిలీజ్ చేయడం జైలర్ 2 కే సాధ్యమయ్యింది. మొన్నటి ఏడాది విడుదలై తమిళంతో పాటు తెలుగులోనూ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ గా నిలిచిన జైలర్ కొనసాగింపుకు రంగం సిద్ధమయ్యింది.నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో అనిరుద్ రవిచందర్ సంగీతం సమకూరుస్తుండగా రిటైర్డ్ పోలీస్ గా ముత్తువేల్ పాండియన్ చేయబోయే విధ్వంసాలు ఈసారి నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతున్నాయి. దానికి శాంపిల్ గానే అనౌన్స్ మెంట్ టీజర్ వదిలారు.నెల్సన్, అనిరుద్ ఎలెక్ట్రిక్ మెడిటేషన్ లో ఉండగా తలుపులు బద్దలు కొట్టుకుని గుండాలు రావడం, వెనుకే రజనీకాంత్ వాళ్ళను తుపాకీ, కత్తితో ఊచకోత కోస్తూ రావడం మాములు వయొలెంట్ గా లేదు. తర్వాత బయటికి వచ్చాక మిలటరీ వార్ ట్యాంక్స్ తో వందల కొద్దీ గూండాలు మెషీన్ గన్లు గురి పెడితే అవన్నీ గాల్లో పేలిపోయి స్టైలిష్ గా రజని వాటి ముందు నుంచి నడుచుకుంటూ రావడం మాములు ఎలివేషన్ ఇవ్వలేదు.యధావిధిగా అనిరుద్ సిగ్నేచర్ బీజీఎమ్ దాని స్థాయిని ఇంకాస్త పెంచింది. ఇంకా చిత్రీకరణ మొదలుకాలేదు కాబట్టి క్యాస్టింగ్ తదితర వివరాలు ఏవి వెల్లడించలేదు. చెన్నై టాక్ ప్రకారం జైలర్ 2 కొనసాగింపు మొదటి భాగం క్లైమాక్స్ నుంచే ఉంటుంది. కొడుకు పాత్ర, విలన్ తప్ప మిగిలిన అందరూ జీవించే ఉన్నారు కనక వాళ్ళను కొనసాగిస్తూనే కొత్త గ్యాంగ్ ని సెట్ చేయబోతున్నారు. మనవడు, కోడలు, భార్యతో పాటు ఫ్యామిలీకి సంబంధించిన మరో ట్విస్టు జోడించారని అంటున్నారు. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ కూలి పూర్తి చేసే పనిలో ఉన్న రజని ఈ వేసవిలోగా ఫ్రీ అవుతారు. వెంటనే జైలర్ 2 స్టార్టవుతుంది. 2026 సంక్రాంతి లేదా ఆపై వేసవి విడుదలని టార్గెట్ గా పెట్టుకున్నారు. బాహుబలి 2, కెజిఎఫ్ 2, పుష్ప 2 తరహాలో జైలర్ 2 సంచలనమవుతుందనే అంచనాలు భారీగా ఉన్నాయి.



## తారక్‌తో డాన్స్ నాకో ఛాలెంజ్



ఇండియా క్రేజీ మల్టీస్టారర్స్ లో ఒకటిగా చెప్పుకుంటున్న వార్ 2 విడుదల ఇంకో ఎనిమిది నెలల్లో జరగనుంది. ఆగస్ట్ 14 తేదీని ఇంతకు ముందే ప్రకటించడంతో దానికి అనుగుణంగా షూటింగ్ వేగంగా పూర్తి చేస్తున్నారు. ఇంకొంచెం ప్యాచ్ వర్క్, సాంగ్ తప్ప దాదాపు అయిపోయినట్టేనని బాలీవుడ్ టాక్.ఇదిలా ఉండగా తారక్, హృతిక్ కాంబోలో ఇందులో ఒక పాట ఉంది. అది కూడా డాన్స్ నెంబర్. ఆర్ఆర్ఆర్ ను ఆస్కార్ దాకా తీసుకెళ్లిన నాటు నాటు స్థాయిని మించి కంపోజ్ చేస్తున్నారని గతంలోనే లీక్స్ వచ్చాయి. అయితే అది ఎంత ఛాలెంజింగ్ గా ఉంటుందో హృతిక్ రోషన్ తన మాటల్లోనే వివరించాడు.హృతిక్ డెబ్యూ మూవీ కహెూ నా ప్యార్ హై పాతిక సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 10 రీ రిలీజ్ చేశారు. అతి పెద్ద బ్లాక్ బస్టర్స్ గా అప్పట్లో ఇది సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఒక్క సినిమాకే ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు హృతిక్. అమ్మాయిలు వెర్రెక్కిపోయేలా అభిమానించడం మొదలుపెట్టారు. నిర్మాతలు డేట్ల కోసం క్యూ కట్టారు. ఆడియో క్యాసెట్ల అమ్మకాలతో రికార్డులు బద్దలయ్యాయి. ఇక థియేటర్ల జాతర గురించి చెప్పనక్కర్లేదు. దీని ప్రమోషన్లలో భాగంగా అభిమానులతో నేరుగా జరిపిన చిట్ ఛాట్ లో వార్ 2 గురించి ఒక ముఖ్యమైన కబురు పంచుకున్నాడు. దాని ప్రకారం ఒక పెద్ద డాన్స్ నెంబర్ కోసం హృతిక్ సిద్ధమవుతున్నాడు. నా కాళ్ళు బలంగా ఉండాలని కోరుకుంటున్నానని, ఆ పోటీలో నిలిచేందుకు సంసిద్ధమవుతున్నానని చెప్పడం ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. బాలీవుడ్ లోనే బెస్ట్ డాన్సర్ గా చెప్పుకునే హృతిక్ ఇంత మాట అన్నాడంటే కొరియోగ్రఫీ మాములుగా ఉండబోదనే క్లారిటీ వచ్చేసింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న వార్ 2లో కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. ఇతర క్యాస్టింగ్ తదితర వివరాలను టీమ్ పూర్తిగా వెల్లడించలేదు. యష్ రాజ్ ఫిలింస్ స్పై యునివర్స్ లో వార్ 2 కీలకం కానుంది. తర్వాతి భాగంలోనూ తారక్ ఉండొచ్చు.

## అభిమానులకు అజిత్ చురకలు



సోషల్ మీడియా వాడకం విస్తృతంగా పెరిగాక అభిమానుల్లో హీరోయిజం పిచ్చి ముదిరి పాకాన పడుతోంది. ఒకప్పుడు రిలీజ్ రోజు హడావిడితో మొదలై వంద రోజో లేదా సిల్వర్ జూబ్లీకి హల్చల్ చేయడం దగ్గర ముగిసేది. కానీ ఇప్పుడలా కాదు. ట్విట్టర్. ఇన్స్ టా, ఫేస్ బుక్ లాంటివి వచ్చాక నిత్యం అదే ప్రపంచంలో మునిగి తేలుతూ హీరోల భజనలు, ట్రోల్స్ లో బోలెడంత సమయాన్ని వృథా చేసుకుంటున్న యువత కోట్లలో ఉంటోంది.స్వంత కుటుంబ సభ్యుల కన్నా ఎక్కువగా స్టార్లను ప్రేమించడం వల్ల వచ్చిన సమస్య ఇది. ఈ ధోరణి కొన్నేళ్ల క్రితం ఏకంగా హత్యలు చేయడం దాకా వెళ్లిన సంగతి గుర్తే.తాజాగా దీని మీద అజిత్ గట్టి చురకలు వేశాడు. దుబాయ్ లో జరిగిన 24హెచ్ రేసులో జయకేతనం ఎగరేశాక మీడియాతో కొన్ని ముచ్చట్లు పంచుకున్నాడు. అందులో భాగంగా మాట్లాడుతూ లాంగ్ లివ్ విజయ్, లాంగ్ లివ్ అజిత్ అంటూ మా గురించి ప్రార్థించకుండా ముందు ఎవరికి వారు వాళ్ళ స్వంత జీవితాల గురించి ఆలోచించుకుంటే అందరూ బాగుంటారని, నేను సంతోషంగా ఉన్నానని తనలాగే అభిమానులు కూడా బాగుండాలని కోరుకుంటానని హితవు పలికారు. లైఫ్ చాలా చిన్నదని మన మనవళ్లు మనవరాళ్లు గుర్తు పెట్టుకునేంత అవకాశం ఉండదు కాబట్టి ఇప్పుడేం చేస్తున్నామో దాని మీదే దృష్టి పెట్టాలని కోరారు. ఒకరకంగా అజిత్ మాటలు చెంపపెట్టులాంటివి. హీరో నీ అభిమానించడం టికెట్ కొని సినిమా చూడటం దగ్గర ఆగిపోతే మంచిది. అంతే తప్ప అవతలి వర్గాన్ని నష్టపరచాలని ట్రోల్స్ చేయడం, పైరసీ ప్రింట్లను షేర్ చేసుకోవడం, కలెక్షన్ల గురించి బురద జల్లుకోవడం లాంటివి ఎలాంటి ప్రయోజనం ఇవ్వకపోగా మరింత కలవరానికి గురి చేస్తాయి.

## సంక్రాంతికి కాసుల కళ



ఒకే నిర్మాణ సంస్థ నుంచి రెండు పెద్ద సినిమాలు ఒకేసారి విడుదల కావడమనే సంప్రదాయం 2023లో మైత్రి సంస్థ విజయవంతంగా అమలు చేసింది కానీ ఈసారి దిల్ రాజు అలాంటి రిస్క్ చేస్తారా అనే అనుమానం నెల రోజుల ముందు వరకు ఉండేది. ఎందుకంటే గేమ్ ఛేంజర్ ప్యాన్ ఇండియా మూవీ. పైగా మూడేళ్లు నిర్మాణంలో ఉంది. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ సోలో బొమ్మ. శంకర్ టాలీవుడ్ డెబ్యూ. సో సంక్రాంతికి వస్తున్నాం దానితో సమాంతరంగా రిలీజ్ చేయాలా వద్దానే సందిగ్ధం కొన్నిరోజులు దిల్ రాజు టీమ్ ని వెంటాడిన మాట వాస్తవం. చివరికి టైటిల్ లోనే పట్టుదల చూపించిన అనిల్ రావిపూడి మాటే నెగ్గింది. కట్ చేస్తే సంక్రాంతికి వస్తున్నాం ఓపెనింగ్స్ తోనే దుమ్ము దులిపేసింది. ఏదో పర్వాలేదనే టాక్ వచ్చినా చాలనుకుంటే ఏకంగా బ్లాక్ బస్టర్ రిపోర్ట్స్ తో ఏబీసీ తేడా లేకుండా అన్ని సెంటర్లలో వసూళ్ల జాతర మొదలుపెట్టింది. మూడు రోజుల క్రితం వచ్చిన డాకు మహారాజ్ కు దక్కిన మాస్ మద్దతు ఒక్కసారిగా వెంకటేష్ వైపు షిఫ్ట్ అయిపోయింది.ఫ్యామిలీస్ తండోపతండాలుగా సంక్రాంతికి వస్తున్నాంకి టికెట్లు తెంపుతున్నారు. తక్కువ స్క్రీన్లు ఉండే కేంద్రాల్లో దీని ఓవర్ ఫ్లోస్ పోటీ సినిమాలను హౌస్ ఫుల్ చేయడం అతిశయోక్తి కాదు. ఇదంతా ఊహించే అనిల్ రావిపూడి ఎలాగైనా పండక్కే రావాలని పంతం పూనాడు.దీంతో గేమ్ ఛేంజర్ ఫలితం పట్ల దిగాలుగా అనిపించిన దిల్ రాజు టీమ్ లో ఒక్కసారిగా రెట్టింపు జోష్ వచ్చింది. సాయంత్రానికే పటాసులు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. యునానిమస్ రిపోర్ట్స్ చూసి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. షోలకు పెరుగుతున్న డిమాండ్ చూసి ఎలా సర్దుబాటు చేయాలో అర్థం కాక సంతోషంలో మునిగి తేలుతున్నారు. ఈ దూకుడు ఎన్ని రోజులు ఉంటుందో ఇప్పుడే అంచనాకు రాలేం. పుష్ప 2 నెలకు పైగానే అదరగొట్టింది. దగ్గరలోనే కొత్త రిలీజులు లేకపోవడం సంక్రాంతికి వస్తున్నాంకు ఖచ్చితంగా పెద్ద ప్రయోజనం కలిగించనుంది. ఎంతనేది వేచి చూడాలి.



# క్రీడలు



## జట్టు కూర్పుపై బిసిసిఐ కసరత్తు



వచ్చే నెల 19నుంచి పాకిస్తాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆటగాళ్ల కూర్పుపై బిసిసిఐ కసరత్తు ప్రారంభించింది. ఈ టోర్నీలో ఆడే జట్లు ఒక్కొక్కటి తమ తమ జట్లను ప్రకటిస్తుండగా.. బిసిసిఐ మాత్రం బుమ్రా, కుల్దీప్‌ల ఫిట్‌నెస్ రిపోర్ట్ కోసం వేచిచూస్తోంది. ఈ టోర్నీలో ఆడే ఐదు జట్లు ఇప్పటికే తమ జట్లను ప్రకటించగా.. ఆతిథ్య పాకిస్థాన్, భారత్ ఇంకా వెల్లడించలేదు. జనవరి 12 నాటికే ప్రాబబుల్స్‌ను ప్రకటించాల్సి ఉండగా.. టోర్నీ ప్రారంభానికి నెల రోజుల ముందు అంటే జనవరి 19లోగా స్క్వాడ్‌ను ప్రకటిస్తుందని సమాచారం. టోర్నీకి వారం రోజుల ముందు వరకూ మార్పులు చేసుకొనే అవకాశం ఉంది. అయితే, టీమిండియా మాత్రం పేసర్ బుమ్రా, కుల్దీప్ యాదవ్ ఫిట్‌నెస్ రిపోర్టు రాగానే జట్టును ప్రకటించాలని చూస్తోంది. గత వారం చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్, గౌతమ్ గంభీర్ సమావేశమై జట్టు కూర్పుపై ఒక అంచనాను వచ్చినట్లు తెలిసింది. బుమ్రా వెన్నునొప్పితో ఇబ్బందిపడుతున్నాడు. గతేడాది అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఆడిన కుల్దీప్ ఆ తర్వాత జట్టుకు దూరమయ్యాడు. గజ్జల్లో గాయం కారణంగా సుదీర్ఘకాలం విశ్రాంతి తీసుకున్నాడు. అనంతరం సర్జరీ కూడా చేయించుకుని, జాతీయ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్‌పై సాధన చేశాడు. ఈ నెలాఖరుకు అతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ జట్టులోకి స్థానం కల్పించి.. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిస్తారని తెలుస్తోంది. చైనామన్ స్పిన్నర్‌గా దుబారు పిచ్‌పై కుల్దీప్ కీలకపాత్ర పోషిస్తాడనేది బిసిసిఐ అంచనా.

## 100 మంది ఒలింపిక్ పతకాలు వాపస్!




పారిస్ ఒలింపిక్ పతకాలు నాసిరకంగా ఉన్నాయన్న విమర్శలు వినబడుతున్నాయి. విశ్వక్రీడలు ముగిసి ఏడాది కూడా పూర్తికాకుండానే.. చాలావరకు పతకాలపై ఉన్న లోహపు పూత చెదిరిపోయి.. అవి నాసిరకంగా దారుణంగా తయారయ్యాయి. ఇప్పటికే పతకాల్లో లోపాలను గమనించి 100 మంది అథ్లెట్లు వాటిని వాపస్ చేశారు. దీనిపై అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ స్పందించింది. లోపభూయిష్టంగా ఉన్న 2024 ఒలింపిక్ పతకాలను మార్చి కొత్తవి ఇస్తామని ఆంగ్ల వార్త సంస్థ ఏఎఫ్‌పీకి వెల్లడించింది. ”ది పారిస్ 2024 ఒలింపిక్ గేమ్స్ నిర్వాహక కమిటీ ఫ్రెంచ్ ప్రభుత్వ మింట్‌తో కలిసి పనిచేస్తోంది. ఆ సంస్థే పతకాల తయారీ, నాణ్యతకు బాధ్యత వహిస్తోంది. మెడల్స్‌పై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి.. లోపభూయిష్టంగా ఉన్న వాటిని ఫ్రెంచి ప్రభుత్వ మింట్ రీప్లేస్ చేస్తుంది. ఈ ప్రక్రియ మరికొన్ని వారాల్లో ప్రారంభం కానుంది” అని వివరించింది. మరోవైపు ఫ్రెంచి ప్రభుత్వ మింట్ మాత్రం ఇవి నాసిరకంగా ఉన్నాయని వస్తున్న విమర్శలను తిప్పికొట్టింది. గత ఆగస్టు నుంచే లోపాలను ఉన్న పతకాలను మార్చి ఇచ్చామని పేర్కొంది. ఇప్పటివరకు దాదాపు 100 అథ్లెట్లు వాటిని వాపస్ చేసినట్లు లా లెక్రె పత్రిక పేర్కొంది. మరికొందరు అథ్లెట్లు సోషల్ మీడియాలో వాటి ఫొటోలు పోస్టు చేస్తున్నట్లు వెల్లడించింది. అమెరికాకు చెందిన స్కేట్ బోర్డర్ హుస్టన్ అయితే వీటి నాణ్యతపై ఫిర్యాదు చేశారు. ఈ ఒలింపిక్స్‌లో 5,084 స్వర్ణ, రజత, కాంస్య పతకాలను అథ్లెట్లకు ఇచ్చారు. వీటిని విలాసవంతమైన నగలు తయారుచేసే చౌమెట్ సంస్థ డిజైన్ చేసింది. ఒలింపిక్స్‌లో విజేతగా నిలిచిన అథ్లెట్‌కు స్వర్ణ పతకం బహుమతిగా ఇస్తారు. దీన్ని పూర్తిగా బంగారంతో చేయరు. వెండితో రూపొందించారు. పైన బంగారు పూత పోశారు. అథ్లెట్లకు ప్రదానం చేసే స్వర్ణ పతకంలో 92.5 శాతం వెండి ఉంది. 6 గ్రాముల బంగారాన్ని ఉపయోగించారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో విజేతకు ఇచ్చే స్వర్ణం విలువ రూ.62 వేల నుంచి 71 వేల మధ్య విలువ ఉంటుంది. ఇక పూర్తిగా వెండి మాత్రమే ఉపయోగించే రజత పతకం విలువ సుమారు రూ.37 వేలు పలుకుతుంది. కాంస్య పతకాన్ని 95 శాతం రాగి.. 5 శాతం జింక్ మేళవింపుతో రూపొందించారు. దీని తయారీ విలువ రూ.500 ఉంటుంది. ఈసారి పతకాల్లో ఈఫిల్ టవర్ నుంచి తీసిన ఉక్కును కలిపారు.

## మను భాకర్ రెండు పతకాలను మార్చనున్న ఐఓసీ..



2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ రెండు కాంస్య పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. స్వతంత్ర భారతదేశంలో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె రికార్డు సృష్టించింది. ఇప్పుడు మను పతకాలు రెండూ మారనున్నారు. అవును చదువుతుంది వంద శాతం నిజం. ఎందుకంటే మను భాకర్‌కు ఇచ్చిన పతకాలకు రంగు మారి మరీ అధ్వాన్నంగా ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. ఆమె సాధించిన రెండు కాంస్య పతకాల స్థానంలో కొత్త పతకాలు వచ్చే అవకాశం ఉంది. తమ పతకాల రంగు పోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని ఫిర్యాదు చేసిన ఆటగాళ్లలో మను కూడా ఉన్నారు. ఇటీవలి రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ఆటగాళ్లు తమ అరిగిన పతకాల చిత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ దెబ్బతిన్న పతకాలను క్రమపద్ధతిలో మొన్నీ డి పారిస్ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపింది. ఆటగాళ్లు అందుకున్న కొత్త పతకం.. పాత పతకాన్ని పోలి ఉంటుంది. ప్రతి ఒలింపిక్ మెడల్ మధ్యలో ఉన్న ఇనుప ముక్కలు 18 గ్రాముల బరువు కలిగి ఉంటాయి. మొన్నీ డి పారిస్ ఫ్రాన్స్ కోసం నాణేలు, ఇతర కరెన్సీలను ఉత్పత్తి చేస్తుంది. పారిస్ ఒలింపిక్స్ ఆర్గనైజింగ్ కమిటీ అన్ని దెబ్బతిన్న పతకాలను భర్తీ చేయడానికి పతకాలను అందించిన మొన్నీ డి పారిస్‌తో కలిసి పని చేస్తోంది. ఈ సంస్థ తన వివరణలో పతకాలు రక్షణాత్మకమైనవి కావని తేలింది. వాటి రంగు మాత్రమే పోయి వాటిని మార్చే పనులు ఆగస్టు నుంచి కొనసాగుతున్నాయి. పారిస్ ఒలింపిక్స్, పారాలింపిక్స్ 2024లో ఇచ్చిన పతకాలు ప్రత్యేక పద్ధతిలో తయారు చేయబడ్డాయి. ఎందుకంటే ఇందులో ఐకానిక్ ఈఫిల్ టవర్ ముక్కలు ఉన్నాయి. పారిస్ 2024 కోసం 5,084 బంగారు, వెండి, కాంస్య పతకాలను హై-ఎండ్ జ్యువెలరీ.. వాచ్ మేకర్ చౌమెట్ రూపొందించారు.

## రంజీ ట్రోఫీకి విరాట్ కోహ్లీ డుమ్మా..?



జనవరి 22 నుంచి టీమిండియా, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్ టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. కాగా ఈ సిరీస్ నుంచి శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్‌లకు విశ్రాంతి లభించింది. ఇదే సమయంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఓటమి తర్వాత దీజజ× ఆటగాళ్ల పట్ల కొంచెం కఠినంగా ఉంది. ఆటగాళ్లందరూ దేశవాళీ క్రికెట్ ఆడాలని టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా స్పష్టం చేశాడు. రంజీ ట్రోఫీ రెండో దశ కోసం ఢిల్లీ సంభావ్య జట్టులో విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, హర్షిత్ రాణా పేర్లు కూడా ఉన్నాయి. అయితే రంజీల్లో ఆడేందుకు కోహ్లీ ఇంకా డీడీసీఏకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. ఢిల్లీ తరఫున రంజీ ట్రోఫీ మ్యాచ్‌లకు విరాట్ కోహ్లీ ఇంకా అందుబాటులోకి రాలేదు. ఢిల్లీ పిలుపుపై ? విరాట్ స్పందించలేదు. జనవరి 23, 30 తేదీల్లో సౌరాష్ట్ర, రైల్వేస్‌తో జరిగే మిగిలిన రెండు రంజీ మ్యాచ్‌లకు ఢిల్లీ సంభావ్య జట్టును ప్రకటించింది. ఇందులో కోహ్లీ పేరు కూడా ఉంది. ప్రస్తుతం రంజీ ట్రోఫీ శిబిరం కొనసాగుతోంది. అయితే కోహ్లీ త్వరలో క్యాంప్‌లో చేరతాడా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆస్ట్రేలియాతో ఆడిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లీ పేలవ ప్రదర్శన కనబరిచాడు. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని కోహ్లీకి నిరంతరం సలహాలు ఇస్తున్నారు. మరి కోహ్లీ రంజీ మ్యాచ్‌లు ఆడకపోతే బీసీసీఐ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి. విరాట్ కోహ్లీ తన చివరి రంజీ మ్యాచ్ 2012లో ఆడాడు. విరాట్ కోహ్లీ గురించి.. ఑఑జూ సెక్రటరీ అశోక్ శర్మ మాట్లాడుతూ.. విరాట్ అందుబాటులో ఉంటాడా లేదా అనే సమాచారం గురించి ఇంకా ఏం చెప్పలేదని ఆయన అన్నారు. రాజ్‌కోట్‌లో సౌరాష్ట్రతో జరగనున్న ఢిల్లీ రంజీ ట్రోఫీ మ్యాచ్‌కు టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ అందుబాటులో ఉన్నట్లు ప్రకటించాడు. జనవరి 23న సౌరాష్ట్రతో జరిగే మ్యాచ్ కోసం రిషబ్ పంత్ రాజ్‌కోట్‌కు వెళ్లనున్నట్లు ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) సెక్రటరీ అశోక్ శర్మ ధృవీకరించారు. రిషబ్ పంత్ చివరిసారిగా డిసెంబర్ 2017లో 2017-18 ఫైనల్‌లో విదర్భతో రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడాడు. ఢిల్లీ ప్రస్తుతం 14 పాయింట్లతో ఎలైట్ గ్రూప్-డిలో మూడో స్థానంలో ఉంది.

## భారత కెప్టెన్ రోహిత్ శర్మ పాకిస్థాన్ వెళ్లనున్నాడా?



వచ్చే నెలలో పాకిస్థాన్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ టోర్నమెంట్ కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపేందుకు బీసీసీఐ నిరాకరించింది. ఆ తర్వాత టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. బీసీసీఐ ఈ షరతును అంగీకరించినప్పటికీ.. ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ టోర్నీ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు భారత కెప్టెన్ రోహిత్ శర్మ పాకిస్థాన్ వెళ్లే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్నాయి. ఈ వార్త సోషల్ మీడియాలో దుమారం రేపింది. అయితే పలు నివేదికల ప్రకారం.. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని, రోహిత్ పాకిస్తాన్‌కు వెళ్లడం లేదని తెలుస్తోంది. భారత జట్టు చివరిసారిగా 2008లో శ్రీలంకతో జరిగిన ఆసియా కప్ ఫైనల్ కోసం పాకిస్థాన్‌ను సందర్శించిందని మనకు తెలిసిందే. చివరిసారిగా భారత జట్టు ఆసియా కప్‌లో సూపర్ ఫోర్ దశ మ్యాచ్‌ను పాకిస్తాన్‌తో సొంత మైదానంలో ఆడింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ గత 29 ఏళ్లలో పాకిస్థాన్‌లో జరుగుతున్న తొలి ×జజ టోర్నమెంట్. గతంలో 1996 క్రికెట్ ప్రపంచ కప్‌ను శ్రీలంకతో కలిసి పాకిస్తాన్ ఆతిథ్యం ఇచ్చింది. ఎనిమిది జట్ల ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించబడుతుంది. చాలా మ్యాచ్‌లు పాకిస్థాన్‌లో ఆడనుండగా, భారత్ తన మ్యాచ్‌లన్నీ యూఏఈలో ఆడుతుంది. ఒకవేళ గ్రూప్ దశ తర్వాత భారత్ నాకౌట్‌కు చేరినా.. అన్ని మ్యాచ్‌లు యూఏఈలో మాత్రమే జరుగుతాయి. ఈ టోర్నీలో తొలి మ్యాచ్ ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య కరాచీలో జరగనుండగా, భారత్, పాకిస్థాన్ మధ్య ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా మ్యాచ్ జరగనుంది.

# సంక్రాంతి పర్వదినాన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కొత్వాల్ దయానంద్ గురుస్వామి



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అయ్యప్ప భక్తి సమాజం వారు గత నాలుగు సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి సీజన్ లో అక్టోబర్ నుంచి జనవరి 17 వరకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఈరోజు మిత్రుడు సాయినాథ్ ఆహ్వానం మేరకు వివిధ సంఘాల సంఘసంస్కర్త డాక్టర్ కొత్వల్ దయానంద్ గురుస్వామి గారు మరియు వారి సమూహంతో దయచేసి ఈరోజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఏంటో సంతోషకరమైన అనుభూతి చెంది ఆనందం వ్యక్తం చేస్తూ ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహిస్తూ గురుస్వాములు నిత్య అన్నదాన కార్యక్రమాలు చేపట్టి భవిష్యత్ భావితరాల స్ఫూర్తి నిచ్చేటువంటి కార్యక్రమాలు సంగటితంగా ఐక్యతతో చేయాలని భవితరాల ప్రజలకు స్ఫూర్తిగా నిలవాలని" పారడైస్ సమీపంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహికులను డాక్టర్ కొత్వల్ దయానంద్ గురుస్వామి గారు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు కృష్ణ ముచ్చర్ల, శివ నారాయణ గుప్త, ఆనంద్ బాబు,వినేయ్ కుమార్, అలాగే కొత్వల్ పవన్ గురుస్వామి, పేరల నరేష్ గురుస్వామి, సాత్విక్ స్వామి, ఓం కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ నియోజకవర్గంలో టింకు ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి కౌట్ ఫెస్టివల్ లో పాల్గోన్న టింకు దమరా,ఎస్.ధన్‌రజ్, రోహిత్ , మోహిత్, యోగేష్ , హరి ,వాసుముదిరాజ్ తదితరులు పాల్గోన్నారు.

# సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**ఇల్లందు ప్రతినిధి జనవరి 15 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయిఈ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు, ఖమ్మం జిల్లాలోని ప్రియతమ మంత్రుల నాయకత్వంలో ఖమ్మం జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపు కుంటున్నారని హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇల్లు, వ్యవసాయ కూలీలకు 6000 రూపాయలు చొప్పున సాయం, కొత్తగా రేషన్ కార్డులు మంజూరి, మరియు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీల పథకం అమలు వుతున్నాయని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నూతన పథకాలతో ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లోబానోత్ నరసింహనాయక్, శీలం పుల్లయ్య ఎల్.హెచ్ పి ఎస్ మండల మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, యువజన నాయకులు బాదావత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, షేక్ రబ్బానీ పాషా, బద్దల శేఖర్, మేకల లక్ష్మీనారాయణ, గుగులోత్ రవి బాదావత్ రవి, మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ ఈటెల రాజెందర్ ను సన్మానించిన భాజపా నాయకులు




**ప్రజాబలం జనవరి -15 ప్రాజబలం న్యూస్ :-** సంక్రాతి పర్వదినం సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజెందర్ గారిని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల భాజపా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీ నాయకులకు పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా ప్రజలు ఏడాదంతా పాడిపంటలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని దీవించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, గజ్వేల్ అసెంబ్లీ కన్వినర్ సాయి బాబా గారు,మాజీ సర్పంచ్ ఐలయ్య గారు,భాజపా నాయకులు పురం మహేష్ బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, నేతికుంట శివరాం కిరణ్ సురేష్ పరుశురామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా జర్నలిస్ట్ విజయ్ కుమార్ పోటీ. చెట్ల తిమ్మాయిపల్లి గ్రామం అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తా.



**జనవరి 15 ప్రాజబలం న్యూస్ :-** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పరిధిలోని చెట్ల తిమ్మపల్లి గ్రామంలో సర్పంచ్ కి నామినేషన్ వేయడానికి జర్నలిస్ట్ విజయకుమార్ పూర్తిగా అగ్రస్థానంలో ఉన్నాడు అదేవిధంగా ఇప్పటికే గత 20 సంవత్సరాల నుండి ఎస్సీ మాదిగ కులం నుండి ఇప్పటివరకు సర్పంచ్ గా ఎవరూ లేరు కావున ఈ సందర్భంగా జనరల్ వచ్చినప్పటికీ బీసీ వచ్చినప్పటికీ ఎన్నికల విషయంలో ముందుండి నామినేషన్ వేయడానికి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు గత 25 సంవత్సరాల క్రితం ఎస్సీ మాదిగ ఉపసర్పంచ్ చేసిన సందర్భాలు ఉన్నాయి 20 సంవత్సరాల క్రితం

ఎస్ టి ఇప్పటివరకు చేసిన సందర్భాలు ఉన్నాయి అదేవిధంగా 30 సంవత్సరాల నుండి ఎస్సీ మాదిగ నుండి రాజకీయ నాయకులు బయట ప్రపంచంలోకి రాకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో అరుంధతి యువజన సంఘం అధ్యక్షునిగా ఐదు సంవత్సరాలు చేశారని తెలిపారు అనంతరం నర్సాపూర్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గా మూడు సంవత్సరాలు చేశామని అన్నారు దానితోపాటు ఉమ్మడి మండలం వెల్దుర్తి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షునిగా ఐదు సంవత్సరాలు చేసిన అనుభవాలు ఉన్నాయని చెప్పారు ఇప్పటికైనా ఎస్సీ మాదిగ నోటిఫికేషన్ రావాలని లేక జనరల్ నోటిఫికేషన్ రావాలని చెట్లా తిమ్మాయిపల్లికి అభివృద్ధి బాటలో నడవాలంటే జనరల్ నోటిఫికేషన్ లేక ఎస్సీ మాదిగ నోటిఫికేషన్ రావాలని తెలంగాణ బీమ్ ఆర్మీ మెదక్ జిల్లా అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ బీమ్ ఆర్మీ రాష్ట్ర కమిటీ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ప్రచారంలో నామినేషన్ లో పాల్గొంటారని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాన్ శీను హామీ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 15 :** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్- ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారి 163 జీ నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163 జీ 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని,ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని,నిర్ధేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని,నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహపూరితమైన వాతావరణం లో గోర్రె పోటేళ్ళ పందేలు....

చందర్లపాడు మండల కేంద్రమైన చందర్లపాడు గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనమ రోజు తెలుగుదేశం పార్టీ అద్వర్యంలో గోర్రె పోటేళ్ళ పందేలు ఏర్పాటుచేశారు. నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పోటీల్లో పాల్గొనేందుకు పోటేళ్ళ యజమానులు అందంగా అలంకరించుకుని అటోలో తీసుకువచ్చి పోటీల్లో పాల్గొన్నారు. ఉత్సాహపూరితమైన వాతవరణం లో పోటేళ్ళ యుద్దం చేశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహమతి రూ 10 వేలు జిల్లా బిసి సెల్ అధ్యక్షులు దాసరి ఏసుప్రభు అందజేశారు. మిగిలిన నగదు బహమతులు తెలుగుయువత వారు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్ బాబు, జిల్లా తెలుగుయువత కార్యదర్శు ఉన్నం నరసింహరావు, పూజల వెంకయ్య తదితరలు పాల్గొన్నారు

## రిటైర్డ్ కార్మికులకు స్వంత ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తా
### -ఐ.ఎన్.టి.యూ.సి క్రమశిక్షణ సంఘం చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 15:** సింగరేణిలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన సొంత ఇల్లు లేని కార్మికులకు సొంత ఇంటి పథకం కింద ఇళ్లను ఇప్పించేందుకు కృషి చేస్తానని క్రమశిక్షణ సంఘం చైర్మన్ మరియు ఐఎన్టీయూసీ బెల్లంపల్లి రీజన్ ఉపాధ్యక్షుడు కాంపల్లి సమ్మయ్య హామీ ఇచ్చారు. మంగళవారం పదవి విరమణ పొందిన కార్మికులు సమ్మయ్యను కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపి,వారు. ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. సొంత ఇల్లు లేక కంపెనీ ఇచ్చిన ఇంటిని కాళీ చేయక గ్రాడ్యుయేట్ తీసుకోక ఎంతో నష్టపోతున్నామని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. 2021-23 మధ్యలో దిగిపోయిన రిటైర్మెంట్ కార్మికులకు 11వ వేతన ఒప్పందం ప్రకారము పెరిగిన పెన్షన్ దాని ఏరియర్స్ చెల్లించక పదవ వేజ్ బోర్డ్ పెన్షన్ మాత్రమే చెల్లించడం దారుణమని అన్నారు. అదేవిధంగా18, మార్చి,2018 వరకు 10 లక్షల గ్రా డ్యూటీ సీలింగ్ ఉండేదని,29, మార్చి,2018 నుంచి 20 లక్షలకు నిర్ణయం తీసుకున్నారని కానీ1, జనవరి,2017 నుంచి 20, ఆగస్టు,2018 వరకు మధ్యలో ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు గ్రాట్యూటీ ఏరియర్స్ లెక్కించి చెల్లించాల్సి ఉండగా ఈ విషయమై కోర్టులో ఇచ్చిన తీర్పులను కూడా అటు ఇండియా యజమాన్యం ఇటు సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. నేటి వరకు కూడా ఏరియర్స్ ఇవ్వలేదని ఆరు సంవత్సరాలు గడుస్తున్నా తమను పట్టించుకోవడంలేదని రిటైర్మెంట్ కార్మికులు తెలిపారు. ఇక వైద్య పరంగా సిపిఆర్ఎంఎస్ కార్డు ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేసుకుంటే కార్డు నుంచి ఎన్ని రూపాయలు డ్రా అయినాయో ఎన్ని రూపాయలు మిగిలి ఉన్నాయో కార్మికులకు మెడికల్ డిపార్ట్మెంట్ కు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఆస్పత్రి డిశ్చార్జి సమ్మర్ లో వాటి వివరాలు తెలిపాలని అలా చేయడం లేదన్నారు. ఈ సి పి ఆర్ ఎం ఎస్ హెల్త్ కార్డుల వైద్య పర్మితిని 8 లక్షల నుంచి పది లక్షల పెంచుతున్నట్లు డిప్యూటీ సీఎం ఇచ్చిన హామీని ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయలేదని వెంటనే సర్క్యులర్ ఇప్పించాలని కోరారు. సుదీర్ఘకాలం పనిచేసిన రిటైర్డ్ అయిన కార్మికులు ఏదైనా పని నిమిత్తం గనులపై డిపార్ట్మెంట్ల వద్దకు వెళ్తే కనీసం మర్యాద కూడా ఇవ్వడం లేదని కూర్చోవడానికి ఇబ్బందులు గురి అవుతున్నామని,కావున రెస్ట్ హాల్స్ అక్కడ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమస్యలను అన్నింటిని తాను తప్పకుండా యూనియన్ ద్వారా అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కే సమ్మయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కార్మికుల సంఘం నాయకులు వాసాల శంకరు వీరన్న రాజన్న సంపత్ కొమరన్న దాసరి ఎల్లారం తదితరులు పాల్గొన్నారు.ఖ

## భూకబ్జా చేసిన ఆరు ఎకరాలు తిరిగి ప్రభుత్వానికి అప్పగింత



**రాజన్న సిరిసిల్ల జిల్లా, 15 జనవరి 2025,** ప్రజాబలం ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన కూనవేణి నర్సయ్య గ్రామ సర్వే నెంబర్ 464/4లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బుస్స లింగం గ్రామ సర్వే నెంబర్ 365/అ/2లో ఎకరం ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని ఆయన వివరించారు.జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు.2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## మందమర్రిలో ఉత్సాహంగా సాగిన కైట్ ఫెస్టివల్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 15** :మందమర్రి పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం అర్.టి.సీ బస్టాండ్ ప్రాంగణంలో మొట్ట మొదటి సారిగా నజీర్ సౌండ్ సిస్టమ్ వారి ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ ప్రజలకు ఉచితంగా కైట్స్ అందించారు. పోటీలలో గెలుపొందిన విజేతకి ప్రైజ్ మని అందించారు. ఈ కైట్ ఫెస్టివల్ లో యువత ఉత్సాహంగా పాల్గొని పతంగులు ఎగిరేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ ఎస్.ఐ శివనీతి రాజశేఖర్



మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మన సంస్కృతి సంప్రదాయాలను తెలిపే విధంగా పతంగుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ సభ్యులు గుడ్ల రమేష్, సంగి సంతోష్, మంద తిరుమల్ రెడ్డి, అంతడుపుల నాగరాజు, రాయబారపు కిరణ్, ఇసాక్, జావీద్ ఖాన్, శశి, యాదవ్,విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కాక స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేత రాజు లెవెన్ టీం
### -విజేతలకు ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా కప్ బహుకరణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 15:**మందమర్రి సోషల్ మీడియా వారియర్స్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత నేత స్వర్గీయ కాకా వెంకటస్వామి స్మారకార్థం నిర్వహించిన కాకా స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో బాగంగా బుధవారం నిర్వహించిన కాకా స్మారక క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో తలపడిన రాజు 11 టీం నిఖిల్ 11 టీం హెూరాహెూరీ పోరు సాగించారు. నిఖిల్ 11 టీం మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లకి 91 పరుగులు చేయగా రాజు 11 టీం 10 ఓవర్లలో 94 పరుగులు చేసి గెలుపొందారు. చివరికి రాజు 11 టీం విజేతగా నిలిచారు. గెలిచిన రాజు 11 టీం కి మందమర్రి ఎస్సై



శివనీతి రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి లక్ష్మణ్, మంద తిరుమలరెడ్డి గుడ్ల రమేష్, శ్రీశైలం చేతుల మీదుగా కప్ ను బహుకరించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఇలాంటి క్రీడలలో పాల్గొనేలా చేశారని ఇలాంటి కార్యక్రమాలను ఇంకా నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వారియర్స్ యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శంకర్, రాచర్ల గణేష్, సట్ల సంతోష్, గోపిశెట్టి వీరన్న, తూముల శ్రీనివాస్, రాయబారపు కిరణ్, ఎర్ర రాజు, ముదారపు శేఖర్, రాజేష్, జావిద్, ఇషాక్, సూరజ్, వంశీ, సాత్విక్, అజయ్, అయాన్, శంకర్, శివరామకృష్ణ, పసునూటి రాము, సారంగం, విద్యాసాగర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేటి నుండి రేషన్ కార్డుల కోసం ఇంటింటి సర్వే
### -మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 15** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రములో భాగముగారైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డుల సర్వే చేయుటకు కొత్తగా రేషన్ కార్డుల జారీ చేయు ప్రక్రియను అనగా కుల గణన (%ాజుజుజ్జూజ%) సర్వే ఆధారముగా గుర్తించిన రేషన్ కార్డులు లేని కుటుంభాల జాబితా వార్డుల వారీగా 16 నుండి సర్వే చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయా వార్డుల వారీగా 24 వార్డులలో వార్డు ఆఫీసర్లను మరియు వారిపై సూపర్వైజర్లను నియమించామని వీరంతా 16 నుండి 26 వరకు సర్వే చేస్తారని తెలిపారు.

## బోయిని పేటలో లక్ష్మీ దేవర బోనాల జాతర
### భారీ ఎత్తున బోనాలు సమర్పించిన మహిళలు



మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు బోయిన్ పేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవి బోనాల జాతర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వతాగగా బంతిపూలతో దేవాలయం చుట్టూ సువర్ణ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు.

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లక్ష్మీదేవికి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. లక్ష్మీ దేవర పట్నాలు వేసి అమ్మవారి బండారిని తీసుకొని ముడుపులు చెల్లించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున నిర్వహించే ఈ లక్ష్మీ దేవర బోనాల జాతరకు వేలాదిమంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా అమ్మవారి అండ తప్పకుండా ఉంటుందని అడిగిన వరాలు ఇచ్చే మహాలక్ష్మి దేవిగా అభయమిస్తుందని భక్తుల విశ్వాసం. అమ్మవారిని మొక్కుకోవడం వల్లే తనకు పోలీస్ కానిస్టేబుల్ గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని బోయిన్ పేటకు చెందిన యువతి గుండా ప్రసన్న ప్రజాక్రాంతి కి తెలియజేసింది. తాను కోరుకున్న విధంగా వివాహం జరిగిందని మొక్కుకున్న విధంగా తన మొదటి నెల జీతాన్ని అర తులం బంగారం రూపంలో అమ్మవారికి సమర్పించుకొని బోనమెత్తి మొక్కులు చెల్లించుకుందని ప్రసన్న తండ్రి గుండ రాజు తెలియజేశారు. కోరిన కోరికలు తీర్చుచుతూ అమ్మవారు తన మహత్యాన్ని నిరూపించుకుంటుందని భక్తులు నమ్ముతుంటారు.

### ఘనంగా ముగిసిన ధనుర్మాస భజన కార్యక్రమం-చక్రీభజన లో పాల్గొన్న భక్తులు



మంథని ధనుర్మాసమును పురస్కరించుకొని స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజులపాటు నిర్విరామంగా నిర్వహించిన భజన మంగళవారం (అర్ధ రాత్రి ) వరకు నిర్వహించిన కార్యక్రమం "చక్రిభజన"తో ఘనంగా ముగిసింది. డిసెంబర్ 16 నుండి జనవరి 14 అర్ధ రాత్రి వరకు నెలరోజుల పాటు అన్ని వాడలకు చెందిన భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మకర సంక్రాంతి పర్వదినమున పురస్కరించుకొని ఆలయంలో భజనపరులు పాలీలకు చెందిన భక్తులతో చక్రి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. చూడముచ్చటగా కొనసాగిన ఈ భజన కార్యక్రమంలో పట్టణంలోని వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. స్థానికంగా ఎంతో ప్రతిష్టాత్మకత కలిగిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో పది సంవత్సరం ధనుర్మాసంలో నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చిన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ భజన కార్యక్రమంలో అవధానుల శ్రీనివాస్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజ్యం, మహావాది విజయ్ కుమార్, శ్రీరనీభట్ల నరహరి, అవధానుల రాజు, రామడుగు శ్రీనివాస్, శ్రీరనీభట్ల పురుషోత్తం, గట్టు లక్ష్మీ రాజ్యం, విష్ణు దాస్, మారుపాక నాగన్న, బాపు, అవధానుల హరి, పల్లి సత్యనారాయణ, చొప్పకట్ల హనుమంతు, నల్లగొండ శ్రీనివాస్, రంగి శివకుమార్, అవధానుల మధు, మహావాది కృష్ణమోహన్, బొబ్బిలి శ్రీనివాస్, కొంతం మోహన్, రావికంటి మనోహర్, రేపాల సత్యనారాయణ, భద్రయ్య, మోహన్, బ్రహ్మం, తల్లం శ్రీనివాస్, గంగా శంకర్, జంబోజి రాజేశం, బండారి ప్రసాద్, చందు, ఒల్లాల విజయ్ కుమార్, కొమురవెల్లి కృష్ణమూర్తి, రావికంటి రమేష్, కొమురోజు శ్రీనివాస్, నాగేందర్, అవధానుల సరోజన, గట్టు మాధవి భక్తులు ఆలపించిన భజన భక్తులను మంత్రముగ్ధులను చేసింది.

# ప్రజాబలం దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

## శాసనసభ్యులు కాలేరువెంకటేష్



అంబర్‌పేట్ ప్రజాబలం ప్రతినిధి:హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అంబర్‌పేట్ శాసనసభ్యులు కాలేరువెంకటేష్ నివాసంలో ప్రజాబలం దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శాసనసభ్యులు కాలేరువెంకటేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పత్రికలు నిలుస్తాయి. పత్రికలు ప్రజాసమస్యలు ప్రభుత్వాలకు ప్రజాప్రతినిధులకు తెలియజేయడంలో ముఖ్యపాత్ర గా వ్యవహరిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆరెస్ సీనీయర్‌నాయకులు దాత్రిక నాగేందర్ బాబ్జీ, ఎల్.రమేష్ ,రాజేష్ ,శేషు,బాబ్లుసింగ్, ఆంటో తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డా. సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదు

జగిత్యాల, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్ పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సమంజసం కాదని, బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని జగిత్యాల ఐఎంఏ ప్రతినిధులు డిమాండ్ చేశారు. గత ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు, అనుచిత ప్రవర్తన పట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ప్రతినిధులు ఖండించారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను బుధవారం ఐఎంఏ అసోసియేషన్ జగిత్యాల శాఖ కార్యవర్గ సభ్యులు, వైద్య బృందం దరూర్ క్యాంపు లోని ఆయన క్వార్టర్ లో కలిసి ఆయన కూ సంఘీభావం తెలిపారు.

ప్రజలతో ఎన్నుకోబడ్డ నాయకుడు, వైద్యుడు డా. సంజయ్ కుమార్ అని ఆయన పట్ల తోటి శాసనసభ్యుడు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యంలో సరి అయ్యింది కాదన్నారు. ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ జి హేమంత్, డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శశికాంత్ రెడ్డి, డాక్టర్ జి శ్రీలత, డాక్టర్ రజిత, డాక్టర్ సుధీర్ కోటగిరి, డాక్టర్ ఉదయ్ గౌడ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చింతా రమేష్, డాక్టర్ రాంబాబు తదితరులు ఉన్నారు.

# కాకినాడ పరిసరాల్లో జోరుగా కొండి పందెలు

కాకినాడ సంక్రాంతి పండుగ సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా నిర్వహించే కోడి పందాలు జోరుగా సాగాయి. కాకినాడ పరిసర ప్రాంతాలలో గల పలు గ్రామాలలో భారీ ఎత్తున బరులు వేసి కోడి పందాలు, గుండాటలు నిర్వహించారు. తిమ్మాపురం గ్రామంలో మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో కోడి పందాలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాలనుండి భారీ సంఖ్యలో పందెం రాయుళ్ళు తరలివచ్చి కోడి పందాలలో పాల్గొని వారి అదృష్టాన్ని పరీక్షించుకున్నా రు. కోడి పందాలలో విజేతలకు నిర్వాహకులు, అతిధులు రాజారపు మహేష్, పుత్రరావు జ్ఞాపికలు బహుకరించి అభినందించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు మాదారపు తాతాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, జనసేన నాయకులు రామకృష్ణ, అనసూరి రాజకుమారి, ముద్దన శ్రీనివాసరావు పాల్గొన్నారు. అదేవిదంగా సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో వీరంరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో కోడి పందాలు నిర్వహించారు. ఈ కోడి పందాలలో తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ తరపున పందెం వేసి విజయం సాధించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బెజవాడ సత్యనారాయణకు జ్ఞాపికను ఇచ్చి అభినందించారు.

# బీచ్ లో సందడే ..సందడి

కాకినాడ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సూదూర ప్రాంతా ల నుండి వచ్చిన బంధుమిత్రులతో కలసి ప్రతి ఒక్కరూ ఆనందంగా కాలం గడుపుతున్నారు. అందులో భాగంగా కాకినాడ రూరల్ మండలం సుర్యారావుపేటలో గల ఎన్.టి.ఆర్.బీచ్ సందడి వాతావరణం నెలకుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలసి ఉత్సాహంగా ఉల్లాసంగా కాలం గడపటానికి బీచ్కు అశేష సంఖ్యలో తరలివస్తున్నారు. అందరూ కలసి పోటోలు తీయించుకుంటూ, సెల్పీలు దిగుతూ సందడి చేసారు. చిన్నారు ల్తు సముద్ర ఒడ్డున కేరింతలు కొట్టారు. పెద్దా, చిన్నా తారతమ్యం లేకుండా అందరూ సముద్ర స్నానాలు చేసి పులకించిపోయారు. అలాగే సుర్యారావుపేట వాకలపూడి ఎన్ టిఆర్ బీచ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను సందర్శించారు. మిని జీప్ డ్రైవింగ్, మిని కార్ డ్రైవింగ్ చేస్తూ యువకులు, చిన్నారులు మరుపురాని అనుభూతులను తమ స్వంతం చేసుకున్నారు.

### ఘనంగా యూపి మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలు

మంథని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69వ జన్మదిన వేడుకలు బిఎస్పి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణి చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బహుజన వర్గాల ప్రజలు మాయావతిని ప్రధానిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఇరుకిల్ల రాజనర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గొపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బోందాల, పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు గోట్టె రాజు, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, రామగుండం నియెజకవర్గ ఇంచార్జ్ ఇరుకిల్ల కనుకయ్య, అధ్యక్షులు జనగామ లింగయ్య, పెద్దపల్లి నియెజకవర్గ కార్యదర్శి సాతురి అనిల్, మళర్ మండల అధ్యక్షులు నక్క మహెష్, ఎస్ సంపత్, మంథని నియెజకవర్గ సినియర్ నాయకులు ఇరుగురాల సదానందం, మల్లరపు రవిందర్, రామగిరి మండల అధ్యక్షులు రేణికుంట్ల మల్లేష్, బూడిద సంజి, మంథని నియెజకవర్గనాయకులు రామ్షాన్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, బీవిఎఫ్ జిల్లా నాయకులు మచ్చ రాహుల్ ఇరుగురాల సాగర్, రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు మాహాంకాలి మహెష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద్, గోదవరిఖని పట్టణా ఆధ్యక్షులు సిరికోండ సది, నీలం గణేష్, తాంద్ర శంకర్ తాంద్ర శంకర్, జనగామ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# హర్యానా బీజేపీ అధ్యక్షుడు మోహన్‌లాల్ బడోలిపై రేప్ కేసు

షిమ్లా జనవరి 15 హర్యానా బీజేపీ అధ్యక్షుడు మోహన్‌లాల్ బడోలిపై రేప్ కేసు నమోదయింది. ఆయనతోపాటు రాకీ మిట్టల్ ( జై భగవాన్) అనే గాయకుడు తనపై సామూహిక లైంగికదాడి చేశారంటూ ఢిల్లీకి చెందిన ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2023, జూలై 3న ఈ ఘటన జరిగినట్లు యువతి పేర్కొన్నది. తన యజమాని, స్నేహితురాలితో కలిసి హిమాచల్‌ప్రదేశ్‌లోని కసౌలీకి వచ్చినప్పుడు బలాత్కారం చేశారని వెల్లడించింది. ఈ ఘటనపై గతేడాది డిసెంబర్ 13న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. ప్రస్తుతం అది సోషల్ మీడియాలో 'తన బాస్, స్నేహితురాలితో కలిసి హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్ జిల్లా కసౌలీకి పర్యాటకురాలిగా వెళ్లాను. 2023, జూలై 3న నిందితులిద్దరు తమకు కలిశారు. బడోలి తనను తాను ఓ సీనియర్ రాజకీయ నాయకుడినని, తాను సింగర్‌ను అంటూ రాకీ పరిచయం చేసుకున్నారు. తాను తీయబోయే ఆల్బమ్‌లో నటిగా అవకాశం కల్పిస్తానని మిట్టల్, తనకు పెద్ద స్థాయిలో పరిచయాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఇద్దరు కలిసి తమను ప్రలోభ పెట్టారు. అనంతరం తమకు బలవంతంగా మద్యం తాగించారు. నా స్నేహితురాలిని బెదిరించి పక్కకు తీసుకెళ్లారు. ఆ తర్వాత నాపై ఇద్దరూ కలిసి లైంగికదాడికి పాల్పడ్డారు. నా నగ్న చిత్రాలు, వీడియోలు తీశారు. దానిని చూపించి ఈ విషయం ఎక్కడైనా చెబితే చంపేస్తామని బెదిరించారంటూ' బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, నిందితులపై 376డీ, 506 సెక్షన్ల కింద కేసు నమోదుచేశామని సోలన్ ఎస్పీ గౌరవ్ సింగ్ తెలిపారు. దర్యాప్తు చేస్తున్నామని, ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదన్నారు.

# నాటుసారా తయారీ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్

**ఈ నెల 16 నుంచి పతిబ్ర వరి 15 వరకు కొనసాగింపు**

**13 జి ల్లాలో 25 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక దాడులు**

**స్పెషల్ డ్రైవ్‌కు సూచనలను జారీ చేసిన ఎక్సైజ్ ఎన్‌పతి?ర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి**

**నాటుసారాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలనే లక్ష్యంలో భాగంగా మరో మారు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.**

**గతంలో మూడు నెలల్లో జరిపిన ప్రత్యేక దాడుల్లో చాల వరకు నాటుసారా తయారీ అమ్మకాలు తగ్గాయి.**

**మిగిలిన నాటుసారా ప్రభావిత ప్రాంతాల్లో మళ్లీ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టడానికి మరో నెల గడువు తీసుకుంది.**

**ఈ నెలరోజుల్లో చేపట్టే స్పెషల్ దాడులు చేపట్టాలని ఎక్సైజ్‌శాఖ నిర్ణయం తీసుకుంది.**

**జనవరి 16 నుంచి పతిబ్ర వరి 15 వరకు ప్రత్యేక కార్యచరణ..**

నాటుసారా తయారీని పూర్తిగా నిర్మూలన దిశగా ఎక్సైజ్ శాఖ అడుగులు కదుపుతోంది. ఈ నెల 16 నుంచి పతిబ్ర వరి 15 వరకు నెల రోజుల పాటు నాటుసారా నిర్మూలన చర్యల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అదేశాలను జారీ చేశారు.

తెలంగాణలో 13 జి ల్లాలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న 25 మండలాల్లో నాటుసారా తయారీ అవుతుందాని గుర్తించారు.

నాటుసారా తయారీ మండలాలుగా గుర్తించిన ప్రాంతాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించడానికి ప్రత్యేక కార్యా చరణ ఏర్పాటు చేసుకోవాలని ఎక్సైజ్ ఉన్నతాధికారులకు సర్క్యులర్లు జారీ చేశారు. ప్రధానంగా నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించడానికి అవరసరమైన కార్యచరణతోపాటు, నాటుసారా తయారీ హట్ స్పాట్స్‌లను గుర్తించాలని అదేశించారు. నాటుసారా తయారీ, రవాణ, అమ్మకాలతో పాటు ముడిసరుకు అక్రమ రవాణ, సప్లయర్స్, నాటుసారా తయారీ క్రిమినల్స్, నాటుసారా తయారుకు వినియోగించే బెల్లం, అలంను సరపరా చేసే నిందితుల సమాచారాన్ని సేకరించాలని అదేశాలు జారీ చేశారు.

నాటుసారా ప్రభావిత స్టేషన్ల సీఐలు, ఇంచార్జీలతోపాటు డిటిఎస్ , ఎస్ టి ఎఫ్ టీమ్‌ల సహకారంతో నాటుసారాను పూర్తిగా లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. నాటుసారా దాడుల్లో పోలీసుల సహకారం అవసరమున్న చోట తీసుకొని దాడులు కొనసాగించాలని అదేశించారు.

ముఖ్యంగా నాటుసారా తయారీకి సరపతిరాదారుల గుట్టును రట్టు చేయడం తోపాటు వారిపై కేసులు నమోదు , దాడులు,పట్టుకున్న నాటుసారా , బెల్లం, అలం వివరాలను రోజువారిగా అంద'చేయాలని అదేశించారు. నాటుసారా తయారీ కేంద్రాలపై దాడుల పర్యవేక్షణ డిప్యూటి కమిషనర్లు, అసిస్టేంట్ కమిషనర్లు, ఏఈఎస్‌లు, సీఐలు పర్యవేక్షణలో జరుగాలన్నారు. జి ల్లావారిగా గుర్తించిన నాటుసారా ప్రభావిత ప్రాంతాలు ఇవే.. మంచిర్యాల జి ల్లాలో చెన్నూర్, లక్షేట్టిపేట, బెల్లంపల్లి, వనపర్తిలో వనపర్తి, కొత్తకోట, నాగర్‌కర్నూల్ జి ల్లాలో అచ్చంపేట, తేలకపల్లి, కల్వకుర్తి, వరంగల్‌రూరల్ జి ల్లాలో పరకాల, నర్సంపేట్, వర్ధనపేట, మహబూబాబాద్ జి ల్లాలో తోర్రూర్, మహబూబాబాద్ గూడేరు, భూపాల్‌పల్లిలో ములుగు, కాటారం, భూపాల్‌పల్లి, నల్లగొండలో దేవరకొండ, కొత్తగూడేంలో భద్రాచలం, మహబూబ్‌నగర్, పెద్దపల్లిలో సుల్తానాబాద్, జగిత్యాలలో ధ'ర్మపురి, నిర్మల్ మండలాల్లో దాడులు నిర్వహించాలని అదేశాలు జారీ చేశారు.

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి...

## రామగిరి కోట ను టూరిజం హబ్ గా మార్చండి..

## కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

'కాళేశ్వరం మంథని రామగిరి'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి... అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. 'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయి. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీ ల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయొచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలి. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలి' అని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి' అని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాలతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.. బుధవారం

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సాధారణ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం రూపొందించిన పోస్టర్ ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని,విద్యార్థులకు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు. జిల్లా అధికారులను సైతం గురుకులాలో ఒక రోజు బస చేయాలని బాధ్యతలు అప్పుజెప్పారని అన్నారు.

అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధృవపత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి,,దుమల రాజ్ కుమార్ ,సొల్లుసురేందర్ ,శేఖర్ గౌడ్,రమణ రావు,గుమ్ముల అంజయ్య,కుడుకల లక్ష్మణ్,జుంబర్తి శంకర్,పుల్ల మల్లయ్య ,కొలగానీ సత్యం,రవి,వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com